ఆంధ్రసచిత్రవారపత్రిక

30-1-76
60 పైసలు



OBM/5800 TL

"మా చిన్న పిల్ల చలాకీగా, ఆరోగ్యంగా, చురుగ్గా పెరగాలని నాకోరిక. అందుకే నేను రోజూ ఆమెకు బోర్న్‌విటా ఇస్తాను."



"ఇప్పుడు ఆమెకు తగ్గట్టుగా ఉండేందుకు నాకూ బోర్న్‌విటా అవుసరం"

"... మా మొత్తం కుటుంబం బోర్న్‌విటా త్రాగుతోంది నాభర్త అదే కావాలని అంటారు ఎందువలనంటే, దానిలో మాల్టు, పాలు, గ్లూకోస్ మరియు పంచదార ఉండుటతో పాటు, బోర్న్‌విటా సమృద్ధమైన కోకో కలిగియున్నది. ఆయన అంటారు అత్యంత శక్తిభరితమైన ఆహారం దొరుకునది కోకో అని బోర్న్‌విటా ఏ ఇతర ఆహార పానీయముకన్నా అధికంగా కోకో కలిగియున్నది. బోర్న్‌విటాలోని కోకో దానిని మరింత రుచికరం చేస్తుంది. మా చిన్న పిల్లకు అదంటే ఎంతో ఇష్టం—నాకు తెలుసు అది ఆమె యొక్క కండరాలు, ఎముకలు మరియు మెదడు పెరుగుదలకు అవుసరమై, అమూల్యమైన పోషకత్వమంతా ఆమెకు చేకూరుస్తోందని. ఇంతేకాక బోర్న్‌విటా ఏ ఇతర ఆహార పానీయములకన్నా ఎంతో పొదుపైనది గూడా. నేను కప్పుకు 2 చెంచాలు వేస్తాను (మిగతా ఆహారపానీయాలలోలాగా) కాని నా బోర్న్‌విటా డబ్బా చాలా ఎక్కువ రోజులు వస్తుంది. వాడి చూడండి, మీకే తెలుస్తుంది."



క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
శక్తి ఉత్సాహం మరియు రుచికోసం ఆదర్శమైన ఆహార పానీయం.

ప్రతి డబ్బాకు అధికమైన కప్పులు,
ప్రతి కప్పులో అధికమైన రుచి !

అందానికి, పొదుపుకు
హాయిగా ధరించటానికి...
చేరన్ టెక్స్
లుంగీలు

పురుషులకు, స్త్రీలకు రంగు రంగుల,
ఆకర్షణీయమైన డిజైన్లు. యువ హృద
యాలకు ఆధునికమైన రకాలు. నాణ్యమైన
చేరన్ టెక్స్ రుమాళ్ళు కూడ లభిస్తున్నవి.
టాన్ టెక్స్ డీలర్లందరివద్ద లభిస్తున్నవి.

ఉత్పత్తిదార్లు :
చేరన్ టెక్స్టయిల్స్, ఈరోడ్.
మార్కెటు చేస్తున్నవారు :
టి. టి. కృష్ణమాచారి అండ్ కం.,
మద్రాసు



imageads CT1019 Tel


పద్మశ్రీ పిక్చర్స్
అందరూ బాగుండాలి
దర్శకత్వం పి.పుల్లయ్య నిర్మాత వి.వెంకటేశ్వర్లు
VEEKAY
శ్రీ ఫిలింస్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938–1972]

శుక్రవారం 30–1–'76

రాక్షసనామ సం పుష్యమాస బ చతుర్దశి

సంపుటము 69 సంచిక. 21

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు 33–80

ఆరుమాసాల చందా – రు 16–90

విడి ప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003

విషయ[illegible]ణిక

పై వారమే ⁝ "వెన్నెల కన్నెలు"

కొత్తసీరియల్ ప్రారంభం !

నిరుద్యోగమా లేక మీ తీరిక వేళలలో క్రమ బద్ధమయిన ఆదాయాన్ని పొందదలచిలిరా? వెంటనే సంప్రదించండి నెలకు రు. 500 నుండి రు 2,000 వరకును సంపాదించ గలరు మీ కృషికి తగిన ఫలితం మా "కల్పతరు" గ్రూపు చూపగలదు.

M.F.C

మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్

రిజిష్టరు నెం 3627

విజయవాడ।

సంప్రదించండి హెచ్ ఓ. లింగంభొట్లవారి వీధి,

పాత శివాలయం ఎదుట.

General Manager · **M. RAGHAVA RAO.**



✦ మనలో మాట ✦

దీపావళి చిన్న సీరియల్ కథల పోటీలో నెగ్గిన నాలుగుకథల ప్రచురణ పూర్తి అయింది. ఈ సంచికలోనే బ్యాలట్ పత్రం వేస్తున్నాము. మైనస్ బ్రతుకులు; రాదారి పడవ; పరిధి, మిణుగురులు; ఈ నాలుగింటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు నిర్ణయించవలసిన బాధ్యత పాఠకులపై పెడుతున్నాము. పాఠకుల నిర్ణయానుసారం కథకులకు రు. 600లు, రు. 500లు, రు. 400లు, రు. 300లు అదనపు బహుమతులుగా ఆ వరుసలో పంపుతాము. అంతేగాక, పాఠకులకు ప్రోత్సాహకరంగా వుండేటందుకు, వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నాము. మాకు అందిన వ్యాసాలలో బాగున్న మూడు వ్యాసాలకు రు. 250, రు. 150, రు. 100 చొప్పున ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను అందజేస్తాము.

బ్యాలట్‌లో పాల్గొన్న పాఠకులు విధిగా వ్యాసరచన పోటీలో పాల్గొనాలనే నియమంలేదు; కాని వ్యాసరచన పోటీకి వ్యాసాలు పంపేవారు మాత్రం విధిగా బ్యాలట్ పత్రం నింపి వ్యాసంతో జతచేసి పంపాలి. ఏ సందర్భంలోనూ తెల్లకాగితం మీద వ్రాసి పంపిన బ్యాలట్ పత్రాలు చెల్లవు. పత్రికలోని పత్రాలనే కత్తిరించి పంపాలి.

వ్యాసం—దీపావళి కథలు నాలుగింటికీ, క్లుప్తమైన యితివృత్తాలను యిస్తూ సమీక్ష చేసేదై వుండాలి. 800కి మించి 1000 అక్షరాలకి లోపున వుండాలి. వ్యాసకర్త పేరు వ్యాసం దిగువ; బ్యాలట్ పత్రంలోనూ కూడా వుండాలి.

వ్యాసాలు, బ్యాలట్ పత్రాలు మా కార్యాలయానికి అందవలసిన ఆఖరు తేదీ **20-2-1976** శుక్రవారం.

ఎప్పటివలె పాఠకులు యీ పోటీలోను, బ్యాలట్‌లోను ఉత్సాహంగా పాల్గొంటారని ఆశిస్తున్నాము.

- - - - - - - - - - ఇక్కడ కత్తిరించండి - - - - - - - - - -

దీపావళి చిన్న సీరియల్ కథల బ్యాలట్

నాకు నచ్చిన వరుసలో కథల పేర్లు
1.
2.
3.
4.

పేరు.. వ్యాసం ఉంది/లేదు

చిరునామా..

- - - - - - - - - - ఇక్కడ కత్తిరించండి - - - - - - - - - -

ఫాలాక్షుని డైరీ

నూతన సంవత్సర కానుక

షిమోగాకు చెందిన పశు సంక్షేమ కేంద్రంలోని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఆనిమల్ హజ్బెండ్రీ మిస్టర్ బి నాగరాజ అనే ఆయన ఒకతని ఆవు ఆరోగ్యంగా ఉన్నదని సర్టిఫికేట్ ఇవ్వడానికి వో పాతిక రూపాయలు లంచం అడిగాడు. ఆ ఆవు సొంతదారు యీ విషయం తత్సంబంధమైన అధికారులకు తెలియజేస్తేవారు నూతన సంవత్సర శుభదినాన్ని ఆమిస్టర్ నాగరాజును పట్టుకున్నారట. బిజాపూరు జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టరు జి. పి తవుపాద్ అనే ఆయన ప్రభుత్వ [illegible]తంగా రోగులకు యిచ్చేందుకు వాడినంటున రోగివద్ద నుంచి యాభై యేడు రూపాయలు లంచం తీసుకున్న సందర్భంలో దొరికి పోయాడట అధికారులకు ఆనక ! ఇంతే సంగతులింతే !

బ్రహ్మచారులకు ముసలితనం

స్థూలకాయులకు, సరియైన ఆహార, పోషణ లేనివారికి ముసలితనం చాలా తొందరగా వస్తుందట పెళ్లయిన వారికి, చురుగ్గా వుండే వారికి, ఆరోగ్యంగా వుండే వారికి, ముసలితనం గమ్మునరాదని మానసిక బాధలున్నవారికి, బ్రహ్మచారులకు, సోమరులకు, బాగా లావుగా ఉన్నవారికి ముసలితనం గమ్మున వస్తుందని, కనుక వృద్ధాప్యం అనేది కాలక్రమేణా వచ్చేకన్నా, శారీరక సంబంధ భావాలవల్ల త్వరగా వస్తుందని శాస్త్ర పరిశోధనా కేంద్ర డైరెక్టర్ జి పి హెధన్ బొంబాయిలో అన్నారట విన్నారా !

రోమ్‌లో ఎలుకల బాధ

రోమునగరవాసులు ఎలుకల బాధకు తట్టుకోలేకపోతున్నారట అక్కడ ఎలుకల సంఖ్య రెండు వందల లక్షలట. ప్రతి ఏడుగురు మనుష్యులకూ ఒక్కో ఎలుక ఉన్నట్టేనట దీనిక్కారణం అపరిశుభ్రతేనని రోమా అంటోందట ఎవరితో ! అస్సట్టిండియాలో మనిషికెన్ని ఎలుకలు ! !

మిణుగురులు

(గత సంచిక తరువాయి)

మూర్తిని, ప్రభావతిని చూడగానే ప్రకాశం ముఖంలో విషాదరేఖలు అంతరించి కొత్త వెలుగు చోటు చేసుకుంది వాళ్ళ దగ్గరగావచ్చి 'అంతా బాగున్నారా' అనడిగేడు ప్రకాశం'

'ముందు మీ సంగతి చెప్పండి ఇన్నాళ్ళ మట్నీ ఎటుపోయారు ?' అంది ప్రభావతి ప్రకాశాన్ని నిశితంగా చూస్తూ.

'అయ్యో! ఆరోజు మీకోసం బైబిల్ హౌస్ దగ్గర ఎదురుచూసి చూసి నా దుంప తెగింది. ఏమైందేమిటి?' మూర్తి అన్నాడు.

'వెరీసారీ మూర్తిగారూ! మా అమ్మకి చాలా సీరియస్‌గా ఉందని ఆరోజు టెలిగ్రామ్ వస్తే తెనాలి అర్జంటుగా వెళ్ళానండి' అన్నాడు ప్రకాశం.

'ఇప్పుడెలా ఉంది మీ అమ్మగారికి' అనడిగింది ప్రభావతి ఆదుర్దా కనబరుస్తూ.

ప్రకాశం క్షణం ఆగి జేబులోంచి పర్స్ తీసి అందులో ఉన్న తన తల్లి ఫోటో వాళ్ళకి చూపెడుతూ ఇదే దక్కింది' అన్నాడు బాధగా. అతని కంఠం కొంచెం బొంగురు పోయింది

'వెరీసారీ ప్రకాశంగారూ' అంటూ ఓదారుస్తున్నట్టుగా ప్రకాశం చెయ్యి పుచ్చుకుని దగ్గరలోనే ఉన్న చెట్టు నీడలోకి నడిపించుకు పోయాడు మూర్తి! ప్రభావతి వాళ్ళ వెనకాలే వచ్చి ప్రకాశం వేపు జాలిగా చూస్తూ– 'ఇలాంటి దెబ్బలన్నీ మనలాంటి వాళ్ళకే తగలాలా జీవితంలో కష్టాల్లోనే ధైర్యంగా నిలబడాలి బీబ్రేవ్ ప్రకాశంగారూ!' అంది

మూర్తి ఏదో మాట్లాడాలని ప్రయత్నిస్తూండగా ఆఫీసు ప్యూను అటుగా వచ్చి – 'అయ్యా! జల్దిగా పదండి. మీ నంబరు వచ్చింది.' అన్నాడు.


'ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసరుతో ఇంటర్వ్యూ అడిగేను మళ్ళీ కలుస్తాను' అంటూ లోపలికి పరిగెత్తి పోయాడు మూర్తి.

'నా కార్డు రెన్యూ చేయించుకొస్తాను. ఉంటారా' అని ఆగి 'మీపనయిందా.' అనడిగేడు ప్రకాశం మూర్తి వెళ్ళేక.

'నేను కొత్త విశేషాలేమన్నా ఉన్నాయేమోనని వచ్చాను మీ పని ముగించుకు రండి. ఇక్కడే ఉంటా!' అంది ప్రభావతి

ఇద్దరూ రోడ్డు మీదికి వచ్చి ఓ హోటలు పక్కనుంచి పోతూండగా – 'తల బద్దలవుతోంది కొంచెం టీ తాగుదాం. మీరు కూడ రండి ప్లీజ్! ఒంపెనీ లేకుండా నాకు తాగ బుద్ధికాదు 'అన్నాడు ప్రకాశం.

'పదండి' అంటూ హోటల్లోకి నడుస్తూ 'అన్నట్టు నేనే మీకు 'టీ' ఇప్పిస్తానండీ ఈరోజు' అంది ప్రభావతి ఏదో అప్పుడే గుర్తుకొచ్చినట్టుగా. లోపలికెళ్ళి ఇద్దరూ ఒక టేబుల్ ముందు కూచున్నాక–' ఏమిటండీ విశేషం ?' అన్నాడు ప్రకాశం ముందున్న నీళ్ళ గ్లాసు



అందుకుని ఒక్క గుక్క తాగిమళ్లా గ్లాసు టేబిల్‌పై పెట్టేస్తూ.

'ఏం లేదు. మనకి ఉద్యోగం దొరకటమే గొప్ప వరం! మనం కోరుకునేది అంత కంటే ఏముందండీ! సమయానికి వచ్చేరు మీరు. నిన్న ఓ జాబ్‌కి యింటర్వ్యూ జరిగింది. నేను సెలక్ట్ అవుతానని నమ్మకం వుంది. ఉద్యోగం వస్తే యీ వూళ్ళోనే రావచ్చు' అని చెప్పింది ప్రభావతి, సంతోషంతో మెరుస్తున్న కళ్లతో.

'నిజంగా హేపీ న్యూస్ అండీ యిది! వస్తే నిజంగా మీరు అదృష్టవంతులే!' అని ముందు తుళ్లిపడుతోన్న టీ చూస్తూ— 'అరే అప్పుడే వచ్చేసిందే! ఎప్పుడు చెప్పారు మీరు నే గమనించనేలేదు.' అన్నాడు ప్రకాశం.

'అంటే మీరు తెప్పిద్దామనుకున్నారేంటి? ఫర్వాలేదు. ఎవరైతే ఏముండీ! పుచ్చుకోండి' అంది ప్రభావతి. కప్పు అందుకుంటూ — 'ఇది అడ్వాన్సు పార్టీలా ఉంది' అనేసి, తాగేముందు — 'థ్యాంక్యూ! విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్' అన్నాడు.

ప్రభావతి టీ తాగుతూ అతని కళ్ళలోకి చూసింది. ఎంతో వేదనని నిక్షిప్తం చేసుకున్నట్టున్నాయి ఆ కళ్ళు! ప్రభావతి తన వ్యక్తిగత విషయాలు ఎన్నో ప్రకాశంతో చెప్పినట్టే, అతనుకూడ అనేక సందర్భాల్లో స్వవిషయాలెన్నో దాపరికంలేకుండా చెప్పాడు. ప్రకాశం తండ్రి చిన్నప్పుడే పోయాడు. ఉన్న తల్లికూడ పోయింది. ఇప్పుడు తను ఏకాకి. ఈ విశాల ప్రపంచంలో అమాయకంగా కనపడే యీ నిరుద్యోగి ఏకాకి అనే భావన కలగగానే ప్రభావతికి హృదయంలో ఏదో తెలీని బాధ తలెత్తింది. విపరీతమైన జాలి కూడ ఏర్పడింది ఇన్నాళ్లూ 'ప్రకాశం చాలా మంచివాడు' అని మాత్రమే తాను ఏర్పరుచుకొన్న అభిప్రాయం, ఆ క్షణంలో అభిమానంగా, ఆత్మీయతగా రూపొంది ప్రభావతిలో శాశ్వత స్థానం సంపాదించుకుంది. మౌనంగా అలా ప్రకాశంవేపు చూస్తూ ఉండిపోయింది ప్రభావతి! ఏదో అనిర్వచనీయమైన బాంధవ్యం ఆ క్షణంలో ఇద్దరిమధ్యా ఏర్పడినట్టు, అది శాశ్వతమైనదైనట్టూ ఏదో వింత అనుభూతుల్లో తేలిపోతున్న ప్రభావతి 'ఇక వెళ్దాం'అన్న ప్రకాశం మాటలకు ఉలిక్కిపడి

మిణుగురులు

లేచి అతనికంటే ముందే నడిచి బిల్లు చెల్లించి హోటల్లోంచి వెలుపలికి వచ్చింది.

ఇన్స్టిట్యూట్ విషయాలు, ఏవో ఉద్యోగావకాశాలు మూర్తి గురించిన విశేషాలూ చర్చించుకుంటూ సుదర్శన్ టాకీస్ దాటి కొంతదూరం నడక సాగించేక ఉన్నట్టుండి 'ప్రకాశంగారూ! ఈరోజు మా ఇంటికి భోజనానికి రండి' అని ఆహ్వానించింది ప్రభావతి

'ఇప్పుడెందుకండీ. మరోసారి వస్తాను' అన్నాడు ప్రకాశం.

'కాదు' ఈ రోజే రావాలి. మా అమ్మ కూడ మిమ్మల్ని చూడాలని చాలా రోజుల నుంచీ అను కుంటూంది' అంది.

ప్రకాశం ప్రభావతి ఆహ్వానం అంగీకరించాలా వద్దా అన్న సందిగ్ధావస్థలో పడి పోయాడు. ఆ స్థితిలో అతన్ని చూసి— 'ఫర్వాలేదు ప్రకాశంగారూ! ఈ రోజు మా ఇంటికి రండి. రేపు మీ రూమ్‌కి నే వస్తాగా.' అంది బలవంత పెడుతూ.

'సారీ ప్రభావతిగారూ! ఈసారికి నన్ను వదిలెయ్యండి' అంటూ ముందుకు నడిచేడు ప్రకాశం! ప్రభావతి మెల్లిగా ఇంటికి నడక సాగించింది.

* * *

జరిగిన కథ: 3 చిన్నతనం నుంచి పెంచి పెద్దచేసి అల్లుడిగా చేసుకున్న జగన్నాథంగారి మరణంతో కుటుంబ భారం మోయడానికి ప్రయివేట్లు చెప్తుంటాడు ప్రభాకరం. ప్రభాకరం, ప్రకాశం స్నేహితులు వుద్యోగ ప్రయత్నంలో హైదరాబాద్ వెళ్లిన ప్రకాశానికి నిరుద్యోగిని ప్రభావతితో పరిచయమౌతుంది. జగన్నాథంగారి భార్య శాంతమ్మ. వారి పిల్లలు శారద, నీరజ, శ్యామల, పద్మ, రాజు, వేణులు పెదనాన్న గారింటికి వెళ్లిన పద్మని అక్కడ వారి నిరాదరణలోంచి తీసుకొచ్చేస్తాడు ప్రభాకరం తల్లి చావు బతుకుల్లో వుందని ప్రకాశానికి టెలిగ్రాం వస్తుంది. ఇంకో వుద్యోగం వస్తుందని ఆశపడి ప్రైవేట్ ఇన్స్టిట్యూట్‌లో వుద్యోగం పోగొట్టుకుంటాడు మూర్తి.

ఆకు కూడ కదలని నిశ్శబ్ద వాతావరణంలో తన ఉనికిని తెలియజేస్తూ చల్లని గాలి అప్పుడే ప్రారంభమైంది

'అమ్మా! ఈ ఒక్కసారికి పోతామే ఇక ఇప్పట్లో మళ్ళా నిన్ను అడగం' శ్యామల కంఠం వినబడుతోంది.

'మంచి సినిమా అమ్మా! ఇవాళే ఆఖరి రోజు' నీరజ అంటోంది ఆరోజు తప్పితే ఆశాభంగమేనన్నట్టుగా!

'మాట్లాడవేం అమ్మా! మేమేమన్నా తరచు వెడుతున్నామా ఏమన్నానా? పక్కింటి లక్ష్మి చూడు, ప్రతి సినిమా తప్పక చూస్తుంది.' శ్యామల ఇతరులతో పోల్చి చెబుతోంది!

'ఊళ్ళోవాళ్లతో మనకు పోటీ ఏమిటే శ్యామలా' అంటోంది శారద మందలింపుగా!

'అమ్మనుకుంటే అంతకన్నా మరీ రెండాకులు నువ్వెక్కువే చదివేవు అక్కా! చదువులోనూ మార్కులు ఎక్కువ తెచ్చుకోటంలోనేనా ఇతరులతో మేం పోటీపడాలి. ఒక్క విషయాల్లో నోరెత్త కూడదు' అంటోంది నీరజ.

'అసలు మనం సినిమాకెళ్లి ఎన్నాళ్ళయిందీ' పద్మ అంటోందో మూల నుంచి తనలో తనే గొణుక్కుంటున్నట్టుగా.

ప్రభాకరం గదిలో క్యూమని ఏదో పుస్తకం చదువుతున్నాడు ముందరింట్లో జరిగే సంభాషణ అతని చెవుల్లో కూడ పడింది కుర్చీలో కొంచెంగా వాలి వెనక్కి కూచుని తొంగి చూశేడు.

'అమ్మాయ్ నువ్వీ కొంచెం బియ్యం చెరి తీసుకురామ్మా! నేవెళ్ళి ఎసరు పడేస్తామూ ఇక ఇక్కడుంటే వీళ్ల గొడవ మితిమీ పోతుంది' అంటూ శాంతమ్మ చేట శారద అందించి విసురుగా వంటింట్లోకి వెళ్లటం కనిపించింది పుస్తకం టేబిల్‌పై పెట్టే ప్రభాకరం తాపీగా కూచున్నాడు!

'ఉండండే. అమ్మ మనసేం బాగా లేదు విసిగించకండి మరీ. మరోసారి వెళ్లొచ్చులే అని సర్దిచెప్పి చెల్లెళ్ళని అప్పటికెలాగో తృప్తి పరచింది శారద!

చేతిలో చిల్లిగవ్వ లేని నిస్సహాయ పరిస్థితుల్లోకూడ ఎంతో గుండె నిబ్బరంతో రోజులు గడుపుకుంటూ వచ్చింది అత్తగారు శాంతమ్మ! ఆవిడలో ఏదో మార్పు వస్తున్నట్టు గ్రహించేడు ప్రభాకరం. ఈమధ

ఆమె నివరితోనూ ఎక్కువగా మాట్లాడు తున్నట్టు కూడ కనిపించటంలేదు అప్పుడ ప్పుడూ తప్ప వంటపని కూడ శారదకు అప్ప జెప్పి ఎప్పుడూ ఓమూల కూచుని తనలో తనే ఏవిటో మాటాడుకుంటూ ఏకాంతంగా కాలం గడుపుతోంది.

ఆలోచనల్లో పడిపోతూన్న ప్రభాకరం సొంతం కుర్చీలోంచి లేవకుండానే ఎడమ వేపుగా కోట్ స్టాండ్‌కు తగిలించి ఉన్న లాల్చి జేబులో చెయ్యిపెటి చూశాడు అర్ధ రూపాయిబిళ్ల చేతికి తగిలింది ఉన్నట్టుండి నిరాశ, నిస్పృహ ప్రభాకరంలో తలెత్తాయి అలిగినట్లుగా నల్లగా ముఖాలు పెట్టుకుని గుంభచప్పుడుగా ఎవరి పనులు వాళ్ళుమెల్లిగా చేసుకుపోతున్న పిల్లలని చూచి అతని మనసు మరీ వికలమైంది సంధ్యాకాంతులు ప్రసరించి పోయి చీకట్లు అలుముకుంటున్నాయి

ప్రభాకరం ఉస్సురంటూ కుర్చీలోంచి లేచి బట్టలు వేసుకుని గది తలుపులు మూసి పార్కు వేపు బయల్దేరాడు

పార్కులో చల్లనిగాలి, శ్రావ్యమైన సంగీతం, ప్రశాంత వాతావరణం ఏవీ అతనికి మనశ్శాంతి నివ్వలేకపోయాయి.

ప్రశాంతత ఎక్కడుంది ?

అది మనస్సులోనే ఉందని ఎక్కడో చది వింది జ్ఞాపకం వచ్చింది. క్షణంలో మనసు తేలిక పడింది. వెంటనే పార్కులోంచి లేచి ఉత్సాహంగా ఇంటికి బయల్దేరాడు ప్రభాకరం!

* * *

'ఏయ్! చిన్న సిపాయ్ ఇలారా!' ఇంట్లోకి అడుగు పెడుతూనే వరండాలో ఆడు కుంటున్న రాజుని పిల్చేడు ప్రభాకరం!

పిలుపు వినగానే పరుగెత్తుకొంటూ దగ్గరకు వచ్చిన రాజుకి రెండు పొట్లాలు అందిస్తూ— 'ఎవరికో చెప్పుకో?' అని ప్రశ్నించేడు ప్రభాకరం రాజుతోపాటు వరండాలోకి వచ్చి నుంచుని. ఏదో పనుండి అప్పుడే వరండాలోకి వచ్చిన శారద ముసిముసి నవ్వులు నవ్వుతూ అక్కడే నుంచుండిపోయింది.

రాజు పొట్లాలు అందుకుని వత్తి పరీక్షగా చూస్తూ 'దీంటోది కారప్పూస. మరి ఇందులోనేమో పూలు. కారప్పూస నాకూ వేణూకి, పూలేమో అక్కయ్యకి. అంతేనా?'' అన్నాడు.

'కాదు పూలుకూడ నీకేనోయ్!' అన్నాడు ప్రభాకరం నవ్వి!



'అదేంటి బావా! మగపిల్లలెక్కడైనా పూలు పెట్టుకుంటారా!' అనడిగేడు రాజు ప్రశ్నార్థకంగా చూస్తూ.

'చిన్నప్పుడు నీకు తలదువ్వి జడవేసిపూలు పెట్టేది మీ అక్కయ్య ఇక్కడే వుందిగా అడగరాదూ కావలిస్తే!' అన్నాడు ప్రభాకరం రాజు సిగ్గుపడుతూ శారదను సమీపించి- 'ఏమక్కా! నిజమేనా? నాకిప్పుడు జడలేదుగా మరి' అన్నాడు ఏమీ అర్థంకాక!

'చిన్నప్పుడు ముద్దుకోసం అలా పెట్టారా ఇప్పుడు నువ్వు పెద్దవాడి వయ్యావుకదా అందులో చిన్నారి సిపాయివి. అంచేత ఈ పూలు నీక్కాదు. దండకట్టి దేవుడికి వేద్దాం రా.' అని ప్రభాకరం వేపు క్రీగంట చూస్తూ తమ్ముణ్ణి లోపలికి తీసుకుపోయింది 'మంచి ఆలోచనే' అంటూ ప్రభాకరం నవ్వుకుంటూ తన గదిలోనికి నడిచేడు.

11

ఆరోజు సాయంకాలం చల్లగాలికి టాంక్ బండ్‌వేపు వచ్చి అక్కడున్న పార్కులో అడుగు పెడుతున్న ప్రకాశం 'గుడ్ ఈవినింగ్ ప్రకాశంగారూ!' అన్న కమ్మని కంఠం వినిపించగానే ఆగి వెనక్కి తిరిగి చూశేడు!

ఇంచు మించు అరవై ఏళ్ళ వయస్సులో ఉన్న ముసలావిడని చేత్తో పట్టుకుని నడిపించు కుంటూ తనవేపే వస్తున్న ప్రభావతి కనిపించింది.!

'ఎక్స్క్యూజ్‌మి. మిమ్మల్ని డిష్టబ్ చేయ టంలేదు కదా!' అంది ప్రభావతి దగ్గరగా వచ్చి!

'అబ్బే అలాంటిదేం లేదండి! రవ్వంతసేపు అలా చల్లగాల్లో ఉందామని వచ్చేను' అంటూ పక్కకి చూసి–'మీ అమ్మ గారా!'అనడిగేడు.

'అవునండి వారం రోజులనుంచి పోరు బెడు తోంటే ఇవాళ బయల్దేరి వచ్చిందండీ' అంటూ ప్రకాశం తో పాటు లోపలికి నడచి ఒకచోట గడ్డిమీద కూర్చున్నాక – 'అమ్మా ప్రకాశంగారని చెబుతుంటానే వీరే' అంటూ పరిచయం చేసింది ప్రభావతీ.!

'నమస్కారమండీ' అని ఆమె ఏం ప్రశ్నలు అడుగుతుందో తను ఎలా సమాధానం చెప్పాలో అందులో ముఖ్యంగా పెళ్ళి విషయం ఏమన్నా కదుపుతుందో ఏమో ఎలా జవాబులు చెప్పాలా అని ఆలోచిస్తు కూచుండి పోయాడు ప్రకాశం!

'మీదేవూరు నాయనా తల్లి దండ్రి ఉన్నారా. పెళ్ళయిందా' లాంటిచొప్ప దంటు ప్రశ్నలు వెయ్యలేదావిడ ప్రకాశం ఊహించి నట్లుగా !

'అమ్మాయి నీ గురించి అంతా చెప్పింది నాయనా!' అని 'టైపు, మరేమో అదేదో వుందే ఏవంటారు దాన్ని సార్టుహేండు పరీక్షలు ప్యాసయ్యారుకదా మీరు ఇంకా ఎందుకని నేర్చుకోటం డబ్బు దండగ కాదూ' అనడిగింది

''అవి ఎప్పుడూ అలా అభ్యాసం చేస్తుం డాలి బామ్మగారూ. లేకపోతే మరిచిపోతాం!' అన్నాడు ప్రకాశం

''ఉన్నట్టుండి పరీక్ష పెట్టినా పాసవగలిగే టట్లు ఉండాలమ్మా మధ్యలో ఆపేస్తే అలవాటు తప్పుతుంది. పరీక్షలకు హాజరయి నపుడు సరిగా కుదరక తడబాటు పడవలసి వస్తుంది.'

'ఏవిటో వీటికంతా బోలెడు డబ్బు ఖర్చు అవుతోంది ఉద్యోగము మాత్రము రావటంలేదు ' నసిగింది ప్రభావతి తల్లి

''పెద్దలు మీరే అలా అంటే ఎలా ధైర్యం చెప్పాలి మీరు' అన్నాడు ప్రకాశం

''తొందరగా రావాలని మీరంతా హాయిగా ఉండాలనే కోరుకుంటాది నాయనా ఆ శుభ సమయం రావటంలేదుగ మరి.''

'వస్తుందమ్మా! తొందరపడకు' అని ప్రభావతి టాపిక్ మార్చేస్తూ – 'మొన్న వెంకటేశ్వరస్వామి గుళ్ళో మూర్తిగారు కన పించేరు' అంది ప్రకాశంతో.

మిణుగురులు

'ఆయన ప్రయత్నాలెలా ఉన్నాయి విశేషా లేమన్నా తెలిసాయా' అడిగేడు ప్రకాశం.



''ఆయన ఫ్రెండ్ ఎవరో ఒక ప్రయివేట్ ఫరమ్‌లో జాబ్ ఇప్పిస్తానని డబ్బు కూడా పుచ్చుకుని పత్తా లేకుండా పోయా డట'' అంది కొత్త వార్త అందిస్తున్నట్టుగా.

'మూర్తిగారినే మోసం చేశాడంటే వా డెవడో పక్కా మోసగాడే అయి ఉంటాడు' అన్నాడు ప్రకాశం

''మూర్తిగారు ఓ లెక్కటండీ మొన్నీ మధ్య కొందరు ఓ బోగస్ కంపెనీ పెట్టి ఉద్యోగాలిస్తామంటూ నిరుద్యోగులందరిదగ్గర నుంచీ పోస్టల్ ఆర్డర్లు తెప్పించుకుని ఎంతో డబ్బు కాజేశారు. మీకు తెలీదూ.' అనడి గింది ప్రభావతి.

'తెలుసండి చివరకి వాళ్ళను పట్టుకున్నా రని విన్నాను కూడా' అన్నాడు ప్రకాశం

'చాలా జాగ్రత్తగా వుండాలండీ లేకపోతే మోసపోతాం' అంది ప్రభావతి

'ఇందులో కూడా మోసాలు జరుగు తున్నాయా ఏవిటి' అంది ప్రభావతి తల్లి తనకేమీ సరిగా అర్థంకాక

'ఇవన్నీ బైటపడే మోసాలు బైట పడ నివి– పరీక్ష పేపర్లకి మార్కులు వేయ డంలో, ఇంటర్వ్యూలల్లో, సెలెక్షన్స్‌లో జరిగే మోసాలు ఇవి మరీ ఘోరంగా ఉంటా యండీ' అన్నాడు ప్రకాశం

'ఇన్ని మోసాలుంటా యంటున్నారు మరి మీకిక ఉద్యోగాలు వచ్చేటప్పటికి ఎంత కాలం పడుతుందో ఏమో' అంది ప్రభావతి తల్లి!

'అలా అని అధైర్యపడనవసరం లేదండీ ఇన్ని మోసాలున్నా అర్హతలనుబట్టి న్యాయంగా కొందరికి ఉద్యోగాలు ఇస్తూనే ఉన్నారు' అన్నాడు ప్రకాశం

'ఇక ఆపండి ప్రకాశంగారూ ఈ ఉద్యో గాల గొడవ కాసేపు ప్రశాంతంగా కూచుందాం' అంది ప్రభావతి

'ఇంకా ఎంతసేపు కూచుందామనే పొద్దు పోవటంలా. బస్సుదొరికి ఇంటికి చేరాలంటే గంట పడుతుంది ఇక పోదాం పద' అంది ముసలావిడ తొందరపడుతూ!

'వచ్చేవరకు ఒక గొడవ తీరా వచ్చాక మరో గొడవమ్మా నీతో' అని విసుక్కుంటూ 'మా అమ్మ ఏమన్నా అనుకుందంటే అది చేసి తీరాల్సిందే ఇప్పుడు ఇంటి కెళ్ళాలని బుద్ధి పుట్టింది ఇక ఆగదు ఎప్పా మండీ

(36 వ పేజీ చూడండి)

ధర్మపథం

ఆత్మ జ్యోతి

ఆత్మ జ్యోతి స్వరూపమైనది విశ్వవ్యాప్తమైనది పరమాత్మ. ప్రాణులలో ఉండునది జీవాత్మ. ప్రతి మనిషిలోనూ జీవాత్మ ఉన్నప్పటికీ, ఉన్నట్లు తెలుసుకోవడం కష్టం. ఆ ఆత్మను సులభంగా తెలుసుకునే మార్గాన్ని ఆది శంకరులు ఒక్క శ్లోకంలోనే ప్రశ్నోత్తర రూపంగా తెలియజేశారు. ఆ శ్లోకం ఇది —

'కిం జ్యోతిస్తవ భానుమానహని మే
రాత్రౌ ప్రదీపాదికం.
స్యాదేవం తవ దీపదర్శనవిధౌ
కిం జ్యోతి రాఖ్యాహి మే,
చక్షు స్తస్య నిమీలనాదిసమయే
కిం ధీర్ధియోదర్శనే
కిం తత్రాహ మతో భవాన్ పరమకం
జ్యోతిస్తదస్మి ప్రభో'

ప్రశ్న — లోకంలో అనేక వస్తువులున్నవి. వాటిని చూడడానికి ఒక జ్యోతి కావాలిగదా! ఆ జ్యోతి ఏది?

జవాబు — పగటిపూట సూర్యుని ప్రకాశం వల్ల ఆ వస్తువులను చూడగల్గుతాము. రాత్రిపూట దీపాలుంటాయి. ఒక్కొక్కపుడు చంద్రుడు ఉంటాడు.

ప్రశ్న — నీవు చెప్పినది సరిగానే ఉన్నది. వస్తువులను చూడడానికి అవి చాలును. అయితే — ఆ సూర్యచంద్రాదులను నీవు దేని సహాయంతో చూడగలుగుతున్నావు?

జవాబు — కన్నుల సహాయంతో చూడగలుగుతున్నాను.

ప్రశ్న — కన్నులు లేనివారు కొందరుంటారు. కన్నులతో చూచేవారి కయినా నేత్రరోగంవల్ల ఆ కన్నులు పనిచెయ్యక పోవచ్చు. అప్పుడెలా చూడగలవు? కన్నులు మూసుకొని ఉన్నప్పుడు ఎలా చూస్తావు?

జవాబు — అప్పుడు వస్తువులను తెలుసుకోడానికి బుద్ధి సహాయపడుతుంది.

ప్రశ్న — ఆ బుద్ధిని చూచే దేది?

జవాబు — నేను.

ప్రశ్న — నేనంటే కరచరణాదులతో ఉన్న శరీరమా? లేక శరీరంలోని ఉన్న ఆత్మా?

జవాబు — శరీరంలోని ఆత్మయే చూస్తుంది.

ప్రశ్న — అయితే జ్యోతుల కన్నింటికి జ్యోతియై, ఉత్తమమయిన పరంజ్యోతి నీవే కదా?

జవాబు — అవును ప్రభూ! ఇప్పుడు బాగా బోధపడినది. పరంజ్యోతి అయిన ఆత్మ శరీరిలో ఉంటుంది. సర్వత్రా ఉంటుంది. శరీరిలో ఉండేది జీవాత్మ అనీ, విశ్వవ్యాపి అయినది పరమాత్మ అనీ అవగతం అయింది.

—బులుసు వేంకట రమణయ్య

వారఫలం

—మహేష్

30-1-1976 శుక్రవారంమొదలు
5-2-1976 గురువారం వరకు

మేషం — ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

వృషభం — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

మిథునం — ఫలితం లేని శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

కర్కాటకం — మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం — ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు అందగలదు. ప్రయాణాలు ఫలించగలవు. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలుబాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య — వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు రాగలవు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల — మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారములో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో అనవసర సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరతాయి. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

వృశ్చికం — అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ధనుస్సు — రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం — వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కుంభం — లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

మీనం — మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. వ్యాపారంలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అనుకూలమైన స్థితి ఏర్పడగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కిరీటి మెడలో రెండు పాములు పడ్డాయి. ఒక దానితో ఒకటి పెనవేసుకుని తోకలు ముడిపడ్డాయి ఆ ముడి మరింత గట్టిగా బిగిస్తూ "నువ్విప్పుడు నా బందీవి" అంది గాయత్రి

నవ్వాడు కిరీటి "నేను నీ బందీనని చెప్పడానికి నీ జడలతో కట్టిపారెయ్యాలా? నీ ప్రేమ బంధంతో నన్నెప్పుడో నీ బందీగా చేసుకున్నావ్!" అన్నాడు.

"మరయితే నన్ను నీ బందీగా ఎప్పుడు చేస్తావ్?" ముందుకు వంగి తన నుదురుతో అతని ఫాలభాగాన్ని తాటిస్తూ గోముగా అడిగింది గాయత్రి

"నేనే నీ బందీ నయితే ఇక నేను నిన్ను బందీగా చేయడ మేమిటి?" అర్థంకానట్లు ముఖం పెట్టాడు కిరీటి

"అబ్బ! ఇంత చిన్న విషయంకూడ నీకు అర్థమయి చావదు కదా? నా మెడలోమూడు ముళ్లు ఎప్పుడు వేస్తావనీ నేనడిగేది?"

చిన్నగా నవ్వాడు కిరీటి. "మూడు ముళ్లు వేయించుకోవాలని నీ కెంత తొందరగా ఉందో నా కంతకన్నా ఎక్కువగానే ఉంది కాని ఏం చెయ్యను? నేనింకా పురుష లక్షణం సంపాదించుకోలేదు కదా? కొన్నాళ్లపాటు మన మిలా దూరంగానే ఉండక తప్పదు"

"ఇప్పుడు మనం దూరంగా ఉన్నామంటావా? లేదు చాల దగ్గరగా ఉన్నాం చూడు" అతని మెడచుట్టూ వేసిన త జడల హారంతో అతన్ని మరింత దగ్గరగా లాక్కుంది గాయత్రి

"నేనంటే నీ కెంత ఇష్టం గాయత్రీ! నిజంగా నేను పూర్వజన్మలో పెద్ద పుణ్యమే చేసుకుని ఉంటాను లేకుంటే నన్నింత పిచ్చిగా ప్రేమించే నువ్వు నాకీ జన్మలోదొరికే ప్రాప్తం నాకుండేది కాదేమో!"


"అదిగో! పొగుడుతున్నావ్! బ్రహ్మాండంగా కాకాపడుతున్నావ్! ఇకనీకు ఉద్యోగం దొరకలేదనే బాధలేదు నీలో ఈ టేలంట్ ఉండగా ఉద్యోగం దొరకడానికి ఇంకాట్టే కాలం పట్టదు నీ పొగడ్తలకు ఉబ్బి తబ్బిబ్బయి ఏ వెర్రి వెంగళప్పో నీకు ఏదో ఒకరోజున ఉద్యోగం ఇచ్చిపారేస్తాడు ఝామ్మని మనిద్దరం పెళ్ళిచేసేసుకుంటాం. కాపురంచేస్తాం పిల్లల్నికంటాం."

"ఇంకాపు ఆలూచూలూ లేదు అన్నట్లు అప్పుడే పిల్లల్ని కనడందాకా వచ్చింది" నవ్వాపుకుంటూ అన్నాడు కిరీటి

"నవ్వడం ఆపకు కిరీటీ! ఆ నవ్వే నన్ను పిచ్చిదాన్ని చేసింది నీవెంట పడేట్లుచేసింది"

"నన్ను కాదని తైరు కొట్టడం నువ్వు మొదలెట్టావ్! ఇదేం పనమ్మా!" వెక్కిరించాడు కిరీటి

"అతిశయోక్తి కాదు కిరీటి! నువ్వు ఎంత అందంగా నవ్వుతావో నిజంగా నీకు తెలియదు,



నీ నవ్వులన్నీ నా సొత్తే నన్ను ఒక్క పంతు పేస్తే చాలునాకు ఎన్ని కష్టాలొచ్చినా జీవితమంతా నిశ్చింతగా గడిపెయ్యగలను"

"గాయత్రీ! నేనా నిరుద్యోగిని. చిల్లిగవ్వ ఆస్తికూడ లేనివాడిని నన్ను కాదని మీ వాళ్ళు నీకు మరి ఇంకెవరితోనైనా ముడి పెట్టేస్తే?"

"అసంభవం. కలలోకూడ అలాజరగదు. ఖర్మకాలి ఆ పెళ్ళికొడుక్కి అసలు నవ్వడమే చేతకాకపోతే? జీవితాంతం ఏడ్వలేక నేను చచ్చిపోతాను. నువ్వు బ్రతుకంతా ఏడ్పించినా నవ్వుతూ గడిపేసి నా బతుకు సార్థకం చేసుకుంటాను నువ్వు లేనిదే నేను బ్రతకలేను కిరీటీ!"

ఆమె మాటల్తో అతని హృదయం పులకరించింది. సహజం తనువంతా ఆదేదో తీయని భావనట. దానికి లోనయింది.

ఎవరో దగ్గారు ఆ దగ్గుతో వాళ్ళీ లోకానికి వచ్చారు పరిసరాలు పరికించి తామున్నది పబ్లిక్ పార్కులో నన్నది గుర్తొచ్చి కాస్తంటే కాస్త సిగ్గుపడ్డారు

సూర్యుడు ఇంటికెళ్ళిపోయి అప్పటికి చాలాసేపయింది. వరుసగా తారలను పలకరిస్తూ చంద్రుడు పరుగెత్తుకు వస్తున్నాడు.

"ఇకనైనా నన్ను బంధవిముక్తుడ్నిచెయ్యి దేవీ!" తన మెడలోని జడల్ని తొలగిస్తూ అన్నాడు కిరీటి

"ఈ బంధాన్ని తొలగించినంత మాత్రాన

నిన్ను వదిలేస్తాననుకుంటున్నావా ? జన్మ జన్మలకు నువ్వు నా బందీవే!'' అతని తలపై చిన్నగా మొట్టుతూ తన పొడవైన జడల్ని విసురుగా వెనక్కి విసిరింది గాయత్రి

ఈకథ ఈ విధంగా అట్టే రోజులు గడవ లేదు పట్టుమని పదిరోజులు గడవకముందే ఉల్లాసంగా సాగిపోయే ప్రేమాయణం తద్విరుద్ధంగా మారిపోయింది.

అదే పార్కు అదే మనుషులు కాని వాతా వరణం పూర్తిగా మారిపోయింది

కిరీటొక పిచ్చివాడు. అతనికి గాయత్రి పిచ్చి ఆ పిచ్చిలో ఇసుమంతైనా తగ్గలేదు వచ్చిన మార్పల్లా గాయత్రిలోనే పరిస్థితులు విషమించకముందే తనకు జ్ఞానోదయ మయిందని ఆమెకు చాల ఆనందంగా ఉంది తనకళ్ళు తెరిపించిన తండ్రిని అభినందించు కోని ఘడియలేదు.

తన కూతురు కిరీటితో పార్కులుపట్టి తిరుగుతుందన్న కబురు చెవినపడ్డ రోజునే గాయత్రికి తగు హితబోధ జరిగిపోయింది.

''అమ్మాయ్! సినిమాల ధోరణి, నవలల పోకడ అణువణువున జీర్ణించుకున్న యువ తరం మీది నువ్వు అనుకునేది ప్రేమకాదు నీ కళ్ళకు కప్పిన అందమైన పొర ఏదో ఒక రోజున ఆపొర తొలగక మానదు కాని ఆ పొర తొలగేరోజు నువ్వు చేసేది ఏమీ లేక పశ్చా త్తాపంతో కుమిలిపోయే రోజు కాకూడదని నా ఆకాంక్ష ఒక నిరుద్యోగిని కట్టుకుని నువ్వు బావుకునేది ఏమీ లేదనేది నేను చెప్పే మాటకాదు ఉన్నమాట నీకు పట్టెడన్నం పెట్టేస్థితిలో లేనివాడితో నువ్వు సుఖపడతా వనుకునేది వెర్రితనం

పిల్లలనంటూ కన్న తరువాత వాళ్ళ బాగోగులు చూడ్డం, వాళ్ళ భవిష్యత్ తీర్చి దిద్దడం కన్నవాళ్ళ ధర్మం. నా ధర్మాన్ని నేను విస్మరించలేదు అక్కయ్యకు డాక్టర్నిచ్చి పెళ్ళిచేసాను అదిప్పుడు మొగుడితో హాయిగా అమెరికాలో ఉంది నీసంగతి సరేసరి నువ్వు నాముద్దుల కూతురివి నీ జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలు కావాలనే నేను కోరు కుంటాను నా ఆశయసిద్ధి కోసం ప్రయత్నిస్తాను ఇంతకన్నా నేను నీకు చెప్పదల్చుకున్న దేమీ లేదు నువ్వు నా కూతురివి అర్థం చేసుకోగలవు. నా కా నమ్మకముంది.

నాలుగు రోజుల్లో నిన్ను చూడడానికి పెళ్ళివారొస్తున్నారు. నీ కాబోయే భర్త ఇంజనీరు. కారుంది పెద్ద బంగళా ఉంది ఇతడు కాకపోతే మరో లక్షాధికారికి భార్య వవుతావు అంతేకాని...... అంతే! ఆలో చించుకో!''

గాయత్రి బాగా ఆలోచించుకుంది. ఎంత యినా ఆమె ఆ తండ్రి కూతురు తండ్రి లౌక్యాన్ని కూడ పుణికి పుచ్చుకున్న తెలివైన పిల్ల తండ్రి తన చెడుకోరి చెప్పడంలేదు తను లక్షాధికారిణి అవుతుంది పెళ్ళిచూపుల నాడు పెళ్ళికొడుక్కి తాను నచ్చానని తెలిసి నప్పుడు ఆమె గర్వంగా నవ్వుకుంది నచ్చనూ? తన అందంమీద ఆమెకు గట్టి నమ్మకం ఏనాడూ ఉంది ఆ క్షణంలో తా ననుక్షణం తపించేపోయే కిరీటి మధుర మందహాసం చాల పేలవంగా ఉంటుందనిపించింది తను చాల అదృష్టవంతురాలు. అదృష్టం తనను వెదుక్కుంటూ వచ్చి వరించింది ఇకపోతే కిరీటి కొద్దిగా డిసప్పాయింట్ అవుతాడేమో? అందుకని తను ..? నో! తనంత ఫూల్ కాదు. తను చేసేది మోసమని ఆమె అనుకోలేదు అడుసులో వెయ్యబోయిన కాలు సకాలంలో వెనక్కి లాక్కోగలిగా ననుకుంది

''నేన్నమ్మను నువ్వు జోక్ చేస్తున్నావు'' అన్నాడు కిరీటి

''ఐకిట్ సీరియస్ కిరీటీ! నా పెళ్ళి నిశ్చయమయింది నాకు నీమీద ప్రేముంది కాని ఏం చెయ్యను? ఐకాంట్ హెల్ప్! మా వాళ్ళను కాదని నేను బ్రతకలేను. నువ్వంటే మా నాన్నగారికి సదభిప్రాయం లేదు ఇప్పుడు చెయ్యగలిగేదేమీ లేదు. నన్ను క్షమించు.''


కిరీటికి ఏదో కలగంటున్నట్లుంది. తన కోసం ప్రాణాలిస్తానన్న తన ప్రేమదేవతేనా ఇప్పుడు ముందు నిలిచి హృదయాన్ని తూట్లు తూట్లు చేస్తున్నది? నమ్మలేకపోతున్నాడు. కాని అది కలకాదు. వాస్తవం. నమ్మక తప్పదు. అతని గుండెల్లో మంటలు చెల రేగుతున్నాయ్.

''ఎంత మారిపోయావు గాయత్రీ! తప్పు నీదికాదు నీ ప్రేమ కళంకరహితమని గుడ్డిగా నమ్మడమే నా అపరాధం. నువ్వు డబ్బు మని షివి నువ్వు మనిషినికాదు విలువ కట్టేది. మనిషి స్థితిగతులకన్నమాట! ఎంతమోసం?'' ఇలాంటి మాటలెన్నో అనాలని అతనికుంది గాని ఒక్కమాట కూడ అనలేదు. వెర్రిగా ఆమెవైపే చూస్తూ ఉండిపోయాడు.

''ఇక నేను వెళ్తాను ఇదే మన చివరి కలయిక'' అతని వెర్రి చూపులు భరించలేక చివాలున వెనుతిరిగింది గాయత్రి. పొడవాటి ఆమె రెండు జడలు లయగా ఊగుతూ అతన్ని వెటకారం చేశాయి. తనెంతో మురిపించే ఆ రెండు జడలు అతనికి ఆ క్షణంలో పాముల్లా కనిపించాయి. నిలువునా విషం నింపుకున్న విషనాగినిలా తోచిందామె.

చావాలనిపిస్తోంది. ఆమె లేని జీవితం





OBM—4493A TEL

WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ)
For Super Heihtness
మీరూపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. వెల: బుడ్డి 1 కి (20 Tabs) Rs. 4-75. పోస్టేజి అదనం. 3 Phails (60 Tabs) Rs. 14-25. Postage free.

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పన్నవారుగా అగుపించండి. మీరు పిన్న వారైనట్లే మీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వెళ్లనుంచినల్లబడేట్లు చేస్తుంది. వెల:బుడ్డి 1కి Rs. 4 only. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 8-80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

(Correspond in English)
M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (1/76) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

రెండు జడలు

వృథా. మధువులు చిలికించి తీయనిమాటలతో తనను పరవశింపజేసి చివరికి చిమ్మ చీకటిలో వదిలేసి తన దారిన తాను వెళ్లిపోయింది. తనిప్పి వెల్లువలా కుమ్మరించే ప్రేమంతా ఏమైపోయింది? చేసిన బాసలన్నీ ఏమైపోయాయి? తనేమైపోవాలి? ఏమైపోయినా ఆమెకక్కరలేదా? ప్రపంచంలో మోసపోయిన మొట్టమొదటి మొగాడిలా బాధపడ్డాడు. తన అన్యాయ్యలు చాలామంది ఉన్నారని తెలిసినా కొంత ఊరటకలిగేదేమో? బాధతో విలవిల లాడిపోయాడు. విలవిలలాడి కుంగిపోయాడు.

ప్రపంచంలో ముగిసే ప్రేమకథల్లో తొంభైతొమ్మిది శాతం ఈ బాపతేనని ఆ క్షణంలో అతనికి తెలియలేదు. ఎవరూ చెప్ప లేదు. చేదు విషంలాంటి నిజాన్ని మింగలేక మరో దారిలేక వంటరిగా ఆ పార్కులో మిగిలిపోయాడు.

* * *

ఎండకాస్తోంది. ప్రపంచాన్ని మలమల మాడ్చేయాలన్న దృఢనిశ్చయంతో సూర్యుడు తీక్షణ దృక్కులు ప్రసరిస్తున్నాడు. ఎండకు మాడుతూ ఆమె యింటిముందే తిష్ట వేశాడు కిరీటి. లోపలికి వెళ్లే ధైర్యంలేదు. వెళ్తే ఆమె ఆదరించి మాట్లాడుతుందన్న ఆశకూడా లేదు. ఇంటినిండా వచ్చేపోయే జనం. సందడిగా తిరుగుతున్నారు. ఆ మర్నాడే ఆమె పెళ్లి. సూర్యుడి కోపతాపాలు అతన్నేమీ చేయలేకపోయాయి. నిలుచున్న చోటునుండి అంగుళంమేర కూడా కదలలే దతడు. సూర్యుడు మాత్రం తిరిగి తిరిగి అలసిపోయాడు. ఇంటికి తిరుగు పయనం కట్టాడు.

అప్పుడే ఆమె బయటికి వచ్చింది. కొత్త చీరతో కొత్త శోభతో వెలిగిపోతోంది చేతిలో ఏవో శుభలేఖలున్నాయి. దేవత ప్రత్యక్షమయినట్లు సంబరపడిపోయాడాతడు.

అతన్ని చూడగానే ముఖం చిట్లించు కుందామె. అంతలోనే నవ్వింది. శుభలేఖ తీసి చేతికిచ్చింది. నవ్వుతూ ఏదో అంది. ఆ మాటలు అతనికి వినబడడం లేదు. గుండెల్ని ఎవరో పట్టి పిండుతున్నట్లుంది.

"ఈ పెళ్ళి చేసుకుని నువ్వు నిజంగా సుఖపడగలవా గాయత్రీ!" దీనంగా అడిగాడు.

"మరేం చెయ్యమంటావ్? ఈ పెళ్ళి మానుకుని నీతో లేచివచ్చేయమంటావా?" ఆమె మాటల్లో వెక్కిరింత తొంగి చూస్తోంది.

"రాలేవా? నాకోసం రాలేవా? నీకోసం ఏమిచెయ్యడానికయినా నేను సిద్ధంగాఉన్నాను"

"నేను సిద్ధంగా లేను."

"మరీ అంత కఠినంగా మాట్లాడకు గాయత్రి! నేను భరించలేను. మనమిద్దరం కలలన్నీ చేతులారా ధ్వంసం చేసెయ్యకు. నీలో అంతకర్కశత్వాన్ని నేను చూడలేను".

"హుం...ఏమిటి రోడ్డుమీదీ డిస్టబెన్సు? పిచ్చిపిచ్చిగా మాట్లాడకు. నాకవతల చాలా పనుంది. గుడ్‌బై." వెనక్కి తిరిగి చూడ కుండ చరచరా వెళ్ళిపోయింది.

"డిస్టబెన్స్" పిడుగులా తోచిందామాట అతనికి. గంటలతరబడి కూర్చుని మాట్లాడినా ఏనాడూ కలగని డిస్టబెన్స్ ఈరోజామెకు కలిగింది.

ఆమెకంత డిస్టబెన్స్ తెలిసి కలిగించి నందుకు తనను తాను తిట్టుకున్నాడు. నీరసంగా నవ్వుకున్నాడు.

పెళ్లయిపోయింది. ఆమె పెళ్లయి పోయింది. ఆమె మరొకరి స్వంతమయి పోయింది. కాదు కాదు మరొకరి స్వంతం చేసుకుంది. ఆ రోజంతా పిచ్చివాడిలా తిరి గాడు. పార్కుకు వెళ్లాడు. పార్కులో బెంచీ అతన్ని చూసి నవ్వింది. పార్కు వంత పాడింది. ఏవేవో జ్ఞాపకాలు, మరిచిపోలేని అనుభూతులు అతడ్ని కలచివేస్తున్నాయి.

ఆమె తనను మోసం చేసిందన్న భావంతో అతని మనసంతా ఆమెపట్ల ద్వేషంతో నిండి పోయింది.

ఏదో మత్తుగాఉంది. వళ్ళు తూలు తోంది. కళ్ళముందు ఏవో మసక పొరలు, ఏవేవో వలయాలు.

తానెవరు? ఆమెవరు? ఎందుకీ అర్థంలేని తపన? తన పేరు గుర్తు రాలేదతనికి. అతికష్టం మీద తన పేరు కిరీటని గుర్తుకుతెచ్చుకున్నాడు. గుర్తుకు తెచ్చుకో గలిగినందుకు తనను తాను అభినందించుకున్నాడు. నవ్వాడు. మెదడులో నరాలేవో సాగిపోతున్నట్లున్నాయి. మరింతగా నవ్వాడు. చటుక్కున ఏడ్వాలనుకున్నాడు. ఏడుపు రాలేదు. నవ్వడమే బాగుందనుకు న్నాడు. మళ్ళీ నవ్వాడు. నవ్వుతుంటే పరమా నందంగా ఉందతనికి. నవ్వుతూనే నడుస్తు న్నాడు. నడుస్తూనే నవ్వుతున్నాడు.

సెంటర్లో ఆగాడు. నిలబడ్డాడు. వచ్చే పోయే జనాన్ని చూస్తున్నాడు వాళ్ళందర్నీ సమయమని అడగాలని ఉంది. ఎదురుగా ఇద్దరు అమ్మాయిలు నిలబడి ఉన్నారు ఒక అమ్మాయికి రెండు జడలున్నాయి, ఆ అమ్మాయి నవ్వుకొంది. ఆ అమ్మాయి నవ్వుతున్దెందుకు అతడికి అవమానంగానే ఉంది కాని ఆ జడలు. కాదు పాములు ... విషసర్పాలు ... మరెవర్నో కాటేస్తాయి ఆ దీనుడ్ని రక్షించాలి ప్రపంచానికి ఘోరమైన విపత్తేదో ముంచుకు వస్తున్నట్లు భయపడ్డాడు కంగారుపడ్డాడు చుట్టూ చూశాడు ప్లాట్ ఫారంమీద ఉన్న కొట్లవైపు పరుగెత్తాడు

ఆ తరువాత మరింత వేగంగా పరుగెత్తి ఆ పిల్లను చేరుకున్నాడు మరో రెండు క్షణాల్లో ఆమె రెండు జడలు అతని చేతిలో ఉన్నాయి బిగ్గరగా నవ్వుతూ పాముని బాదినట్లు వాటిని నేలకేసి కొట్టాడు. అతని చేతిలోని కొత్త కత్తెర విజయగర్వంతో మెరిసింది ఆ పిల్ల కెవ్వుమంది పక్కనున్న పిల్ల జడపట్టుకుని పరుగెత్తింది.


"నాగినీ! ఇప్పుడు నవ్వు! ఎవరిని కాటు వేద్దామని ఈ పాముల్ని పెంచుతున్నావు? ఇక నీ ఆటకట్టు" అతని కళ్ళు పిచ్చిగా నవ్వుతున్నాయి చుట్టూ జనం చేరుతున్నారు ఇక అతనక్కడలేడు మెరుపులా పరుగెత్తాడు

ఆ రెండు రోజుల్లో అతడు కత్తిరించిన జడలు మొత్తం ఇరవైమూడు పన్నెండు మంది భామలు నూనెలు, అత్తర్లూ రాసి మురిపెంగా పెంచుకున్న కేశసంపద అతని కత్తెరకు ఎరయిపోయింది. ఒక జడ కత్తిరించే లోగానే ఒక పిల్ల అతడ్ని తోసేసి ఒక జడను రక్షించుకొని పారిపోయింది

ఆ తరువాత అతడ్ని పట్టుకున్నారు పట్టుకుని కొట్టారు తన్నారు వళ్ళు హూనం చేశారు కత్తెర లాక్కున్నారు అతడు మరో కత్తెర కొన్నాడు

అంతే! అతడ్ని విశాఖపట్నం పిచ్చాసుపత్రిలో చేర్చారన్నవార్త నిజమేనని రూఢిగా తెలిసేంతవరకు ఆ చుట్టుపక్కల ఆడపిల్లెలెవరూ రెండుజడలు వేసకోలేదు

ఆ తరువాత — కథయిపోయింది.





శశాంక్, ఆదోని.

'ఐ డోంట్ కేర్' అనడం సులభం. దాన్ని ఆచరణలో పెట్టడం కష్టం తెలుసా?

మీరు కోపం తగ్గించుకుని ఆలోచిస్తే నేను ఆచరణలో పెట్టాననీ, పెట్టకల్గినవే చెప్తానని గ్రహించి వుండురు

సి హెచ్ పద్మ పాలకొల్లు

ఆనాటి నుంచి మగవాడిచేతిలో ఆడది కీలుబొమ్మలా ఎందుకుంటుంది?

శాస్త్రాలలో ఘోషించాయష!

వి పి. ఆర్. బెంగుళూరు

మానవునికి దానవునికి వ్యత్యాసం ఏమిటి?

ఏంలేదు పరిస్థితులవల్ల మానవుడే దానవుడవచ్చు దానవుడు మానవుడవవచ్చు

కె ఎస్ చోడవరం.

ఆడవాళ్లను చులకనగా రాయడం, పడివుండవలసిన వాళ్ల గర్వపడుతున్నారనడం, ఈ శీర్షిక దండగ అనడం యివన్నీ చూస్తూంటే మొగవాళ్లకు తెలివి ఎక్కువ అనిపిస్తోంది ఆడదానికి అసూయ ఎక్కువ అంటారే?

ఎవరికి అసూయ వుండదని ఎవరన్నారు? ఆడది గయ్యాళిగా బయటపడుతుంది మగవాడు లోలోపల మండి పడతాడు అంతే?

జె ఎస్ ఎస్ ఆర్ హైదరాబాదు

ఆడవారికి మందులకన్న నగలు బట్టలు ఎక్కువ ఆరోగ్యాన్నిస్తాయి అని ఒక పత్రికలో చదివాను

ఆ కట్టింగు నాకు పంపించండి రోగాలనిచీరలు నగలూ నయం చేస్తే మాటుంటే ఇంతమంది మానసిక రోగులైన ఆడవాళ్లెలా వుంటున్నారని ఏ డాక్టరు శారదామీనన్‌గారినో అడుగుతాను ఏ ప్రశంసా, ఏ గుర్తింపు ఎదురు చూడకుండా పిచ్చివాళ్లకోసం ఎంతో సేవచేస్తున్న మహిళ ఆమె

పి ఎస్ కె ఆర్ విశాఖపట్నం

ఒకడు నాకూ స్వతంత్రం వచ్చింది

ఇంకోడు ఏంరా నీ భార్యా చచ్చిందా?

అయ్యో, ఇది జోకుటండీ, మనని నవ్వమని ముళ్ళపూడి రావుగారి ప్రార్థన! పాపం పెళ్లాం చస్తే స్వతంత్రం రాదు కొత్త పెళ్లికొడుకవుతాడు మగాడు

డి ఎన్. ఎస్ చిన్నబడావ్

రామన్న(సారీ రామలక్ష్మి) అక్కయ్య, మీ జవాబు లెంతో బాగుంటాయి

సంతోషం నీ పిలుపు నా కెంతో ఆనందానిచ్చింది తమ్ముడు, చచ్చి ఏ స్వర్గాన వుందో కాకినాడలో మా రాజామ్మత్తయ్య నన్ను అలాగే రామన్న అని పిలిచేది!

బి వి కావలి

మీ జవాబులు చూస్తుంటే మీరు దూషణ భూషణాలకి అతీతులా? అని సందేహం కల్గుతోంది

ఏ జర్నలిస్టైనా అంతే మీరు పొగిడినప్పుడు ఉబ్బి మీరు తెగిడినప్పుడు నిరుత్సాహపడిపోడు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి వి. ఆర్ అన్నాబత్తులతోట

మా ప్రశ్నవెల పదినుంచి పదిహేను పైసలకి పెరిగింది మీ జవాబు వెల ఏ మాత్రం పెరిగింది!

పెరగనూ లేదు తరుగనూలేదు!

కె బి ఏ హైదరాబాదు

వరకట్నంపై మీ విమర్శలు మీరాబోయే అల్లుళ్లకు జాగ్రత్త

డబ్బుకీ—పెళ్లికీ ముడి పెట్టడం— చేసుకోబోయే కన్నెపిల్లని కించపరచడమే కట్నం మాట ఎత్తిన వాడెన్నటికీ నా గడప తొక్కడు మీరేం భయపడకండి

ఎమ్ వి ఎమ్ ఖర్గపూరు

కొందరు ఫలం దక్కించుకుంటారు కొందరు ఎందుకు విఫలులైపోతారు?

ఫలవంతుడైన పనిమంతుడెవడో కాదు చేత కాని వాళ్ల ఫలితాలని నేర్పుగా సాధించేవాడు

తిండీ బట్టా యిచ్చి, తలదాచుకోడుకు చోటిచ్చాక కూడా హక్కులెందుకు!

తిండీ బట్టా వుంటే మనిషికి చాలదు నమ్మకం, పొగడ్త, కాస్త దయ కూడా కావాలి అవి మనిషి నుండి మనిషికి లభిస్తాయిగాని బానిసకి లభించవు యజమాని నుండి హక్కులేనివాళ్లు బానిసలే . మనిషిగా గుర్తించబడాలనే హక్కులు కావాలనడం

ఎంత? ఎంతెంత?

—డా॥ సి నారాయణరెడ్డి

నా వయసు
వేదమంత.
నా మనసు
వెన్నెలంత

నా ఆశ
ఆకాశమంత
నా అవధి
అంభోధి అంత.

నా నవ్వు
పచ్చి నురగంత.
నా నడక
పిచ్చి పరుగంత

ఇంతకూ నేనెంత?
ఎంత? ఎంతెంత?
మాపులో విరిసే రేపంత
రేపులో వెలిగే మాపంత

జి వి ఆర్ హైదరాబాదు

మీరు నిజంగా అదృష్టవంతులు ఒప్పుకుంటారా?

నేను అదృష్టవంతురాల ననిపించుకునేకంటే 'మంచిదాన్ని' అనిపించుకోవడం నాకు యిష్టం

వై డి వి, సునాబేడ(ఒరిస్సా)

శ్రోతల ప్రశ్నలకి మీరు జవాబుబాగానే యిస్తున్నారు ఎవరేనా మనసు చంపుకొని ఇవ్వలేని జవాబు యివ్వదగిన ప్రశ్నవేస్తారను కోండి, అప్పుడు మీ మనస్సునెలాచంపుకొంటారు

సుర్తీ కొడవలి పెట్టి!

టి వి ఎస్ ఎమ్ బుచ్చిరెడ్డిపాలెం

ఆడది కోరుకునే వరాలు రెండేరెండు అని పాట వున్నదే—అవేమిటి?

మంచిమొగుడు ఆరోగ్యవంతమైన సంతానం ముఖ్యంగా యీ రెండూ వుంటే అన్నీవున్నట్టే

ఎ హెచ్ సి హెచ్ రేపల్లె

అభివృద్ధికైనా వినాశనానికైనా వెలది కారణం అంటారు మీరేమంటారు సరిగ్గా జవాబివ్వండి?

అంటే మీకు అను కూలంగా జవాబు యివ్వమనేకదూ? ఎవరంతటవాళ్ళు చెడలేరు. మనిషి సంఘజీవి అన్నది మరిచిపోకండి

బి వి ఆర్ విజయవాడ

మీ జీవితంలో మోటో ఏమిటి?

'నీ భయాలు నీకే అట్టేపెట్టుకో నీ ధైర్యం అందరితో పంచుకో' అంత బాగా లేదా "త్యాగమే జీవితం బానిసత్వమే మానవత్వం" లాంటివి నాకు నచ్చవు

ఎ ఎమ్ చిత్తూరు

ప్రస్తుతకాలం మధ్యతరగతి కుటుంబంలో వున్నవారికి మీ సలహా ఏమిటి?

వేషజాలకుపోయి అప్పులపాలుకావద్దని ఆటుపై అంతస్తుతో కలవాలని, యిటు కింది అంతస్తు వారిని చిన్నచూపు చూడాలని అభద్రతయ పడక —రాబడినిపట్టి బ్రతకడంలో సిగ్గుపడవలసినదేం లేదని, నేమిమాదకాళ్ళుంచి బ్రతకడం ముఖ్యంగాని వూహాలోకాల్లో బ్రతికేసి వాస్తవిక పరిస్థితులను తిట్టుకోవడం—అందరికీ మనశ్శాంతిని దూరం చెయ్యడం అని తెలుసుకోవాలని

జె పి ఆర్ శ్రీకాకుళం

ప్రేమించినవాడు ప్రియుడు పెళ్లిచేసుకొన్న వాడు భర్త ఎలా?

ఉట్టినే ప్రేమించేయడం ప్రియుని పని భరించడం కూడా చేపట్టడం భర్త పని ●

బాలకృష్ణ నటించిన రామకృష్ణ సినీ స్టూడియోస్ వారి

వేములవాడ భీమకవి

కథ-స్క్రీన్‌ప్లే: యన్.టి. రామారావు బి.ఏ. ✲ దర్శకత్వం: యోగానంద్



REGD.
గాడందీ ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
ప్రస్తుతిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

1975-76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/— లకే (Rs. 5/- only) తెల్పబడతాయి

"DESTROYER"

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూరి గ తొలగిస్తుంది తిరిగి రాకుండ నివారిస్తుంది

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం పూర్తి కోర్సు 3 బుడ్లు రు 8—00

"Correspond in English"
UNITED COMMERCIAL CO,
(A M W 1/76)
Beat No 32, Flat Door 3884x
Ambala Cantt 133001 (N I)

మీకు సంతానం లేదా ?



ఆపరేషన, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

హైదరాబాద్ నోట్ బుక్

తిరుమల రామచంద్ర

ఇద్దరు మిత్రుల ఉత్తమవ్యష్టి కళా ప్రదర్శనలు

సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ పి ఆర్ రాజు, సుప్రసిద్ధ చిత్రకారుడు, సాహితీవేత్త శ్రీ వేలూరి రాధాకృష్ణగార్ల డిసెంబర్ చివరి వారంలో కళా భవన్‌లో జరిపిన వ్యష్టిచిత్ర ప్రదర్శనలు ప్రాచీన ఆధునిక సంప్రదాయాలకు ఉత్తమ ప్రతీకలై కళా ప్రియులకుకమ్మనిఆమెతలయాయి ఈరెండువ్యష్టి ప్రదర్శనాలను లలితకళా అకాడెమీ అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి ప్రారంభించారు వీరిద్దరినీ నేను ఒక తరంగా చూస్తున్నాను. వారి కుంచెల నాట్యాన్ని విలాసాన్ని పరిశీలిస్తున్నాను ఎప్పటి కప్పుడు ఆ కుంచె పంచి పెడుతున్న పాత కొత్త రంగుల పండుగలలో కన్నులార మనసార రసం జుర్రుకుంటున్నాను శ్రీ వేలూరి రాధాకృష్ణవిఖ్యాత కధకుడు, విమర్శకుడు, రచయితా గనుక కళను గురించి విజ్ఞాన సర్వస్వం మొదలైన వాటికి అన భ్యాకంగా వ్యాసాలు వ్రాశారు

శ్రీ పి ఆర్ రాజు చిత్తూరు జిల్లాలో జన్మించారు మద్రాసు లలితకళాశాలలో దేవీప్రసాద్ రాయ్ చౌధరి అంతేవాసి 1951 లో ఫస్ట్‌క్లాస్ డిప్లమా పొంది కళాసేవలో దిగారు నిగర్వచూడా మణి ఆంధ్రప్రదేశ్‌లోని పెక్కు సాంస్కృతిక సంఘాలతో సంబంధం కలవారు భారత కళా పరిషత్ స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ కార్యవర్గ సభ్యుడు తక్కిన ఎన్నో కళా సంస్థలలో పదవులు నిర్వహిస్తున్నారు ఈయన 1956 లో ప్రచురించిన తమ వర్ణ చిత్ర సంపుటి 'చిత్రకళ' గొప్ప ప్రశంసలు అందుకొంది ఈయన చిత్రాలు లలిత్‌కళాఅకాడెమీ, సాలార్ జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మ్యూజియం, తమిళనాడు ప్రభుత్వ మ్యూజియం, ప్రపంచ తెలుగు మహాసభ సాంస్కృతిక మ్యూజియం, తదితర అనేక సంగ్రహాలయాలను అలంకరించాయి బంగారు పతకాలు పొందారు పెక్కుసంస్థల సమ్మానాలు, ప్రపంచ తెలుగుమహాసభ సన్మానం పొందినవారు 'కళ' అనేచిత్రకళా పత్రికకు మూలస్తంభం ఈయనను గురించి ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ ఒక మోనోగ్రాఫ్ ప్రచురిస్తున్నది మరొక విశేషం ఈయన పెద్ద కుమారుడు వెంకటేశ్వరరాజు కూడా చిత్రకారుడు తండ్రిని మించిన వాడు కావచ్చు ఈ ప్రదర్శనంలో ఈయనవి పదమూడు చిత్రాలు ఉన్నాయి ఇవన్నీ చాలవరకు ఆధునిక చిత్రరీతు లవి కోరిక, దీర్ఘ ప్రయాణం, అమ్మకానికి సెక్సు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి శ్రీ రాజు ఇంకా 50 ఏళ్లయినా నిండని వాడు ఇంకా ఎన్నో అపూర్వ చిత్రాలు గీయవలసి ఉంది గీస్తారు

శ్రీ వేలూరి రాధాకృష్ణ సుప్రసిద్ధ పండిత వంశంలో జన్మించారు పండిత ప్రకాండులు వేలూరి శివరామశాస్త్రిగారి సోదర పుత్రులు మద్రాసులో రాయ్‌చౌదరి వద్ద, శాంతినికేతనంలో నందలాల్ బోస్ వద్ద అంతేవాసులు సాంప్రదాయ చిత్రరీతి పైనే మొగ్గు రీజినల్ కాలేజిఆఫ్‌విజువల్‌ఎజుకేషన్‌లోను, నబ్‌మడీ డిఫెన్స్‌కాలేజీలోను, సైనికుల కళాశాలలోను కళాధ్యాపకులుగా పని చేశారు పెక్కు నగరాలలో కళాప్రదర్శనాలలో పాల్గొని బంగారు వెండి, పతాకాలు పొందారు. ఇంతవరకు 16 వ్యష్టి ప్రదర్శనాలు జరిపారు విదేశాలలోని ప్రతి భారతీయ రాయబారి కార్యాలయాన్ని ఈయన చిత్రాలు అలంకరించాయి చాల రాజభవన్‌లలో ఈయన చిత్రాలున్నాయి. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాజభవన్‌లో చాల చిత్రాలున్నాయి పెక్కు సంస్థలు, వ్యక్తుల ఇండ్లు ఈయన చిత్రాలతో అలంకృతమయాయి ప్రస్తుతం భోపాల్‌లోని రీజినల్ కాలేజిఆఫ్ విజువల్ ఎజుకేషన్‌లో కళాచార్యులు, లలితకళా శాఖ అధ్యక్షులు చిన్ననాడు ఆంధ్ర పత్రికలో రెండేళ్లపాటు పని చేశారు పత్రికా రచయిత గాను, కళాకారుడు

(42వ పేజీ చూడండి)

అమ్మకానికి సెక్సు



చిత్రకారుడు పి ఆర్ రాజు

యువతరం

"మా ఫామిలీలో ముగ్గురు మేజిష్యన్‌లు ఉన్నారు" అని ప్రొఫెసర్ పట్టాభిరామ్ గారు మా విలేఖరితో అన్నారు ఆయన విజిటింగ్ కార్డ్ మీద "భావరాజు హౌస్" అన్న మాటలు చూసి "భావరాజు కామేష్" గుర్తుకి వచ్చి అడిగిన ప్రశ్నకి సమాధానంగా ఆయన అన్న మాటలు ఇవి

"సత్యమూర్తి బ్రదర్‌నేనండి" అన్నారు పట్టాభిరామ్‌గారు 'కామేష్' తనకీ, కార్టూనిస్టు సత్యమూర్తికీ మధ్య చుట్టరికాన్ని ముందు చెప్పకోలేదు ఇంటి పేరు చూసి ఆంధ్రపత్రిక విలేఖరి అడిగిన తరువాత బంధుత్వాన్ని బయటపెట్టారు ఆయన పేరు పొందిన వ్యక్తులతో సంబంధం ఉందని చెప్పటంకన్నా ముందు ప్రతిభని చూపించుకోవాలని యువ ఇంద్రజాలికుడు కామేష్ అభిప్రాయం

నలుగురిని తమ మనస్సులో ఒక ఊరు పేరు, ఒక తెలుగు తార పేరు, ఒక హిందీ తార పేరు, ఒక పువ్వు పేరు తలుసుకోమని అడిగి ప్రొ ప రా గారు నాలుగు చీటీలమీద ఏదో రాసి దాచారు తరువాత వాటిని చూడగా నాలుగు పేరులూ సరిగ్గా ఉన్నాయి! పువ్వు పేరు వ్యక్తితో మాత్రం "ముందు రోజ్ అనుకుని తర్వాత సన్‌ఫ్లవర్‌కి మార్చుకున్నారు అవునా?" అని అడిగారు మెజిష్యన్ [సినిమా తారల పేరులు ఏమిటని చదువరులు తెలుసుకోవాలనుకుంటే అవి సూర్యకుమారి, ప్రేమానారాయణ్!]

ప్రొఫెసర్ (వయస్సు 25) పట్టాభిరామ్ బి ఏ పాసయి, కొంత కాలం వార్నర్‌హిందుస్తాన్ కంపెనీలో పని చేసి ఇప్పుడు కాకినాడ ఫుడ్ కార్పొరేషన్‌లో ఉద్యోగి సరదాకి ఇంద్రజాలం చేసి చూపిస్తూ ఉంటారు ఇప్పటికి ఎన్నో ప్రశంసలు, బహుమతులు పొందారు ఆంధ్రలో పి సి సర్కార్‌కి ప్రతినిధి వంటివారు

ఆయన ఎన్నో తమాషాలు చేసి చూపించారు ఇంకొకటి — ఒక రెండు రూపాయల నోటుని మడిచి మోచెయ్యి దగ్గిర దాస్తే అది మాయమయింది ఒక నోటుని కాల్చిన తరువాత అదే అంకె వగయిరా కల ఇంకొక నోటు జేబులోనుంచి వచ్చింది పేకముక్క ఏది తీసినా ఆయన చెప్పినదే తియ్యగలము

"నోట్లు ప్రింటు కూడా చెయ్యగలననుకోండి! అదీ చేస్తూ ఉంటాను!" అన్నారు ఆయన నవ్వుతూ కాని ఈ పనిని ఆయన బహిరంగంగా చేస్తారు, నోట్లు తాత్కాలికంగా మన్నేవే ఆయన గంతలు కట్టుకుని స్కూటరు నడపగలరు

సత్యమూర్తిగారి కుటుంబంలో ఈ విలేఖరి



కలిసిన వారందరూ పొడుగు మనుషులే పట్టాభిరామ్‌గారు కూడా పొడగరే కామేష్ ఇంద్రజాలం చూస్తున్నప్పుడు ఆయన వేళ్లు సన్నగా పొడుగ్గా ఉండటం గమనించిన ఈ విలేఖరి ప్రొఫెసర్‌గారి వేళ్ల నాజూకుతనాన్ని కూడా గమనించాడు అప్పుడు ఇంగ్లీషులో "స్లైట్ ఆఫ్ హేండ్" అన్న మాటల అర్థం ఏమిటో కొంతదాకా తెలిసిందనిపించింది..

భావరాజు వారిలో వినయం కూడా చాలా ఉందని పట్టాభిరామ్‌గారిని కలుసుకున్న తరువాత ఈ విలేఖరికి అనిపించింది ఈ వినయం వెనుక మాత్రం చాలా సామర్థ్యం దాగిఉందని మరిచిపోకూడదు! [ఆం. స వా ప వి]

డాక్టర్ సలహాలు

వై ఎస్ ఎల్ - గూడపాడు

నా వయస్సు 28 సం లు 4 సం ల నుండి తల నెరియుచున్నది తల విపరీతమైన దురద గాను, పురుగు పాకినట్లుగాను వుండి తల వెంట్రుకలు ఎక్కువగా వూడిపోవుచున్నవి దీనికి ఏమి మందులు వాడాలి?

★ తల నెరవటం అనేది వెంట్రుకలలోని "మెలనిన్" అనే పిగ్‌మెంట్ (రంగు పదార్థం) తగ్గిపోవటంవల్లనే! అయితే ఈ రంగు పదార్థం తగ్గటానికి అదీ నిర్ణీత వయస్సులో గాని, యితర రోగాలతోబాటుగా గాని ఏర్పడుతుందని నిర్ధారణగా ఎవ్వరూ శాస్త్రరీత్యా చెప్పలేరు

శిరస్సు మీది చర్మంలోని వెంట్రుకలు — వారి పెరుగుదల రక్తంలో వున్న కొన్ని పోషక అమైనో యాసిడ్‌ల మీద ఆధారపడి వుంటుంది మెలనిన్ యొక్క తయారీ కూడా ఈ ముఖ్య అమైనో యాసిడ్‌ల సరఫరాపై ఆధారపడి వుంటుంది తల భాగంలో వున్న చర్మానికి రక్త సరఫరా తగ్గినప్పుడు గాని లేక ఆ రక్తంలో పైన చెప్పిన పదార్థములు లోపించినప్పుడుగాని ఈ వెంట్రుకలు ఊడటమో, లేక తెల్లబడటమో జరుగుతుంది

మామూలుగా ప్రతిరోజూ కొబ్బరినూనె తలకి రాస్తూవుంటే ఇటువంటివి రావటానికి అవకాశం వుండదు

అలాగాకుండా కొన్నాళ్లు — నాగరికత దృష్ట్యానో లేక జిడ్డుగా వుంటుందనే భావనతోనో, నూనె వాడకుండా వెంట్రుకలు రాలడం మొదలవగానే నూనెలు, మందులనబడే నూనె పదార్థాలు వాడితే ప్రయోజనం వుండదు

అలాగే ప్రతినిత్యం నూనె రాసుకొంటున్నా, సీకాయ, కుంకుడుకాయ, సబ్బు మొదలయిన వాటితో వెంట్రుకలను "శుభ్రపరుస్తూ" ఉంటే గుడ్డ - ఉతగ్గా ఉతగ్గా మురికి పోయి తెల్లబడే విధంగా వెంట్రుకలు కూడా తెల్లబడటంలో ఆశ్చర్యం లేదుగా!

కొందరికి మాత్రం వంశ పారంపర్యగా నిర్ణీత వయస్సులో వెంట్రుకలు తెల్లబడటం జరుగుతుంది

ఎన్ వి ఆర్ - రూర్కెలా

మా అమ్మాయి వయస్సు 3 సం లు 8–9 నెలల నుండి స్టూల్స్‌లో నెత్తురు పడుతున్నది హోమియోపతి మందుఖ వాడితే కొన్ని రోజులు తగ్గి మరల ప్రారంభమయినది రెక్టమ్ పరీక్ష చేసి ఏమీ దోషము లేదన్నారు 'మెక్సోఫామ్' వాడాము కొన్ని రోజులు తగ్గి మరల నెత్తురు పడుతున్నది దీనికి మీ సలహా తెల్పండి

★ మల విసర్జన సమయంలో నెత్తురు రావటం జీర్ణమండలంలోని ప్రేవులలో కొన్ని రోగాల వల్ల ఏర్పడే మార్పులవల్ల మాత్రమే జరుగుతుంది మలంతోనే కలిసి నెత్తురు రావటం, జిగట విరేచనాల తెగకు చెందుతుంది

"రెక్టమ్" (గుదస్థానం)ను పరీక్షించి ఏమీ లేదన్నారు గనుక, 'పైల్స్' మొదలయినవి లేవని నిర్ధారణ అయిందిగా! మల పరీక్ష చేయుడంవల్ల, అందులోని క్రిములు మొదలయినవి తెలుస్తాయి ఆ పరీక్ష ఫలితాల దృష్ట్యా, మందులు విరయించి క్రమపద్ధతిలో వాడితే తప్పక నయమవుతుంది ఊరికే "మెక్సోఫాం" వంటివి వాడేతే ఎక్కువ ప్రయోజనం ఉండదు

జి యస్ పి - విజయవాడ

మా చెల్లెకి 16 సం.లు చిన్నతనం నుండి జ్ఞాపకశక్తి తక్కువ చాలా నెమ్మదిగా మాట్లాడుతుంది 5 సం ల వరకూ మాట్లాడుట రాలేదు కొంతమంది డాక్టర్లకి చూపిస్తే వయస్సుతోపాటు మెదడు పెరగలేదు అని అన్నారు చాలా మందులు వాడాము రిక్షాలుగాని, రైళ్ళుగాని ఎక్కాలంటే చాలా భయంతో వణికిపోతుంది

★ మెదడు మన శరీర భాగాలన్నిటినీ అదుపులో ఉంచగల శక్తి కలిగి ఉన్నా, ఆ భాగం మాత్రం చాలా సున్నితమైనది మెదడులోని జీవకణాలు ఒక సెకను ప్రమాణం కూడా "ఆక్సిజన్" లేకుండా సక్రమంగా ఉండలేవు ఎక్కువ కాలం ఈ ప్రాణ వాయువు (ఆక్సిజన్) వీటికి లభించనప్పుడు అవి నిరంతరంగా తమ శక్తిని కోల్పోతాయి

చంటి పిల్లల ప్రసవించే సమయంలో మామూలు కాల వ్యవధికన్నా ఎక్కువగా ఆలస్యం జరిగితే ఆ పిల్లలకి మామూలుగా పుట్టిన పిల్లలకి ఉన్నంతగా గ్రహణశక్తి జ్ఞాపకశక్తి మొదలయినవి ఉండవు మీరు కలుసుకొన్న వైద్యులు చెప్పిన వివరాలు నూటికి నూరు పాళ్లు సరి అయినవి వయస్సు పెరిగేకొద్దీ, కొన్ని విషయాలను అనుభవం వల్ల తమకు తాముగా తెలుసుకొంటారు

—డా॥ కె. వెంకటేశ్వరరావు

బాధగా - ప్రార్ధనా మందిరం వెలుతురులో మెరుస్తున్న మెట్లు క్రిందికి దిగుతున్నాను నేను. ఎవరో నా ప్రక్క - దూరంగా మరో వ్యక్తి వస్తున్నట్లున్నాడు.

అతను నన్ను పిలిచేవరకూ గమనించనేలేదు అన్యమనస్కంగా ఉన్న నేను మళ్లీ పిలిచినట్టున్నాడు

''ఎవరు ?'' అన్నాను అసంకల్పితంగానే ''మిమ్మల్నే బాబూ!'' అంటూ నావైపే కదలి వస్తున్నాడు — మా యిద్దరి మధ్యా కొన్ని మెట్లు యింకా అడ్డంగా ఉన్నయ్ అతను నాకు చేరువవుతున్నకొద్దీ అతని రూపురేఖలు నాకు స్పష్టమవసాగినయ్

అతను ఓ శతవృద్ధుడు వెన్నెల్లా తెల్లగా ఉన్న గడ్డం — గాలిపాటుకు పెనుతుఫానులో చిందరవందరగా పరిగెత్తుతున్నట్టున్న మేఘాల్లాంటి తెల్లటి తలనీలాలు వయసుకు మించిన భారం అతని నడుమును శాశ్వితంగా వంచివేసినా, భూభారాన్నంతా తనే మోస్తున్నట్టుగా అడుగులు బరువుగా వేస్తూ నన్ను సమీపించాడు ''ఏం కావాలి ?'' బిచ్చగాడేమోనని అనుమానంతో నిర్లక్ష్యంగా అడిగాను

ఇంకా దగ్గరగా వచ్చి నన్ను ఏదో చదువుతున్నట్టు పరికిస్తున్నాడు అనాలోచితంగా నేనూ అతన్ని చూచాను — పాపం ఓ కాలు లేనట్టుంది — పడిపోకుండా చంకలో ఊతగా ఓ పాత కర్రను పెట్టుకున్నట్టున్నాడు — అతని ముఖం ముడతల్లో విధి వ్రాసిన పిచ్చిగీతలు స్పష్టంగా కనిపిస్తున్నట్లున్నాయ్ కంటి చూపు సరిగా ఆనకపోయినా— ఆ చూపులోనే ఏదో పోగొట్టుకున్న వస్తువు వెతుకుతున్నట్లున్న జిజ్ఞాస, వయసు శరీరాన్ని జయించినా ఆత్మబలంతో ప్రపంచాన్ని జయించాలన్న పట్టుదల మూర్తీభవించినట్టుంది అతని వాలకం ''ఏం కావాలి ?'' మళ్లీ అడిగాను అప్పుడే గుర్తొచ్చింది

అతన్ని చాలాసార్లు ఆ ప్రాంతంలోనే అక్కడికి వచ్చినప్పుడల్లా చూశాను

''నన్ను మీ రెరగరు బాబూ!'' అన్నాడు ఎంతో ఆప్యాయతగా

''నన్ను నువ్వెరుగుదువా ?'' ఎదురు ప్రశ్న వేశాను కొంచెం విసుగ్గా

''ఆ! మీరు యీ ప్రాంతాలకి వచ్చినప్పుడల్లా యిక్కడి పురాతన ఉద్గ్రంధాల కోసం మీరు చేస్తున్న ప్రయత్నం!'' అన్నాడు కొంచెం బాధగా

''ఎలా తెలుసు!''

''మీరు దైవ ప్రార్ధనానంతరం — అందరిలా— భోగభాగ్యాలు కావాలి — సంపదా అధికారం కావాలి — ఆలుబిడ్డలు కావాలని ప్రార్థించటంలేదు — మీరు నమాజు పూర్తిచేసిన తరువాత దేవుడికి మీరు విన్నవించుకుంటూన్న మాటలు విన్నాను'' ఆ వృద్ధుడు చెప్పకు వెళుతున్నట్టున్నాడు అప్పుడే నాకు గుర్తొచ్చింది ఈ వృద్ధుడే, తను నమాజు చేయటానికి మసీదుకి వెళ్లినప్పుడల్లా, అందరిలా, కాకుండా యితనో ప్రత్యేకమైన వ్యక్తిగా కనపడ్డాడు నమాజులో కూర్చోవటం — విల్చోవటం — వంగటం — లాంటివి ఏం లేకుండా నమాజులో ఇతను కూర్చోనే చేస్తున్నాడు నేను యితన్ని చాలాసార్లు చూశాను అయినా ఆ విషయం నాలాగే ఎవ్వరూ పట్టించుకున్నట్లు కనిపించలేదు

అందుకే ఎవరో చెప్పారు ఇతను పిచ్చివాడని ఇతను ఉందరిలా ఎందుకు ప్రార్ధన చేయడో యిప్పుడు అర్ధమైంది

''మీరు ప్రపంచ పర్యటనలు చేస్తూ — సర్వమానవ సమానత్వం బోధిస్తున్న తహో తత్వవేత్తలని నాకు తెలుసు బాబూ! కానీ, మీరు ఇంకా ఏం కోరి ఆ గ్రంథాన్ని కోరుతున్నారో అనూహ్యం'' అన్నాడు వృద్ధుడు

''ఏ గ్రంధం ?'' అర్ధంకాక అనుమానంగా అడిగాను

''నూర్ — అదే — వెలుగు''

''నూర్ — నూర్! యీ గ్రంథాన్ని గురించి మీరు విన్నారా ? ఇది మా నాన్నగారు, ఆయన లవపానదశలో కూడా ఈ గ్రంధం లభ్యమైతే ప్రయత్నించి సంపాదించమన్న గ్రంధం ఇది అన్ని మతాలూ నిరసించి నిషేధించిన గ్రంథం అటువంటి గ్రంథాన్ని గురించి మీకు తెలుసా ?'' నమ్మలేనట్టు అరచాను

ఇంతలో ఇతన్ని గురించి నేను తెలుసుకున్న విషయం — 'ఇతను పిచ్చివాడు!' గుర్తొచ్చింది

''నువ్వు ఇన్నాళ్లుగా వెతుకుతున్నదీ — అహర్నిశలు తపించిపోతున్నది — సర్వమానవ సమానత్వం బోధించటానికి సహకరించేదీ అని నువ్వనుకుంటున్న గ్రంథం నీకు కావాలా బాబూ!'' అడిగాడు నా ముఖకవళికల్ని నిశితంగా పరిశీలిస్తున్న ఆ వృద్ధుడు

''వహాదూదీ తన జీవితమంతా ధారపోసి, అనేక దేశాలు తిరిగి — అనేక భాషలు అధ్యయనంచేసి — అతి పురాతన సంస్కృత, అరబిక్, పారసీక భాషా మత గ్రంథాలతో పాటు గ్రీక్, లాటిన్ భాషల్లో వున్న అన్ని ప్రాచీన మత గ్రంథాలు కాచి వడపోసి— మతం పేరిట మనిషి సాగిస్తున్న దారుణ కృత్యాలను నిరసిస్తూ, స్వార్ధంతో మానవుల మధ్య మతం పేరుతో కులం పేరుతో నైసర్గిక భేదాల రూపంలో ఏర్పడ్డ హెచ్చుతగ్గులని రూపుమాపాలని — సర్వమానవ సమానత్వం రావాలని — విశ్వకళ్యాణం జరగాలని కలలుకని సృష్టించిన మహోద్గ్రంథం — ఆ 'నూర్'! అది లభించటం — అది చదివి తరించి మానవాళికి మార్గదర్శకం కావటంకంటే ఏ

విలువెలు

మహమ్మద్ నఫీజుద్దీన్



నిష్సైనా కోరుకునేది ఏముంటుంది ?'' ఏదో ాసకంలో ఉన్నాదిగా ఓ చిన్న ఉపన్యాసం యిచ్చి ్తున్నాను

''ఈ గ్రంధం నేను నీకివ్వగలను కానీ అసలు ుయం చెప్పు ''

ఇంకా ఏదో అడగబోతున్నట్టున్నాడు నేను ర్యంగా అడిగాను మధ్యలోనే ! ''ఈ గ్రంధం నగ్గరుందా ! ఇది నీకెలా లభ్యమయ్యింది ? సర్వ ానవ సమానత్వాన్ని, మానవతా వాదాన్ని — యవాదాన్ని నిరసించిన మూఢాచార పరాయణుల త సజీవ సమాధి చేయబడిన మౌల్వీ మౌదూదీ— యన కుటుంబం — ఆయనతోపాటే కాలి గాడిద అయిన ఆయన గ్రంధ ప్రతులు మీకెలా భ్యమయ్యాయి ?''

ఏదో నేర పరిశోధన చేస్తున్న అధికారిలా శ్నించాను

ఆ వృద్ధుడు ఓ నవ్వు నవ్వాడు అప్పుడు ర్తుకొచ్చింది అతను పిచ్చివాడని

''మీరు కోరే ఆ ఉద్గ్రంధం — కాలగర్భంలో సిపోయింది దానితోపాటే దాని సృష్టికర్త — తని కుటుంబం — యిప్పుడు మళ్లీ ఆ గ్రంధం కవేళ మీకు లభ్యమయినా లాభమేమిటి ? మీరు ృద్దుడూ చూడండి—చదవండి అయిన ఆ గ్రంధం ద మీ కెందుకింత మమకారం, నమ్మకమో ర్థంకావటంలేదు '' అన్నాడు వృద్ధుడు

''మానవాళికి వెలుగు చూపాలనుకున్న మహా త్వవేత్త మూఢ ప్రజల ఛాందస ప్రవృత్తికి లిపశువయ్యాడు వెలుగును కొందరు మూర్ఖులు ాడలేకపోయినా — దాని కాంతి ప్రసారాన్ని క్షణి ంగా కొద్దికాలం ఆపినా, దాని సృష్టికర్తను శ్వితంగా సజీవదహనం చేసినా — ఆ గ్రంధ ాశస్త్యం తగ్గుతుందనుకోవటం అవివేకం మా న్నగారు ప్రపంచ విఖ్యాత తాత్వికవేత్త మౌల్వీ క్ — మౌల్వీ మౌదూదీగారి ప్రియశిష్యుడు యన మౌదూదీగారికి ఆ గ్రంధ రచనలో ఎంతో ాయ సహకారాలు అందించారట కానీ విధి ్కించింది మౌదూదీ ఏ ప్రజలకోసం తన వితం సర్వస్వాన్ని ధారపోశారో — ఏ ప్రజలకు రైన మార్గం చూపాలని జీవితాంతం తపించారో— ప్రజలే ఆయన గ్రంధాలను ప్రభుత్వంచేత షేధించారు - అవి చదివినవారిని, విన్నవారిని లివేశారు చివరికి మౌల్వీ మౌదూదీని, యన కుటుంబాన్ని సజీవ సమాధి చేశారు ృండి మీరంటున్న గ్రంధం 'నూర్' నిజంగా దగ్గరుందా ?'' అడిగాను ఆవేదనగా

''ఉంది — అది ఇంతవరకు నా కొక్కడికే లుసు — రా బాబూ !'' అంటూ ముందుకు డిచాడు మంత్రముగ్ధుడిలా నేను అతనివెంట డిచాను

దారిలో ఓ దేవాలయం—మరికొంత దూరంలో రో చర్చీ కనిపించాయి వృద్ధుడు ఎందుకో రెండు చోట్లా కాసేపు ఆగాడు ఎందుకలా ాగాడో అడుగుదామని అనుకుంటుండగానే — ఏదో కటి అలుముకొని ఉన్న సందులు గొందులు గజ ాతగాడులా దాటుతూ ముందుకు కదలుతున్నాడు అంత వృద్ధుడికి ఆ వోపిక — ఆ పట్టుదల ఎలా వచ్చాయో నాకు అనూహ్యంగా ఉంది

దారిలో అడిగాను ఉండబట్టలేక ''ఏమయ్యా నీకు మౌదూదీ తెలుసా !'' అని ఆ మాటలకు బిగ్గరగా నవ్వాడు

''ప్రపంచమంతా అతన్ని మరచిపోయింది — అతను ఎప్పుడో సజీవ సమాధి అయ్యాడు — అతన్ని గురించి నన్ను ఏం అడక్కు — నిజం చెప్పాలంటే నువ్వు చెప్పే ఉద్గ్రంధం అంటేనే నాకు అసహ్యం అది ఎవరైనా అడిగితే యిద్దామని యిన్నాళ్ళుగా ఎదురు చూస్తున్నా ఇంతవరకు దాన్ని అడిగినవారు లేరు ప్రజలంతా నిరసించే గ్రంధం నా దగ్గరుం దంటే నన్నూ బ్రతకనివ్వరు నీకు ముందే చెబు తున్నా యీ గ్రంధం నా దగ్గరున్నట్టూ ఎవరికీ చెప్పక తరువాత చింతించి ప్రయోజనం లేదు '' అన్నాడు ఓ యింటి ముందు ఆగుతూ

అది యిల్లు అనేకంటే ఓ శిధిలావస్తలో ఉన్న ఓ పెద్ద పాత నాలుగు చక్రాల గుర్రపు బండీ చక్రాలు లేవు — కేవలం యిరుసు ఆధారంగా నేల మీద పడి ఉంది పై కప్పు లేకపోయినా ఏదో పెద్ద ఓ పాతరేకు దానిమీద యింకా వేళ్ళాడుతూనే ఉంది బండిలో కూర్చునే భాగం చుట్టూ ఓ పాత తడిక— లోపలికి వెళ్లటానికి ఓ పెద్ద కన్నం అదే ఆ యింటి సింహద్వారంలా ఉంది దానికి ఓ పాత పట్టా అడ్డం కట్టి ఉంది

వృద్ధుడు ఆ తెరలాంటి పట్టాను తొలగిస్తూ ఏదో పరకాయ ప్రవేశం చేసే వ్యక్తిలా నా వైపు చూశాడు — నన్నూ తనతో రమ్మనమని

లోపల మిణుకు మిణుకు మంటూ ఓ చిన్న ప్రమిద తనచుట్టూ ఉన్న చీకటితో వ్యర్ధపోరాటం సాగిస్తున్నది

వృద్ధుడు ఎక్కడో మూల ఉన్న పెట్టె తీసిన శబ్దం అయ్యింది ఏదో పాత గుడ్డల దొంతరలో చుట్టేసి ఓ గుండ్రటి చిన్న మూట తెచ్చి నా చేతుల్లో ఉంచి ''ఇదిగో యిదే బాబూ — ఇందు లోనే ఉంది — మీరు యిన్నాళ్ళుగా ఎదురు చూస్తూ వెతుకుతున్న మీ ఉద్గ్రంధం'' — అంటూ ఆ చిన్న మూటకున్న పొరలు తొలగించసాగాడు

లోపల ఏవో కాగితాలు బాగా జీర్ణావస్థలో ఉన్నట్టున్నయ్

''ఇదేనా బాబూ నువ్వు కావాలన్న గ్రంధం'' అంటూ దీపపు ప్రమిద ఆ కాగితాలకు దగ్గరగా తెచ్చాడ

అప్రయత్నంగా నా చేతులు పచ్చటి ఆ కాగితాలను స్పృశించినయ్ — ఆ కాగితాలమీద అక్ష రాలు ముత్యాలు మూటగట్టినట్టు మెరుస్తున్నయ్

మొదటి ప్రకరణ శీర్షిక ఆతురతగా చదివాను మతాలు అడ్డుగోడలు — మతం మానవత — మానవుడులోని కరుడుగట్టిన స్వార్ధమే అతనిలోని మానవతా వినాశనానికి నాంది ఇంకా ఎంతో చదవాలని — అప్పడే అదంతా చదవాలని — ఆ గ్రంథాన్ని నా హస్తగతం చేసుకోవాలని తపన ప్రారంభమయ్యింది పేజీలు తిప్పాను అన్నీ సరైన క్రమంలోనే వున్నయ్ సందేహంలేదు ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త, అందరి మెప్పులు పొందిన మా నాన్నగారు తను ఆరాధించే మహాగ్రంధం ఇన్నాళ్లకు లభించింది ఆయన చివరి శ్వాస పీల్చేవరకు — ఆయన్ను మించిన ప్రతిభ కనబరచి తండ్రిని మించిన తనయుణ్ణిగా ప్రపంచమంతా నన్నూ మహా తత్వవేత్తగా వేనోళ్ల పొగడుతున్నా — మా నాన్న నాకు ఇచ్చిన అంతిమ సందేశం 'ఈ నూర్ అన్న గ్రంధం లభిస్తుందేమో' ప్రయత్నించమని అది యిన్నాళ్లకు నెరవేరింది

ఈ గ్రంధాన్ని ఎలాగైనా హస్తగతం చేసుకొని పేరు మార్చి ఇది నేను వ్రాసిన గ్రంధంగా ప్రచారం చేసుకున్నా ఎవరూ అనుమానించరు దీన్ని ప్రపంచ భాషల్లోకి అనువదింపజేసి రచయితగా ఆ హక్కులు అమ్ముకున్నా కోట్లు సంపాదించ

'రమ్మీ'! ••••• — "సస్యశ్రీ"

మూడుమాట్లు కత్తిరేసి పంచుకున్నా
ముప్పైమాట్లు సీట్లు ఫిరాయించుకున్నా,
దిక్కుమాల్న పేక
ఒక్కనాడూ ముక్క కట్టదు,
ఎక్కిరాదు చెయ్యి —
ఒక్క జీలూ కాలికిట్టదు

పంచిన పదమూడు కార్డ్లూ
పట్టుకు చూస్తే
పట్టుమని ఓ పుంజీడేనా
పనికొచ్చే ముక్కలుండవ్

ఒక్క ''నేచురలూ'' లేదూ,
డిక్కు చచ్చినా కాదూ,
పారేదాం పోనీ అంటే
ప్రాణం ఒప్పదు - పాడు !
వెక్కిరిస్తూ ఎదురౌతాయో
వెధవ పిల్లలు మూడు !!

అటు చూస్తే డీ సీ
ఇటు చూస్తే ఏ సీ,
ఆడమంటుంది ఆశ,
పారిమంటుంది పర్సు,
ఆఖరికి ఆడేస్తాను
అటూ యిటూ చూసి

అర్ధ శతాబ్దం నుండీ యీరమ్మీ
ఆడుతూనే ఉన్నాను,
అనుదినం అందులో చిత్తుగా
ఓడుతూనే ఉన్నాను —
అయినా ఎప్పుడో అప్పుడు
'జాక్‌పాట్' కొట్టకపోను,
అందుకే యింకో రౌండ్
'స్టేక్' పెంచి ఆడుతునాను !!!

జయప్రదకు అక్కినేని ఆశీస్సు

అగ్రశ్రేణి దర్శకుల యోగ్యతాపత్రాన్ని పొందిన కుమారి జయప్రదను 'దేవుడే దిగివస్తే' శత దినోత్సవ సందర్భంలో అక్కినేని ఆశీర్వదించారు భావి కాలంలో జయప్రద ప్రథమశ్రేణి నటిగా విరాజిల్లే అవకాశాలున్నాయన్నారు నటసామ్రాట్ అక్కినేని దీవెన అందుకున్న ప్రతి ఒక్కరూ ప్రగతి సాధించారని చెప్పడం అత్యుక్తి కాదు అక్కినేనిగారు పలికిన పలుకులనే జయప్రద భవిష్యత్తులో రాజ్యమేలుతుందని చెప్పడానికి ఆవిడ ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలే ఋజువు

ప్రేమమందిరంలో విజయలలిత చంద్రమోహన్

★ సినిమా విశేషాలు ★

అక్కినేనికి క్షేత్రయ్య కలిసివచ్చాయి

నటసామ్రాట్ నాగేశ్వరరావు క్షేత్రయ్యగా అద్వితీయంగా నటించారు నవరసభరితమయిన క్షేత్రయ్య పాత్రకు అక్కినేని పూర్తి న్యాయం చేశారు

శృంగారం హాస్యం సాత్వికం యొక్క ప్రతిరూపం క్షేత్రయ్య అయితే క్షేత్రయ్యకు తమ సరయిన రూపం అని నాగేశ్వరరావు నిరూపించారు

అక్కినేని నటనా జీవితంలో క్షేత్రయ్య పాత్ర కలికితురాయి కాగలదు

'క్షేత్రయ్య'తో బాటు మంజుల, ప్రభ జయసుధ అంజలీదేవి కృష్ణకుమారి, రాజబాబు కాంతారావు, రావుగోపాలరావు, ధూళిపాళ పాత్రోచితంగా నటించారు

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ వారి యీ భారీ వర్ణ చిత్రం నభూతో నభవిష్యతి కాగలదు ఆదినారాయణరావుగారి సంగీతం విజయవిహారం చేసిన ఈ చిత్రానికి పి ఎస్ రావ్ గణనీయమైన కృషి చేశారు

తారకరామ సంస్థకు 'క్షేత్రయ్య' ధనంతో బాటు పేరు, ప్రతిష్ఠలను తెచ్చిపెట్టగలదు

ప్రభకు గ్లామర్ లేదా ?

ఎందుకు లేదు. ఇప్పుడున్న గ్లామర్ తారలకు ఏమాత్రం తీసిపోని అందచందాలు ప్రభకు వున్నాయి.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌లో స్టిల్స్ చూశాను. "జీన్స్" డ్రస్‌లో ప్రభ ఎంతో అందంగా అగుపించింది. మిగతా కాస్ట్యూమ్స్‌లో కూడా ప్రభ సరికొత్త అందాన్ని సంతరించుకున్న విధాన్ని చూశాను.

నటిగా వ్రాయాలంటె ... ఇప్పుడున్న యంగ్ బాచ్‌లో డైలాగు, టైమింగ్, మాడ్యులేషన్ సరిగ్గా ప్రదర్శించగల కౌశలం ప్రభకు వున్నది.

ప్రస్తుతం ప్రభ నటిస్తున్న చిత్రాలు ఆమె భవిష్యత్తును బంగారుమయం చెయ్యగలవు. "పెద్దన్నయ్య, క్షేత్రయ్య, మహాత్ముడు, బంగారు బాట, పద్మజా మూవీస్, వింత ఇల్లు–సంతగోల, కొల్లేటి కాపురం" చిత్రాల్లో ప్రభ వైవిధ్యం వున్న పాత్రలను పోషించడంవల్ల, రాబోయే రోజులు బలేగా వుంటాయి.



విలువలు

వచ్చు ఈ పిచ్చివాడికి ఏ తృణమో పణమో ముట్టజెప్పి ఈ గ్రంథాన్ని సంపాదించాలి అనుకొని పుస్తకంలో కాగితాలు తిరగేస్తూ 'ఏంతివ్వమంటావు ?' అడిగాను, పిచ్చివాడు ఎంత అడుగుతాడోనని ఒక ప్రక్క భయపడుతూనే

అంతే! ' అన్నాడు పిచ్చి చూపులు చూస్తూ వృద్ధుడు

అదే — యీ పుస్తకం ధర ! అన్నాను కాస్త వివరించి చెబుతూ

ఈ పుస్తకానికి ధరా !

ఈసారి ఆశ్చర్యపట్టం నా వంతయింది నిర్భయంగా అడుగు — పాపం ఎన్నాళ్ళు దాన్ని కష్టపడి దాచావో — నీ ఋణం నా కెందుకు — చెప్పు ఎంతివ్వమంటావో అన్నాను కాస్త డబ్బు ఆశ పెడుతూ

వృద్ధుడు నిర్లిప్తంగా నవ్వాడు

విశ్వమానవ కళ్యాణానికి ఉపకరించే ఉద్గ్రంథానికి కూడా ఓ ధరా ! — మనిషి — మనిషిలో మానవతా యింకా ఎదగలేదు ఎదుగుతాయేమోనని యిన్నాళ్ళుగా ఎదురు చూశాను — ప్రపంచమంతా అపార్థం చేసుకున్నా — కనీసం నా నూరేళ్ళ జీవిత కాలంలో యీ ఉద్గ్రంథాన్ని అర్థమయ్యేట్టు చేసి, మానవాళికి మార్గదర్శకమయ్యే మహా పర్వదినం తెచ్చే ఏ మహావ్యక్తో దీనికోసం రాకపోడని కలలు కన్నాను — కానీ — మనిషి ఎదగలేదు — అతని స్వార్థం అతన్ని విడిచిపోలేదు — నేను ఎదురుచూచిన ఆ పర్వదినం యింకా ఎన్నటికీ రాదు ! ఏదో పిచ్చి పిచ్చిగా వాగుతున్నాడు వృద్ధుడు

నేను ఆ కాగితాల దొంతరను పదిలపెట్టుకొని జేబులోంచి పర్సు తీసి అతని చేతిలో అందులో వున్న డబ్బంతా పెట్టాను అది ఎంతో నేను లెక్కపెట్టలేదు పిచ్చివాడు ఆ డబ్బును తీసుకోడేమోనని సంశయించాను నేను అనుకోనివిధంగా పదులనోట్లు దోసిలిపట్టి తీసుకొని కళ్ళు పెద్దవి చేసి చూశాడు క్షణంలో అతని ముఖకవళికలు మారాయి నవ్వు ముఖంలో క్షణంలో రంగులుమారి పిచ్చిగా ఏడ్వటం ప్రారంభించాడు

చూశావా మౌఢ్యాధీ ! నీ సదాశయాన్ని — నువ్వు ఈ కాగితాలమీద పెట్టావా — ఇదిగో నీ కాగితాలను వీళ్ళు ఈ కాగితాలరూపంలో విలువ కట్టారు చూడు ! చూస్తున్నావా ? యిదే మానవత్వం — ఇదే నువ్వు కలలుకన్న మానవత్వం ! హాహా ! అంటూ అంటూ ఆ నోట్లను ప్రమిదకు అంటించాడు అవి క్షణంలో భగ్గున మండటం ప్రారంభించాయి అవి అక్కడ అప్పటికే పడివున్న పాతగుడ్డలకు అంటుకోవటంతో మంట మరో క్షణంలో ఓ చిన్న చితిగా మారింది ఇక నేను అక్కడ వుండటం క్షేమంకాదని వెనక్కు తిరిగాను వెళదామని ! తృటిలో నా చేతిలోని కాగితాల దొంతరను లాక్కొని వాటిని చితిలా మండుతున్న మంటల్లోకి విసిరాడు ఆ పిచ్చివాడు

"ఆ ! ఆ ! మూర్ఖుడా ఏమిటిది !" అంటూ వాటిని మంటలోంచి బయటికి లాగటానికి వ్యర్థప్రయత్నం చేసి — ఆ నిప్పసెగకు భయపడి బాధగా ఏమీ చేయలేని నా అసహాయ దశకు నన్ను నేనే నిందించుకోవటం ప్రారంభించాను

సృష్టికర్తకే అయకారుడుగా మారే హక్కు వుంది ! అంటూ బిగ్గరగా నవ్వటం సాగించాడు ఆ పిచ్చివాడు ●



'మాంగల్యానికి మరో ముడి'లో జయప్రద, దేవదాస్

జయచిత్రకు జయం!

చేకూర్చే చక్కటి చిత్రాలను దాసరివారు "యవ్వనం కాటేసింది; ముద్దబంతిపువ్వు" ద్వారా నిరూపించబోతున్నారు.

శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి "యవ్వనం కాటేసింది" చిత్రంలోని జయచిత్ర పాత్రకు, అరుణ ఆర్ట్స్ వారి "ముద్దబంతిపువ్వు" చిత్రంలోని పాత్రకు ఎంతో వైవిధ్యం వున్నదని, రెండు పాత్రలకు జయచిత్ర పరిపూర్ణ న్యాయం చేస్తున్నదని, గడుసరి చెప్పారు.

విజయబాపినీడుగారి నిర్వహణలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మిస్తున్న "యవ్వనం కాటేసింది" చిత్రం జనవరి చివరన లక్ష్మి ఫిలింస్ విడుదల చెయ్యగలదని, దర్శకుడు దాసరి చెప్పారు. (కృష్ణంరాజు, రావుగోపాలరావు మురళీమోహన్, పద్మిని, మాడా మరియు గెస్టులుగా గుమ్మడి, జానకి.)

ఏడవ చిత్ర నాయిక!

"సోగ్గాడు" చిత్ర నాయిక జయచిత్రను ఆరు చిత్రాల నాయికగా పాఠకులకు పరిచయం చేశాను.

గత వారం ఆమెను "ముద్దబంతిపువ్వు" సెట్లో కలిసినప్పుడు, తనకు ఏడవ చిత్రం వచ్చినట్లు చెప్పింది.

విజయ వినాయక పిక్చర్స్!

అనెడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ ఎడిటర్ సత్యం డైరెక్షన్‌లో తలపెట్టిన చిత్రంలో జయచిత్రకు నాయిక వేషం ఇచ్చినట్లు ఆమే చెప్పింది.

ప్రస్తుతం వున్న జయత్రయంలో "చిత్ర"కు ఎక్కువ పాపులారిటీ రావొచ్చు.

"సోగ్గాడు' చిత్రంలో జయచిత్ర చేసిన నృత్యాలను ప్రేక్షకులు మెచ్చుకొంటున్నారు.

అభిమన్యు బుర్ర కథ

డాక్టర్. నారాయణరెడ్డి విరచితమయిన "అభిమన్యు బుర్రకథ" దృశ్యం "మనుషులంతా ఒక్కటే" చిత్రానికి యస్సెట్‌గా వుండగలదు అన్నారు, గడుసరి దాసరి.

వీర, కరుణ, సాత్విక రసభూయిష్ఠమయిన "అభిమన్యు బుర్రకథ" బెనర్జీ పాడుతూ, అభినయించిన ఘట్టం గుండెల్ని జలదరింపచేస్తుంది.

ఎన్టీ ఆర్ సుపర్బ్

"మనుషులంతా ఒక్కటే" చిత్రంలో తండ్రిగా, కుమారుడుగా ఎన్టీ ఆర్ సుపర్బ్‌గా నటించిన నిజాన్ని, గడుసరి ప్రశంసించారు. ఈ చిత్రంలో జమున,మంజుల, సత్యనారాయణ, నాగేష్, రమాప్రభ, అల్లు రామలింగయ్య, ధూళిపాళ ముఖ్యపాత్రలను పోషించారు. ఈ చిత్రం ఫిబ్రవరి ఇరవైన విడుదలవుతుంది. నటరత్న—దాసరి కలిసిన తొలిచిత్రం, నిర్మాతలు దుడ్డు వెంకటేశ్వరరావు—మహేష్‌గార్లకు అపరిమిత ఆనందాన్ని ఆర్జించిపెట్టగలదు. ఆర్ట్ డైరెక్టర్ రాజేంద్రకుమార్ సమర్పకుడు: శ్రీఫిలింస్ రిలీజ్.

కొత్తవాళ్లు కావాలి

అన్నారు, దేవీ ఎంటర్ ప్రైజస్ అధినేత, ఎ. కె. వి. ప్రసాద్.

హిందీ చిత్రం "జంగిల్ మే మంగల్" ఆధారంగా తెలుగులో వర్ణ చిత్రాన్ని, సి. ఎస్. రావ్‌గారి దర్శకత్వంలో నిర్మించబోతున్నట్లు, నాలుగు వారాల క్రితం వ్రాశాను.

సత్యనారాయణ ప్రధాన పాత్రను పోషిస్తున్న దేవీ ఎంటర్ ప్రైజస్‌వారి చిత్రంలో కొత్తవాళ్లు (యువతీ యువకులు) కావాలని, నాటకానుభవం వున్న ఇరవై ఏళ్ల వయస్కులు, బస్ట్ సైజ ఫోటోలను 50—ఎ, పుస్మాన్‌రోడ్డుకు పంపాలని నిర్మాత ప్రసాద్ తెలిపారు.

సి. ఎస్. రావ్‌గార్కి దర్శకత్వంలో రూపులు దిద్దుకునే యీ చిత్రానికి భమిడిపాటి రచన్ను, చక్రవర్తి సంగీతాన్ని, జి. కె. రాము ఛాయను, కృష్ణారావు కళను నిర్వహిస్తున్నారు.

అయిదుగురు అమ్మాయిలు కావాలి

లావణ్య పిక్చర్స్ "మే"లో ప్రారంభించనున్న కొత్త చిత్రంలో నటించడానికి అయిదుగురమ్మాయిలు కావాలి అని పత్రికా ముఖంగా తెల్పుతున్నారు, నిర్మాత మహేష్.

ఈయన నిర్మిస్తున్న "ముగ్గురు మూర్ఖులు" చిత్రం పూర్తయ్యే ఘట్టంలో పడింది. ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించే మూర్ఖులుగా నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు నటిస్తున్నారు. హేమాంబరధరరావు దర్శకుడు.

నవ్వించే కథలో కరుణరసంపాలు కూడా వుండడం, యీ చిత్రంలోని విశేషం.

కరుణరస పోషణకు గుమ్మడి, దేవిక, రోజారమణి వున్నారు. దృశ్యకావ్య నిర్వహణకు ప్రభాకరరెడ్డి వున్నాడు.

ఏటా రెండు చిత్రాలు

ఏటా రెండు చిత్రాలను నిర్మించాలన్న తలంపు లావణ్య పిక్చర్స్ అధినేతకు వున్నది. త్వరలో ఒక కలర్ చిత్రాన్ని అగ్ర నాయకునితో తీస్తారు.



'ముగ్గురు మూర్ఖులు'లో రోజారమణి

ANNOUN[cut off]

The Bonnie B[cut off]



for all who gurg[cut off]

Gollywumps and ziggledi-dee ! A club for babies ? Yes, mothers, there's much more to The Bonnie Baby 'Club' than mere baby talk Specially created for sweet lovable babies, The Bonnie Baby 'Club' offers treats and goodies for your li'l one. Absolutely free ! With no strings attached !

ELIGIBILITY FOR MEMBERSHIP If you're expecting a baby in the next three months, or if your new one is not more than four weeks old, make him a member of The Bonnie Baby 'Club' sponsored by Glaxo. Don't you think that's something a baby would gurgle about ?

FIRST BATCH OF APPLICATIONS WILL BE OPEN TILL MARCH 31, 1976

FREE!

ON BECOMING A MEMBER, YOU GET THE FOLLOWING:

* **A booklet on baby care** to help you prepare for his arrival, and to look after him in the best possible way—as only a mother can.
* **A booklet on baby names** a wide choice of names, both modern and traditional.
* **A baby diary**, to keep on record, baby's progress from his very first day onwards.





Interpub/GL/3/75

FREE

As soon as baby is born.
A tin of Glaxo Sunshine or Ostermilk (500 gms) — so baby can be bubblier, bouncier, livelier !



FREE *When baby is three months old.*

* *A tin of Farex the ideal weaning food—for health and growth.*
* *A packet of Glaxose – D (100 gms.) the delicious energy-giver, for zest and zip !*



FREE

Baby Care Advice
Glaxo, specialis[cut off] care, will be ha[cut off] you on the gen[cut off] and care of you[cut off]

FREE GIFTS MUST BE CO[cut off]
Nagpur and Indore ● NOR[cut off]
Patna and Gauhati ● SOU[cut off]
Ernakulam, Trivandrum, K[cut off]



****** తారల తోరణం ******
స్టూడియో ప్రారంభానికి వచ్చిన కొందరు తారలు మంజుల, ప్రభ, జయసుధ, రాజసులోచన, వాణిశ్రీ, సూర్యకాంతం ******

జయసుధ సుపర్బ్

శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్ నిర్మించిన "జ్యోతి" చిత్రం, నాయికగా నటించిన జయసుధకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిపెడుతుంది.

నవరస భరితమయిన 'జ్యోతి' పాత్రను "నభూతో నభవిష్యతి"గా జయసుధ పోషించింది.

జయసుధ ఎలా చేసింది అని 'జ్యోతి' చిత్రం చూచిన విమర్శకులను అడిగాడు. "షి యీజ్ సింప్లీ సుపర్బ్" అన్నారు.

క్రాంతికుమార్ నిర్మించిన "జ్యోతి" చిత్రానికి చక్రవర్తి సంగీతం, సత్యానంద్ సంభాషణం, విన్సెంట్ ఛాయాగ్రహణం పెద్దగా సహకరించాయి.

గుమ్మడి, మురళీమోహన్ పాత్రల్లో భిన్నత్వం కనిపిస్తుంది. ముఖ్య పాత్రలను సత్యనారాయణ, రావుగోపాలరావు, గిరిబాబు, కృష్ణకుమారి, శుభ, జయలక్ష్మి పోషించారు.



శోభన్ సుధల హనీమూన్

'హీ—మాన్'తో గ్లామర్ 'క్వీన్' పది రోజులు హనీమూన్ ఎన్‌జాయ్‌చేసివచ్చింది. ఎక్కడోతెలుసా?

ప్రకృతి రమణీయతకు ఆలవాలమైన అరకులోయ, విశాఖపట్నం మున్నగు ప్రదేశాల్లో.

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి "మంచిమారాజు" వర్ణ చిత్రం షూటింగు జనవరి యిరవై రెండు నుంచి, ఫిబ్రవరి రెండు వరకు జరగడంతో, పదకొండు రీళ్లు పూర్తయింది. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

చిత్రంలోని మూడు పాటల చిత్రీకరణ అరకులోయ సమీపాన జరిగింది. శోభన్... జయసుధలు పాల్గొన్నారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను సత్యనారాయణ, రాజబాబు, మురళీ మోహన్, రావు గోపాలరావు, జయప్రద, పండరీబాయి పోషిస్తున్నారు. లక్ష్మి ఫిలింస్ విడుదల.

పెళ్లాడే బొమ్మ

ఊర్వశి మూవీస్ నిర్మిస్తున్న "పెళ్లాడే బొమ్మ" చిత్రం దాదాపు పూర్తయింది. జి. ఆనంద మోహన్ సమర్పించు ఈ చిత్రానికి ప్రభాకరరెడ్డి, వెంకట్రామయ్యచౌదరి నిర్మాతలు.

"పెళ్లాడే బొమ్మ" చిత్ర నాయిక భారతిని ముగ్గురు ఆశించారు. ఆమె ప్రేమించినది విష్ణు వర్ధన్‌ అయితే, ఆమెను రంగనాథ్, గిరిబాబు ఆశించారు. ఆమె ఎవ్వరికీ దక్కకుండా దైవ సాన్నిధ్యం చేరుకుందిగాబట్టే "పెళ్లాడే బొమ్మ" కాగలిగింది.

ఈ చిత్రంలో ఆనందమోహన్, గోకిన రామారావు, రాజశ్రీ ముఖ్య పాత్రలను పోషించ, పద్మనాభం, నాగభూషణం, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి ప్రాముఖ్యత వున్న పాత్రల్లో అగు పిస్తారు.

కథలో కొత్తదనం వున్న యీ చిత్రానికి సత్యం సంగీతాన్ని, కన్నప్ప ఛాయను, దేవేంద్ర రచన్ను నిర్వహించారు. దర్శకుడు చక్రవర్తికి కీర్తిని తేగలదీ చిత్రం.

జయభేరి ఆర్ట్ పిక్చర్స్ !

1976 లో వెలసిన నూతన చిత్ర నిర్మాణ సంస్థ జయభేరి ఆర్ట్ పిక్చర్స్. ఈ సంస్థకు మాగంటి వెంకటేశ్వరరావు, అన్నెంగి నాగేశ్వరరావు అధినేతలు.

రెండు జంటలు !

పి. లక్ష్మీదీపక్ దర్శకత్వం నిర్వహిస్తున్న జయభేరి ఆర్ట్ పిక్చర్స్ వారి తొలి చిత్రంలో రెండు జంటల చుట్టూ కథ నడుస్తుంది అని, రచయిత గోపీ చెప్పారు. ఈ చిత్రానికి జె. వి. రాఘవులు సంగీతాన్ని, ప్రకాష్ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తారు.

మురళీ, జయప్రద, రోజా, గిరిబాబు

రెండు జంటలుగా మురళీమోహన్—జయప్రద, గిరిబాబు—రోజారమణి నటిస్తున్నారు. సహాయ పాత్రలను ప్రముఖ తారాగణం పోషించగల రని, కథకుడు ఈ చిత్ర నిర్మాణానికి అజ్ఞాతంగా బాధ్యత వహిస్తున్నవాడు అగు గిరిబాబు చెప్పాడు.

గిరిబాబు ధరిస్తున్న పాత్రలు

"జగమేమాయ" చిత్రంద్వారా వెండితెర విలన్‌గా పరిచయమయిన గిరిబాబు ఇప్పుడు దుష్ట పాత్రలతోబాటు మంచి పాత్రలనుకూడా పోషిస్తున్న విజాన్ని ప్రేక్షకులకు తెలుపుతున్నాము.

"మహాకవి క్షేత్రయ్య, మహాత్ముడు, సెక్రటరీ" చిత్రాలలో గిరిబాబు ధరిస్తున్న పాత్రలకు,

"నాపేరే భగవాన్, నేరం నాదికాదు... ... ఆకలిది" చిత్రాలలోని పాత్రలకు

"వధూవరులు, ఒకమ్మాయికథ, పెళ్లాడే బొమ్మ, రాము...సోము, జ్యోతి, నల్లరేగడ, పెళ్లి కాని తండ్రి, ఆస్తికోసం, దేవుడున్నాడు...జాగ్రత్త, ఇల్లు—వాకిలి, వింతయిల్లు—సంతగోల" చిత్రాల లోని పాత్రలకు వున్న వ్యత్యాసాన్ని ప్రేక్షకులు గ్రహించగలరు.

'పెద్దన్నయ్య'లో సంగీత, జగ్గయ్య





'మనుషులంతా ఒక్కటే'లో రామారావు



'ప్రేమ మందిరం'లో విజయలలిత, శ్రీధర్

★★★★★

రెడ్డిగారి రచనా రమణీయత

యుగళగీతాలు రాయడంలో అద్వితీయుడు అని ప్రశంసింపబడిన డాక్టర్. నారాయణరెడ్డిగారు యిప్పుడు అపూర్వమైన పాటలను సృష్టిస్తున్నారు.

గతఏడు చివరివేలంతా రెడ్డిగారు రాసిన లు యిరవై దాటుంటాయి. వాటిలో నే విన్నవి . అవి పాఠకులకు తెల్పుతున్నాను.

రాజేశ్వరీ చిత్రావారి "మహాత్ముడు" చిత్రానికి గాను రాసిన పాట.

"చందమామ వీణయపైన
తెలి వెన్నెల తీగలపైన
కరిగే కలలే స్వరాలుగా,
పాడనా"

2. అరుణా ఆర్ట్ పిక్చర్స్‌వారి "ముద్ద బంతిపువ్వు" చిత్రానికిగాను రచించిన పాట.

"వలచే ప్రతి మనిషికీ మరిచే
మనసుండాలి, అది

'కక్ష – శిక్ష'లో ఒక దృశ్యం



సినిమా

మరువలేని మనసైతే
మట్టి ముద్దగా మార్చాలి"

3. శ్రీ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైజెస్‌వారి "నా పేరే భగవాన్" చిత్రంలోని పాట.

"మన్నించుమో ప్రియా
మరుమల్లె నల్లగా వుంటే
చిరునవ్వు చేదుగా వుంటే
ఆ తప్పు నాది కాదంటే"

4. హేరంభ చిత్రమందిర్‌వారి "మాంగల్యానికి మరో ముడి" చిత్రం కోసం రాసిన పాట.

"ఈ తీగ పలికినా
నా గొంతు కలిపినా
ఉదయించే ఆ గీతం నీ కోసం"

5. ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి "తూర్పు – పడమర" చిత్రం కోసం రాసిన పాట.

"స్వరములు ఏడైనా రాగాలెన్నో
హృదయం ఒకటైనా భావాలెన్నో
అడుగులు రెండైనా నాట్యాలెన్నో
అక్షరాలు కొన్నైనా కావ్యాలెన్నో"

పై నుదహరించిన అయిదు పాటలను 'పంచ రత్నాలు'అని రాయడానికిగర్వపడుతున్నదీ విలేఖరికలం.

"పంచరత్నాలు" అనబడే పై అయిదు పాటలు పదేపదే పాడుకునే విధంగా ఆ చిత్ర సంగీత దర్శకులు ట్యూన్ చేశారు. 'మహాత్ముడు' చిత్రానికి చలపతిరావు, 'ముద్ద బంతి పువ్వు' చిత్రానికి రమేష్ నాయుడు, 'నాపేరే భగవాన్' చిత్రానికి చక్రవర్తి, "మాంగల్యానికి మరోముడి" చిత్రానికి మహదేవన్, "తూర్పు–పడమర" చిత్రానికి రమేష్ నాయుడు సంగీత దర్శకులు.

— శ్రీనివాస్ ●



'ఇద్దరూ ఇద్దరే'లో మంజుల →

"సోగ్గాడిది మావూరే" — శోభన్ బాబు

మావూరు ఈ కాలపు వూరు కాదు. ఆ కాలపు వూరు. తరాలు మారినా అంతరాలు మారని పాతకాలపు పల్లెటూరు. కరెంటు యింకా రాక పోయినా కరెంటుక్కూడా అందని వెలుగు మా **ఊరంతా కళకళలాడుతూంటుంది.**

ఆంధ్రప్రదేశ్‌లో ... కృష్ణాజిల్లాలో...విజయవాడ **తాలూకాలో** ... మైలవరం ఫిర్కాలో ఓ చిన్న గ్రామం మా ఊరు. 'చినసందిగం' దాని పేరు!

చుట్టూ వాగులూ, సస్యశ్యామలమైన పచ్చని పొలాలు. నడిబొడ్డున ఓ చిన్న రామాలయం, దాని చుట్టూ చిన్ని చిన్ని మరీ చిన్ని యిళ్ళు ... ఎన్నో తాటాకుల కుటీరాల మధ్య నాలుగైదు పెంకుటిళ్ళు ... యిదీ మా ఊరు ... అలాంటి పెంకుటింట్లో, ఓ సంక్రాంతి పర్వదినాన నా తల్లి నాకు జన్మ యిచ్చింది.

పల్లెలో పదహారు వసంతాలు

ఆ పచ్చని పొలాల మధ్య, ఆ వెచ్చని మనసుల మధ్య పదహారు వసంతాలు యిట్టే గడిచిపోయాయి. మధురాతి మధురమైన ఆ కాలం ఏనాటికీ మరువలేను. అది అమూల్యమైనది. రైతులు పొలాలకు వెళ్ళే ప్రాతఃకాలపు హడావిడీ ... రకరకాల వేషాలతో భక్తికోసం ప్రాకులాడే బిచ్చగాళ్ళు ... కులాంతరాలు కూడ మరచిపోయి బాబాయనో, మామా అనో, తాతా అనో వరసలు కలుపుకుంటూ కలుపుగోలుగా చక్కటిగా బ్రతికే ఆ అమాయకుల మధ్య నేను పదహారు సంవత్సరాలూ పొందిన అనుభూతి నాటికీ నేటికీ ఏనాటికీ మరపురానిది.

అట్లాంటి మా చిన్న గ్రామం "చినసందిగాము"లో కూడ ఓ 'సోగ్గాడు' వున్నాడు. అందరికీ ఆ సోగ్గాడంటే ఓ సరదా! అతనికి సరదాఅంటే మహాసరదా!! కిర్రుచెప్పు లేకుండా కాలు క్రిందబెట్టడు. నోట్లో భారెడు చుట్ట లేకుండా పెదవి కదపడు. బజారు దాటి బయటికెళ్ళాలంటె గుర్రం. అది సకిలించిందంటే ఊరు ఊరే మార్మ్రోగుతుంది. అంత బలం పెడతాడు దానికి. బట్ట నలగనివ్వడు. తల చెదగనివ్వడు. ఎవరినీ దేనికీ అర్థించడు. చేతిలో వేయడమేగాని చేయి చాచడం అతని కలవాటు లేదు. సంక్రాంతి వచ్చిందంటే మా సోగ్గాడి సరదాలకు అంతుండదు. కోడిపందాలు, ఎడ్లపందాలు, బుర్రకథలు ... పేకటా ... ఎన్నో ఎన్నెన్నో సంబరాలతో మా ఊరికే క్రొత్త కళ తీసుకొస్తాడు. పొందికైన అతని మొఖానికి కోటేరులాంటి ముక్కు కూడా పొదిగాడేమో ఆ భగవంతుడు, ఆ చుట్టుప్రక్కల గ్రామాలన్నింటికీ అతనే అందగాడు. ఊరూ వాడా అతనే సోగ్గాడు! కళకళలాడుతుంటాడేమో, ఎప్పుడూ ఓ పదిమంది ఆయనచుట్టూ వుండాల్సిందే. ఎక్కడుంటే అక్కడ నవ్వుల సెలయేరు గలగలా పారాల్సిందే. ముక్కు ఎంత సూటిగా వుంటుందో మాటకూడా అంత స్ట్రైటే! కుండ బద్దలు కొట్టినట్టే మాట తీరు. న్యాయం విషయానికి వస్తే దేముణ్ణీ దెయ్యాన్నీ యిద్దర్నీ ఒకేగాటికి కట్టేస్తాడు. సుప్రీంకోర్టు క్కూడా అందని తీర్పు చెబుతాడు. మాట **యా**సేగాని మనసు మహా తిన్ననైనది. ఎంతో తీయనైనది. అందరికీ అందుకే అతనంటే ఎంతో యిష్టం.

ఇంతా ఎందుకు చెబుతున్నానంటే ఆయన **నాకు** బాబాయ్ అవుతాడు. చిన్నప్పట్నించీ పిల్లలందరిలోకీ నన్నే ఆయన దగ్గరకు తీసుకొనేవాడు. నేనూ చిన్న సోగ్గాడిలాగా అందంగా ఆయనలాగే వుండేవాడినేమో నన్నసలు వదిలేవాడు కాదు. స్కూల్ లేనప్పుడల్లా ఆయన ప్రక్కనే కూర్చో బెట్టుకునేవాడు. అందుకే మా బాబాయ్ అంటే నాకెంతో బులుపు. ఆ పాత్రను ఎలాగైనా ప్రజల ముందుకు తీసుకురావాలని ఎంతో ఉబలాటం నాకు. అదొక తపనైంది. నాలుగైదు నాటకాలు వేశానుగాని అలాంటిపాత్రదొరుకలేదు. కోరిక కోరికగానే మిగిలింది.

వేషం కోసం తాపత్రయం



నాటకాల వయసు నెమ్మదిగా సినీమాల వయసైంది. రకరకాల వేషాలు వస్తున్నాయ్. సంవత్సరాలు గడిచిపోతున్నాయ్. సినీమాల్లోకి వచ్చి అప్పుడే పధ్నాలుగు సంవత్సరాలయింది. అయినా 'మా బాబాయ్ — అదే మా **ఊరి** 'సోగ్గాడి' వేషం యింకా దొరకలేదు. చిన్ననాటి కల తీరలేదు.

అలా లోలోపలే ఆ తపన రాజుకుంటున్న

జ్యాస్‌లూ, సూవ్‌లూ మధ్య నాయుడుగారు ఒక తమిళ రచయితను పరిచయం చేశారు. కరచాలనం కూడ పూర్తిగాకుండానే '**బాల**మురుగన్' గారు 'టైటిల్స్'తో సహా కథ చెప్పడం ప్రారంభించారు. మొదలెట్టడమే 'సోగ్గాడు' కథానాయకుడు పేరు అన్నారు. అదిరిపడ్డాను. తప్పొది**య్యా**... యీ సోగ్గాడు... మా చిన్నాన్న కాదుగదా... అనుకుంటూనే ఉన్నాను. చెప్పనే చెప్పారు. సోగ్గా**డిది** ఒక పల్లెటూరు అని! సంతోషం వెల్లువలై కట్టలు తెంచుకుంది. టైటిల్ సోగ్గాడు... అతని **దొ**క పల్లెటూరు!! అంతకంటే ఏం కావాలి. **ఆ పాత్ర** ఎలాంటిదైనా ఫరవాలేదు. కథ ఏ కథైనా ఫరవాలేదు. చిన్ననాటి కల, చిరకాల కోరిక తీరే మహత్తర అవకాశం! బాలమురుగన్‌గారు చెప్పుకుపోతూనే ఉన్నారు. కాని నేనూ నా మనసూ అక్కడ లేము. మా ఊరి సోగ్గాడు నా కళ్ళల్లో మెదుల్తున్నాడు. కవిగారు చెబుతూనే ఉన్నారు! ఆయన చెప్తున్నది నేను వింటున్నది కాదనీ, నేను వింటున్నది ఆయన చెబుతున్నది కాదనీ కవిగారికి అర్థమయ్యిందేమో వారి కంచు కంఠం జీరపోయింది. కొంతసేపటికి మాటకూడ పడిపోయింది. వారి కథ నాకు నచ్చలేదేమో వారి పాత్ర నా కిష్టం లేదేమో... మరి తద్వారా వారికి వచ్చే పది వేలో యిరవై వేలో పోతాయికదా అని నీరుకారిపోయారు కవిగారు. వారు చెబడం ఆగిపోయేసరికి నేను నా ఊహాలోకం నుంచి యీ లోకానికి వచ్చాను. "సార్... మీకు కథ నచ్చలేదా?"



ఓ ఉదయం ప్రముఖ నిర్మాత శ్రీ రామానాయుడు గారు ఫోన్ చేసి ఆ రాత్రి వారింటికి 'డిన్నర్'కి రమ్మని ఆహ్వానించారు. అరుదైన మిత్రులలో ఒకరైన నాయుడుగారు-పిలిచారు గాబట్టి పార్టీలకు వెళ్ళే అలవాటు లేకపోయినా వెళ్ళాను.

పెల్లుబికిన ఆనందం

కవిగారు నసిగారు మూగవోయిన వీణలాగా. ఆ కాస్సేపటిలో నేను విహరించిన ఊహాలోకాలన్నీ

వర్ణించి, అలాంటి పాత్ర వేయటం నా చిరకాల వాంఛ అని కవిగారికి చెప్పాను. వారి ఆనందానికి అవధి లేదు. ఉత్సాహానికి వంతెన కట్టాల్సొచ్చింది. దిగ్భ్రాంతీకృతమైన రీతిలో విజృంభించారు. మళ్లీ కథ చెప్పడం బహుశా అంత బాగా మళ్లీ వారెప్పుడూ చెప్పలేరేమో! అన్ని పాత్రలూ నటించి, అన్ని పాటలూ పాడి, నృత్యాలు కూడ చేయడానికి ప్రయత్నించి మమ్మల్నందరినీ మూడు గంటలసేపు మంత్రముగ్ధుల్ని చేశారు శ్రీ బాలమురుగన్‌గారు! కథ పూర్తి కాకుండానే వారిని కౌగలించుకున్నాను.

అద్భుతంగా ఉందని చెప్పాను. రామానాయుడుగారిని ప్రక్కకు తీసుకువెళ్లి అన్ని భాషలకూ సంబంధించిన హక్కులను తీసిపెట్టుకోమని సలహా యిచ్చాను. కథ విన్న సంతోషం నా కడుపు నింపింది. 'డిన్నర్'కి న్యాయం చెయ్యలేకపోయాను. నాయుడు గారిని క్షమించమని కోరాను "లెవ్" తీసుకుంటూ!

నా సలహా ప్రకారమే నాయుడుగారు అన్ని భాషలకు సంబంధించిన సోగ్గాడి హక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఎదురులేని ఘనవిజయంతో వీరవిహారం చేస్తున్న నేటి మన తెలుగు సోగ్గాడు రేపు తమిళ సోగ్గాడై ఎల్లుండి హిందీ సోగ్గాడు కూడ అవుతాడు.

ఎంతటి అనుభూతి!

రోజూ షూటింగ్ నుంచి వచ్చేసరికి నా టేబిల్‌మీద వందవరకూ అభిమానుల ఉత్తరాలు వుండడం పరిపాటైపోయింది. సోగ్గాడు చిత్రం చాలా బాగున్నదనీ పల్లెటూరి నిక్కచ్చి నైజాన్ని ప్రస్ఫుటంగా చూపగలాననీ, నా నట జీవితంలో గర్వించతగ్గ విజయం అనీ అభిమానులు అభినందన వర్షం కురిపిస్తున్నారు. ఆ వుత్తరాలు చదువుతున్నప్పుడల్లా మా బాబాయ్ సోగ్గాడు నా కళ్లల్లో మెదులుతున్నాడు. కళ్ళు చెమర్చుతాయ్ కృతజ్ఞతతో!

మీకు చెప్పిన ఈ సత్యం యింతవరకూ మా బాబాయ్‌కి కూడ చెప్పలేదు. అయితే యిప్పుడు మూడు కోరికలు మొలకెత్తాయి.

ఒకటి — మా బాబాయ్‌ని ప్రక్కన కూర్చో బెట్టుకుని 'సోగ్గాడు' సినిమా చూడాలి. ఆయన పొందుతున్న అనుభూతుల్ని చూసుకుంటూ నేను మురిసిపోవాలి. సినిమా పూర్తయింతర్వాత మా బాబాయ్ కౌగిలింతలో నేను ఉక్కిరిబిక్కిరైపోవాలి.

రెండు — సోగ్గాడు శతదినోత్సవ సభలో మా ఊరి సోగ్గాడు — మా బాబాయ్‌నికూడ ప్రజా బాహుళ్యానికి పరిచయం చేయాలి!

మూడు — నా చిన్ననాటి కోరికను నేను కోర కుండానే తీర్చినందుకు శ్రీ రామానాయుడుగారిని, నా కృషిని అభినందించి మా సోగ్గాడిని ఆశీర్వదించిన మీకూ నా కృతజ్ఞతలు సోగ్గాడి శత దినోత్సవ వేడుకలలో' ప్రత్యక్షంగా చెప్పుకోవాలి.

మీ సోగ్గాడు శోభనాద్రి

'పుణ్యంకొద్దీ పురుషుడు'లో జయంతి

సినిమా

ఎన్టీఆర్ అపూర్వ నటన!

ఆదిత్య చిత్రవారి 'మనుషులంతా ఒక్కటే' వర్ణ చిత్రం తెలుగు చలనచిత్ర రంగంలో పెద్ద సంచలనం సృష్టించగల అర్హతను బడసియుంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం సర్వజన ఆకర్షణీయం కాగలదు.

తండ్రిగా నందమూరి గొప్పగా నటిస్తే తనయుడుగా తారక రామారావు ప్రజల మెప్పును పొందే విధంగా నటించారు. ఎన్టీఆర్‌తో పోటీపడి సత్యనారాయణ నటించారు. నాయిక పాత్రలను జమున మంజుల పోషించారు.



హాస్య రసం!

'మనుషులంతా ఒక్కటే' చిత్రంలో అల్లు రమాప్రభల హాస్యం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది. 'బుర్రకథ సామ్రాట్' నాజర్ చెప్పిన అభిమన్యు కథ అందరినీ జలదరింపచేస్తుంది.

దాసరి సంభాషణలు గడుసరి దర్శకత్వం నువ్వా నేనా అన్నట్టుగా వున్నాయి. ఆర్ట్ డైరెక్టర్ రాజేంద్రకుమార్ సమర్పిస్తున్న మనుషులంతా ఒక్కటే చిత్రానికి దుద్దు వెంకటేశ్వరరావు మహేష్ నిర్మాతలు.

జనామోదం పొందే పాత్రలో కృష్ణ

'మనసు—మాంగల్యం, దీక్ష చిత్రాలను నిర్మించిన కోగంటి కుటుంబరావు తన మూడవ చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించ దానికి నిర్ణయించి హీరో పాత్రకు కృష్ణను ఎంపిక చేశారు.

జనామోదం పొందే కొత్త తరహా పాత్రను కృష్ణ పోషిస్తున్నట్టు లత—ప్రభ ఆయన సరసన నటిస్తున్నట్టు పద్మజా మూవీస్ అధినేత చెప్పారు.

మహదేవన్ రావ్!

అనుభవజ్ఞులయిన సి. ఎస్. రావ్ దర్శకత్వాన్ని, మహదేవన్ సంగీతాన్ని నిర్వహించే యీ వర్ణ చిత్రానికి భమిడిపాటి రచన్ను ప్రకాష్ ఛాయాగ్రహణాన్ని సమకూర్చగలరు.

చిత్రం ఆద్యంతం ప్రకృతి శోభతో విలసిల్లే అందాల ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుందని కుటుంబరావు చెప్పారు.

నాయకుడు కృష్ణ అయితే, గుమ్మడి, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య మాడా సహాయకులుగా నటిస్తున్నారు.

ఏడురీళ్లు పూర్తయిన త్రివిక్రమరావు చిత్రం

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకంక్రింద టి. త్రివిక్రమరావు నిర్మిస్తున్న వర్ణ చిత్రం యిప్పటికి 7 రీళ్లు పూర్తయింది. ఈ చిత్రం మూడవ షెడ్యూల్ ఫిబ్రవరి 20 నుంచి 29 వరకూ అవుట్‌డోర్‌లో జరుగుతుంది. జనవరి ఫిబ్రవరి నెలల్లో చిత్రంలోని మరో మూడు పాటలను రికార్డ్ చేయాలనుకుంటున్నారు నిర్మాత త్రివిక్రమరావు.

శోభన్ వెరైటీ వేషధారణ చేస్తున్న ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాకరరెడ్డి, అతని తనయగా మంజుల నటిస్తున్నారు. నాయకుడికి ప్రతినాయకుడిగా రావుగోపాలరావు కన్పించే ఈ చిత్రంలో జయసుధ, రోజారమణి, అంజలీదేవి, శ్రీదేవి, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, శ్రీధర్, సాక్షిరంగారావు, సత్యేంద్ర కుమార్ ప్రధాన తారాగణం.

మహదేవన్ సంగీతం, జి. కె. రాము ఛాయ, సత్యానంద్ సంభాషణలు, కుదరవల్లి కళ సమకూరుస్తున్న ఈ చిత్రానికి టి. కృష్ణ దర్శకుడు. లక్ష్మి విడుదల.

— శ్రీనివాస్

కానీ ఏమీ మాట్లాడలేకపోతున్నాడు

"ఏం బావా ? పెళ్లి చేసుకున్నావా లేదా ?" రాధ అడిగింది

"లేదు — అప్పుడేనా ? ఏదో నువ్ సంసారంలో పడిపోయావని అందరూ అంతేననుకుంటున్నావా ?" అన్నాడు తెచ్చిపెట్టుకున్న నవ్వుతో !

"ఇంకా ఎందుకు ఆలస్యం ? త్వరగా చేసేసుకో" అంది రాధ గలగలా నవ్వేస్తూ

"అవునండీ ! మీరు 'ఊ' అంటే రేపీపాటికి అందమయిన అమ్మాయిలనందర్నీ లైనులో నిల బెట్టేస్తుంది రాధ" అన్నాడు శ్రీపతి

"అబ్బా ! అంతమంది తెలుసా నీకు ?" ఆశ్చర్యం నటిస్తూ రాధను అడిగాడు

"అంతా ఒట్టిదేలే బావా ! అసలు నిజం చెప్పాలంటే ఆయనకు తెలిసినంతమంది నాకు తెలిస్తేగా ?"

"అయితే మీరు చాలా అదృష్టవంతులన్న మాట !" అన్నాడు సూర్యం శ్రీపతిని గమనిస్తూ

సరిగ్గా అప్పుడే రాజు, సూర్యం చేతిని గట్టిగా నొక్కాడు — అందులో సందేహం లేదన్నట్టు

సూర్యం మాటల్లో లీలగా ధ్వనిస్తున్న వ్యంగ్యాన్ని అర్థం చేసుకున్నా, అర్థంకానట్టు నవ్వేశాడు శ్రీపతి ఆ విషయాన్ని సూర్యం అర్థం చేసుకున్నాడు

ఏమీ జరగనట్టూ, తమ యిద్దరిమధ్యా అసలు బంధుత్వమేతప్ప మరేమీ లేనట్టూ — జరిగినదానికి తానేమీ బాధపడనట్టూ వున్న రాధని చూసి, సూర్యం క్షణంసేపు చిన్నబుచ్చుకున్నా, రాధ అమాయకత్వమే దాన్ని మరుగుపరచింది

అందుకే వెంకట్రామయ్య, వర్ధనమ్మల గురించీ, పెళ్లి ఎప్పుడు ఎక్కడ జరిగిందీ వివరాలూ అన్నీ అడిగాడు అడిగినవాటికల్లా ఆత్మీయంగా సమాధానాలు చెబుతూంటే మాత్రం, ఆమె ఒక అమాయకమైన పల్లెటూరి పిల్లగా కాక — ఓ ఆఫీసరు భార్యలా కనిపించింది

"ఏరా రాజా ! ఎలావున్నావ్ ?" యింక రాధతో మాట్లాడవలసిన విషయాలు యేమీ లేనట్టుగా రాజావైపు తిరిగి ప్రశ్నించాడు రాజా ఏదో చెప్పాలని ప్రయత్నించి, చుట్టూ జనం వున్నారని కాబోలు సిగ్గుపడి మానేశాడు

"నాలుగురోజుల క్రితం నాన్న వచ్చినప్పుడు తీసుకొచ్చాడు వీడ్ని ! రెండురోజుల్లో తిరిగి వెళ్లి పోతాడు" రాజా చెప్పదలచుకున్న విషయాన్ని రాధ వివరించింది

వెడుతూ వెడుతూ "వచ్చే ఆదివారం మా యింటికి తప్పకుండా రావాలి" అంటూ మరీ మరీ చెప్పారు రాధా, శ్రీపతి

నిజం చెప్పాలంటే, తనని కాదని శ్రీపతికి యిచ్చి చేసిన రాధ కాపురాన్ని చూడాలని సూర్యానికి తహతహగానే వుంది

వాళ్లు ఆటోరిక్షాలో వెళ్లిపోయిన తరువాత ఎటో చూస్తూ వుండిపోయాడు సూర్యం

ఇంతేనా యీ జీవితం ?

కోరింది దూరమవటం, కోరనిది చేరువ కావటం ..! గాలివాటుగా, ఎటువిసిరితే అటు తిరుగుతుంది కాబోలు ఈ జీవితం ! తప్పు తనదేనేమో ? ఉద్యోగంలో చేరగానే మళ్లీ మరోసారి మావయ్యని కదల్చాల్సింది ! అయినా తన భ్రాంతి గానీ, ఆస్తిలేని తనకు, కేవలం ఉద్యోగం చూసి రాధనిఇస్తాడా ? తన అదృష్టాన్ని నమ్ముకుని రాధకు పెళ్లి చేయకుండా ఆగేవాడా ? అయిపోయింది ! యిప్పుడు యింక ఎవరికోసం తను కూడబెట్టాలి ? ఎందుకు ? ఏ కరుణించని దేవతకోసం నిత్యమూ తపనపడేవాడో ఆ దేవత మరొకరి యింటికి దీపమై వెలసినప్పుడు, తన జీవితంలో యిక వెలుగేది ?

ఆలోచనల బరువుతో భారంగా హాల్లోకి అడుగు పెట్టిన సూర్యాన్ని చూసి ఆశ్చర్యపోయింది సుగుణ

వచ్చినప్పటినుంచీ, చెలాకీగా నవ్వుతూ, నవ్విస్తూ తిరిగే సూర్యాన్నే చూసిందికానీ ఇలా సర్వస్వమూ పోగొట్టుకున్నవాడిలా దిగాలుగా వున్న సూర్యాన్ని చూడలేదు

అందుకే అడిగింది

"ఏం అలా వున్నారు ?"

"ఈ రోజు నా జీవితం అనుకోకుండా మలుపు తిరిగింది అది నేను ఆశించనిది, నాకు నచ్చనిది ! అందుకే కొంచెం మానసిక ఆందోళన ! అంతే !" అంటూ తాను తెచ్చిన పుస్తకాన్ని ఆమె చేతిలో పెట్టి మేడమీదకు వెళ్లిపోయాడు సూర్యం

పైకి వెళ్లిపోతున్న సూర్యాన్ని జాలిగా చూసింది సుగుణ తన చేతిలో వున్న 'యోగా యోగాలు' పుస్తకాన్ని చూస్తూ, గదిలోకి వెడుతూ అనుకుంది

ఏం జరిగింది

'ఎంతో గుండె నిబ్బరం గల కుర్రాడ'ని తన తండ్రి మెచ్చుకుంటే ఆశ్చర్యపోలేదు కానీ అంతటి గుండె నిబ్బరాన్ని దెబ్బతీసే మలుపు ఏమై వుంటుందా అన్న ఆలోచన సుగుణను చాలాసేపు కలవరపరచింది

ఆ రాత్రి భోజనాలు చేస్తూంటే —

"సనత్‌నగర్‌లో చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నాను మంచి రోజు చూసి మకాం అక్కడకు మార్చాలనుకుంటున్నాను" అన్నాడు సూర్యం రాజారాంగారి కళ్లల్లోకి చూడలేక చూస్తూ.

"ఏం ? ఇక్కడ నీకు ఇబ్బందిగా వుందా ?" అడిగారు రాజారాంగారు

"ఇక్కడ ఇబ్బందిగా వుందని కాదండీ ! అక్కడ మరికొంచెం సౌకర్యంగా వుంటుందని ! ఆఫీసు కూడా దగ్గరకదా !"

సూర్యం చెప్పినదాంట్లో — అబద్ధం లేనేలేదు ! అక్కడెక్కడో సనత్‌నగర్‌లో వున్న ఆఫీసుకి ఈ మూలనున్న 'బంజారా హిల్స్' నుంచి ప్రతి రోజూ వెళ్లిరావటమంటే — 'లంక మేతా, గోదావరి ఈతా' సామెతగా వుంది !

అందుకే వద్దని వారించలేకపోయారు రాజారాంగారు

"అయితే ఇంక మా సుగుణకు కబుర్లు చెప్పేవారే కరువయిపోతారన్నమాట" అని దిగులుగా ఆయన అంటూంటే సుగుణ కళ్ళల్లో కన్నీరు నిలవటం గమనించాడు సూర్యం

"అదేమిటండీ అలా అంటారు ? నేను మీ



[illegible] పరచబడింది దానిమీద రౌండు టేబిల్ చుట్టూ ఖరీదైన కుర్చీలు, టేబిలు నిండా బ్రాందీ విస్కీలు, ఎవరో పెద్దమనుషులు ధర్మయ్యతో త్రాగుతున్న దృశ్యం తనకి కనబడింది నవ్వులతో గది మార్మోగిపోతోంది

తను కేక లేద్దామనుకున్నాడు కాని సభ్యత అడ్డు వచ్చింది

పార్టీ మజాగా సాగిపోతోంది పార్టీలో ఎవరికీ ఒంటిమీద చైతన్యం లేదు పార్టీలో ఒకాయన

ఔను బ్రదర్ ధర్మయ్యా అన్న పేరు ఎవరు పెట్టేరోగాని చాలా అందంగా వుంది పేరుకు తగ్గట్టే దానధర్మాలు చేసి పుణ్యం సంపాదిస్తున్నావ్ అన్నాడు

ధర్మయ్య బిగ్గరగా నవ్వాడు పుణ్యంకాదు బ్రదర్ ! పేరుకోసం ధర్మంచేస్తున్నాను ధర్మాత్ముడన్న పేరుతో ఎలాగైనా సలామ్ కొట్టవచ్చు అన్నాడు

అవును ! నీకో ఫ్రెండుండాలి అతను యిప్పుడెక్కడున్నాడు బ్రదర్ !

ఏ ఫ్రెండు ? ధర్మయ్య ముఖం ఆశ్చర్యార్థంగా వెలిగింది

అదేనయ్యా ! ఆ పొట్టిగా, బలంగా వుండేవాడు సైకిలుమీద మీ యిద్దరూ వస్తూండేవారు

ఓహో ! వాడా ! పాపం ! పూర్ క్రీచర్ ఈ డబ్బులేని వారందరూ అకస్మాత్తుగా గడ్డి తిని గొప్పవాళ్లు అయిపోవాలనే దురాశకు లొంగిపోతారు వాడు అలాగే గడ్డి కరిచేడు అప్పటికీ నేను జడ్జికి చెప్పి శిక్ష తగ్గించేను లేకపోతే పది సంవత్సరాలు పడవలసిన శిక్ష ఆరు సంవత్సరాలకు తగ్గింది

ఈ మాటలు వింటున్న తనకి కోపంవచ్చింది

నీచుడా ! నేను గడ్డికరిచానా ? అన్న గర్జన గొంతుకలోనే వుండిపోయింది

ధర్మయ్య చెప్పుకుపోతున్నాడు

అప్పటికీ ఏదో స్నేహితుడు గదాని ఏదో సాయం చేసాను కాని అతని భార్యకు కోరికలు లావైపోయాయి రెండు మూడు నెలలు పోయిన తర్వాత పొమ్మన్నాను బ్రదర్ !' అంటూ ధర్మయ్య విస్కీ ఎవ్ చేశాడు

అయితే వాళ్లు ఎక్కడికి పోయారు బ్రదర్!

ఏమో ఎవరికి తెలుసు ? బ్రదర్ ! వాడి పెళ్లాం వుంటుంది రంభలాగ కాని ఎంత బలవంతపెట్టినా లొంగలేదు ఉరిపోసుకుని చచ్చిపోతానంది

ఇంక వినలేకపోయాడు తను

ఇంత నికృష్టుడా ! తన చేతుల ఎడికెళ్లు బిగుసుకుపోతున్నాయ్ ఒళ్ళు రౌద్రంతో కంపరమెత్తింది తన బంగారుకలలని, భవిష్యత్తుని భగ్నం చేసిన వాణ్ణి గొంతుపిసికి చంపాలనిపించింది కాని చంపలేకపోయాడు తను

పిల్లలకోసం, భార్యకోసం అన్వేషణ సాగించాడు సరియైన ఆచూకీ దొరకలేదు తీవ్రమైన మానసిక వ్యథతో తను చాలాచోట్ల తిరిగాడు

ఒకనాడు బెజవాడలో పేవ్‌మెంటుమీద తన భార్య బిచ్చగత్తె రూపంలో కనుగొన్నాడు అప్పటికే ఆమె దీర్ఘరోగి ఎముకలు గూడుకట్టుకుపోయి కళ్లల్లో ప్రాణం నింపుకుపోయి వుంది తన సహధర్మచారిణి అనూరాధ

పిల్లలు ఏరీ ! అనూ ! అని తను అడిగాడు గాద్గదికంగా

ఆమె భోరున రోదిస్తూ ఇంకెక్కడి పిల్లలండీ ! అందరూ చచ్చిపోయారు కలరాలో చచ్చిపోయారు ఇంక నేను మిగిలిపోయాను అంది దీనంగా

అసలేం జరిగింది అనూ ! అన్నాడు తను

ఆమె ఒంటిమీద చిరుగులు చీర అస్తవ్యస్తంగా వుంది

మీరు జైలుకెళ్లిపోయిన తర్వాత ధర్మయ్యగారు ఒకటికి రెండుసార్లు వచ్చారు నన్ను బలవంతం చేశారు నేను తిట్టాను తర్వాత మరి ఆయన కన్పించలేదు ఎల్లుల్ని రెండు మూడుసార్లు యింటికి పంపినా పొమ్మని కసరేశాడు అలా అద్దె యివ్వలేదని యింటివాళ్లు సామానుంచుకుని యింటినుంచి తగిలేశారు ఒకనాటి నడిమధ్యాహ్నం వీధిలో దిక్కులేని పక్షులై నిలబడిపోయాం తర్వాత ఎలాగో బ్రతకాలనుకున్నాం ఎలాగూ బ్రతకలేకపోయాం పిల్లలు కలరావచ్చి చనిపోయారు కానీ నన్ను భగవంతుడు తీసుకెళ్లలేకపోయాడు ' అంటూ రోదించింది తనూ అనూరాధ కలిపి ఎంతోకాలం బ్రతకలేదు భార్య పోయిన తను పిచ్చివాడైపోయాడు

దేవుని చివరి పిలుపుకోసం తను ఎదురు చూస్తూ వున్నాడు అతను చిత్రంగా తనలో నవ్వుకున్నాడు తన కన్యాయం చేసిన ధర్మయ్య ఏం తీసుకుని వెళ్లిపోతున్నాడు చావుల మధుంకి అతనూ కదిలాడు

అతనికి గుండెల్లో సన్నగా పోటు ప్రారంభమైంది ఆ బాధలోనే అతను బింగలు చుట్టుకుంటూ మెల్లగా శ్మశానంకి చేరుకున్నాడు

శ్మశానంలో గంధపు చెక్కలు పేర్చారు శ్మశానం అంతా రాజకీయనాయకుల ఉపన్యాసం వినడానికి వచ్చిన శ్రోతలతో నిండిపోయినట్లు నిండిపోయింది

పెద్దలందరూ పూల గుచ్ఛాలు మృత శరీరం మీద పెడుతున్నారు ఒక్కొక్కరూ వచ్చి అతనికి ఏడ్పు వచ్చింది తొలినాటి స్నేహపు స్మృతులు అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసాయి ఎంతో స్వచ్ఛంగా ఆశలు పెంచుకున్న తమస్నేహంకు ఐశ్వర్యం, అంతస్తు అధికారం నాగుపాముల్లా క్రూరంగా కాటువేశాయి

బాబూ ! నాకు రెండు పూలిప్పించవూ ? అన్నాడు వొణుకుతున్న కంఠంతో

ఒక పెద్దమనిషి అసహ్యంగా అతన్ని చూసి నాల్గు పువ్వులు ఎత్తి చేతిలో పడేశాడు అందరితో పాటు అతనూ కదిలాడు

బలంగా వస్తున్న గుండెపోటుతోపాటు సమీపించాడు చేతిలో పువ్వులు వేసే వేయకముందే అతనికి స్పృహ తప్పిపోయింది అంతే అతను మరి లేవలేదు జీవితపు సరిహద్దులను వెతుక్కుంటూ వెళ్లిపోయాడు.

"అయ్యో! పాపం" అన్నారు సానుభూతిపరులు. ధర్మయ్య చితిపేర్చగా మిగిలిన కర్రలతో యింకొక చితి పేర్చబడింది.

మంటలు ఉవ్వెత్తున లేచాయి. చితి కాల్తోంది కసిగా. సముద్రంమీద నుండి వీచే గాలిని కౌగిలించుకుంటోంది. ఎర్రగా ఏడుస్తున్న సూర్యుడు సముద్రంలో కృంగిపోతున్నాడు. గాలితో పోటీ పడుతున్న మంటలు మాత్రం మనిషి ఎప్పటికైనా మంటల్లో కలవాలనే చావని నిజాన్ని చాటి చెప్తున్నాయి. ●



అమెరికా ద్విశత వార్షికోత్సవ సందర్భంగా వాషింగ్‌టన్ డి. సి. లోని జాన్ ఎఫ్. కెన్నెడీ కేంద్రంలో ప్రదర్శింపబడిన హాస్య నాటకం "ది స్కిన్ ఆఫ్ అవర్ టీత్"లో నటి ఎలిజబెత్ యాష్‌లే.

మా పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మా పైర్లకు అవసరం విజయ్



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాలుబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు కాని యూరియా మాత్రమే వేస్తే పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది, అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి -ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి -ఈ విషయాన్ని ఋజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే దిగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వెయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ 225/- అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ 900/- ఎక్కువ ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే
యీ క్రింది చిరునామాకు వ్రాయండి
తగిన సలహాలను, కరపత్రాలను
ఉచితంగా మీకు అందజేస్తారు

ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028



సంచలన రచయిత్రి రంగనాయకమ్మ సమాధానాలు, బలిపీఠం, రామాయణ విషవృక్షం వంటి రచనలతో తెలుగునాట సంచలనం కలిగించిన మీ అభిమాన రచయిత్రి రంగనాయకమ్మ పాఠకుల సందేహాలకు సమాధానాలు వారం వారం ప్రజాతంత్రలో . ....

మహాకవి శ్రీశ్రీ ఆత్మకథ 'అనంతం' ఒకనాడు 'మహాప్రస్థానం' రాసినా, నేడు సినిమా పాటలు రాసినా, వాడిపోని కలంతో తెలుగు భాషకు నిత్యాలంకారం చేస్తున్న మహాకవి శ్రీశ్రీ అరవయిదేళ్ల వెలుగు నీడల ఆత్మ చరితాత్మక రచన 'అనంతం' ప్రతి వారం ప్రజాతంత్రలో......


మీ అభిరుచులకు అక్షర రూపం "ప్రజాతంత్ర"

అభిరుచిగల పాఠకులకు
అత్యుత్తమ పత్రిక
ప్రజాతంత్ర
ప్రజాతంత్ర పఠనం
మీ ప్రత్యేక లక్షణం

ప్రజాతంత్ర

(సామాజిక వార పత్రిక)
నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్ 51555

కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కుల వలన ఆరోగ్యము కలుగును



ఫోస్‌ఫోమిన్ ఐరన్
స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరంలో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది దీనిలో బి-కాంప్లెక్స్ విటమినులు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి అలసటను దూరం చేస్తాయి స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్



ఫోస్‌ఫోమిన్ విటమిన్
కుటుంబము అంతటికి విటమిన్ టానిక్

పండ్ల రుచిగల టానిక్ ఆహారాన్ని పూరించేందుకు మేలైనది దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమినులు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని చురుకుదనాన్ని సమకూరుస్తాయి కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్‌ఫోమిన్ విటమిన్.

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

SQUIBB® SARABHAI CHEMICALS LTD. ఇ ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం మరియు లైసెన్సు ఉపయోగదారులు ఎస్‌సిఎల్

Shilpi SC 4A/76 tel




రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ బిస్కట్ అంటేనే ఇది

బ్రిటానియా

గ్లూకోజ్-డి



బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనిని కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది! బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి !



అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.

బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-B3C.GL-10-140 TL



శివకుమారిగుండు

ప్రతాప కవిశంకర్

జోరున వర్షం కురుస్తోంది

విసురుగా కొట్టిన గాలికి దగ్గరకు మూసి వున్న గది తలుపులు తెరచుకున్నాయి. గాలితో పాటు జల్లుకూడా లోపలకువచ్చి పడింది కుర్చీలో కూర్చుని సిగరెట్టు కాలుస్తూ నవల చదువుతున్న వాడినల్లా లేచి తలుపులు మూసి గడియ పెట్టాను కళ్లు మిరుమిట్లు గొలిపేట్టు మెరుపులు మెరుస్తున్నాయి పగలే దట్టమైన చీకట్లు అలముకున్నాయి

చివరంటా కాలిన సిగరెట్టును కిటికీలోనించి బయటకు విసిరి టేబుల్ మీది సిగరెట్‌పాకెట్‌ను అందుకొని మరో సిగరెట్ వెలిగించి గుండెలనిండా పొగ పీల్చాను హాయిగా వున్నట్లనిపించింది

ఆదివారం నా రూమ్మేటు తన స్వగ్రామం వెళ్లిపోయాడు గదిలో నేనొక్కడినే వుండవలసి వచ్చింది. అతనుంటే ఇద్దరం పేకాడుకుంటూ సాయంత్రం వరకూ గడిపేవాళ్లం ఒంటరివాడిని కావటంతో బోర్ కొడుతున్నా విరామం లేకుండా వర్షం పడటంతో బయటకు కదల్లేకపోయాను ఏదైనా చదువుతూ కూర్చుందామని ఓ నవల తీసుకొని చదువుతున్నా పేజీలు బారంగా కదులుతున్నాయి

అటువంటి సమయంలో, అంత వర్షంలోనూ గొడుగు వేసుకుని సగం తడిసి గబగబా నా గదికి వచ్చాడు షణ్ముఖమూర్తి అతని రాకను కిటికీలోనించే గమనించిన నేను వెళ్లి గది తలుపులు తెరిచాను లోపలకు వచ్చాడతను. షణ్ముఖమూర్తి నా స్నేహితుడు. మా ఆఫీసులోనే పని చేస్తున్నాడు మంచి మనిషి. ఇంకా పెళ్లికాలేదు నాకంటే నాలుగైదేళ్లు చిన్నవాడను కుంటాను నన్ను మాస్టారూ అని పిలుస్తాడు

"ఏమిటోయ్ . ఇంత వర్షంలో వచ్చావ్" అన్నాను నవ్వుతూ .

"నా రూమ్మేట్లూ వూరికి వెళ్లాడండీ ఒక్కడినే కూర్చోలేకపోయాను బోర్ కొట్టింది మాస్టారూ... మీరూ ఒంటరిగానే వుంటారని తెలుసు ఇద్దరికీ కాలక్షేపం అవుతుంది కదాని వచ్చాను" అన్నాడతను

టవలుతో తడిసిన శరీరాన్ని తుడుచుకొని నా ఎదురుగా వున్న మరో కుర్చీలో కూర్చుని సిగరెట్ వెలిగించాడు షణ్ముఖమూర్తి.

"ఏమిటోయ్ ... విశేషాలు" అడిగాను కుర్చీలో వెనక్కివాలి ఒళ్లు విరుచుకుంటూ .

"ఏమున్నాయ్ మాస్టారూ మీరే చెప్పాలి" అన్నాడు పొగను బయటకు వదులుతూ .

"సుకుమార్రావు — సుగుణవతి పెళ్లి చేసుకోబోతున్నారుట తెలుసా ?" అడిగాను.

"నిజమా ?" ఆశ్చర్యంగా పొగ పీల్చబోయేవాడల్లా ఆగి అడిగాడతను

"నిజమో, కాదో నాకు తెలియదు నిన్న ఉదయం మా రూమ్మేటు చెప్పాడు "

"చంపేశారు ... నిన్న ఉదయమా . . అయితే ఈ రోజు ఉదయం నాకు అందిన తాజావార్త చెబుతావినండి" అన్నాడతను.

"ఏమిటి ?" కుతూహలంగా ముందుకు వంగుతూ అన్నాను ఎందుకంటే సాధారణంగా షణ్ముఖమూర్తి సేకరించేవన్నీ తాజా వార్తలే

సుకుమార్రావు మా ఆఫీసులో గుమాస్తా ఆ సుగుణవతి సుకుమార్రావు ప్రియురాలు వారిద్దరి మధ్య గత నాలుగు నెలలుగా ప్రణయం సాగుతోంది ఈ విషయం మా ఆఫీసు ప్యూను పరశురాం దగ్గర్నించి ఆఫీసరు ఆదిశేషయ్య వరకూ తెలుసు సుకుమార్రావు పక్కనే సుగుణవతిని నేనూ రెండు మూడుసార్లు చూశాను ఆ అమ్మాయి బి కాం ఫస్ట్ఇయర్ చదువుతోందిట

షణ్ముఖమూర్తి మొదలు పెట్టాడు

"నిన్న సాయంత్రం సుకుమార్రావు మరికొంతమంది మన ఆఫీసు క్లర్కులు నాక్ సెంటర్లో నిల్చుని కబుర్లు చెప్పుకుంటున్నారుట. ఇంతలో ఓ రిక్షాలో సుగుణవతి, వాళ్లమ్మ, మరో ఆమె అటుగా వచ్చారుట వాళ్లమ్మ, మరో ఆమె సీటు మీద కూర్చున్నారుట. సుగుణవతి సీటు ముందు వాళ్ల కాళ్లదగ్గర బాసింపట్టు వేసుకొని భోజనానికి కూర్చున్నట్టు కూర్చుందిట. ఆ దృశ్యంచూసి మన క్లర్కులందరూ విరగబడి నవ్వారుట. "అదేమిటోయ్ సుకుమార్రావ్ . . ఆ అమ్మాయి మరో రిక్షాలో కూర్చోవచ్చుగదా" అన్నారుట హేళనగా ఆ మాటలతో సుకుమార్రావుకి తన ప్రియురాలు మీద కోపం వచ్చిందట చుర్రున అక్కడినించి వెళ్లిపోయాడట. ఆ

రా(త్రి సుగుణవతిని కలుసుకొని నీకూ నాకూ చెల్లని చెప్పివచ్చాడుట అతని స్నేహితుడు ఒకతను ఉదయమే నాకు చెప్పాడు ఈ విషయం'' చెప్పాడు షణ్ముఖమూర్తి నవ్వుతూ

నేనూ నవ్వకుండా ఉండలేకపోయాను ''మొత్తానికి (ప్రేమికులిద్దరూ విడిపోయారన్నమాట'' అన్నాను తలపూపాడతను.

వర్షం మరీ పెద్దదయింది కిటికీలోంచికూడా జల్లు లోపలకి రావడంతో తలుపులను మూసివేశాను. చలిచలిగా వుంది.

''ఇలాంటి సమయంలో వేడి వేడి టీ వుంటే బావుంటుంది మాష్టారూ''అన్నాడు షణ్ముఖమూర్తి.


''నిజమేనోయ్. మరచిపోయాను. పాలు కూడా వున్నాయి. కూర్చో... ఐదు నిమిషాల్లో మన చేతుల్లో పొగలు కక్కే టీ వుంటుంది'' అంటూ లేచి స్టౌ దగ్గరకు వెళ్ళాను.

నిమిషంలో స్టౌ వెలిగించి నీళ్ళుపెట్టాను.

''సుకుమా(రావు—సుగుణవతితో ఆ కాజ్ మీద తెగతెంపులు చేసుకోడం చాలా సిల్లీగా వుంది కదు మాస్టారూ'' అన్నాడు షణ్ముఖమూర్తి నీలిరంగులోవున్న స్టౌ మంటను చూస్తూ.

''సిల్లీ ఏముందోయ్... ఇంతకంటే సిల్లీ కాజ్‌ల మూలంగా విడిపోయిన (ప్రేమికుల కేసులు కూడా వున్నాయి. నాకు ఓ సంఘటన గుర్తొస్తోంది. చెబుతాను విను. ''నేను కాలేజీలో డి(గ్రీ చదివేరోజుల్లో నాకు ఆంజనేయ కుమార్ అనే ఓ మి(త్రుడు వుండేవాడు. అతనికి అమ్మాయిలంటే తగనిమోజు. మనిషి మంచివాడే. చదువులో చాకులా ఉండేవాడు. చాలా మందికి లైన్సు వేశాడు. చివరికి ఓ అమ్మాయి లైన్లో పడింది. ఆఅమ్మాయి పేరు శివకుమారి. వ్యవహారాన్ని చాలాదూరం తీసుకెళ్ళాడు. శివకుమారి అంత అందగత్తె కాదు. ఆంజనేయకుమార్ మీద కొంచెం నయం. మొత్తానికి ఇద్దరూ సరదాగా తిరిగారు. ఇతను సైకిలేసుకొని ఆ అమ్మాయి ఇంటిముందుకెళ్లి బెల్ కొడితే చాలు శివకుమారి పరిగెత్తుకుంటూ వచ్చేది. ఓ రోజు తన (ప్రేమ వ్యవహారాన్ని మి(త్రులందరికీ చెప్పి తను ఆ అమ్మాయిని సెలవుల్లో పెళ్లి చేసుకోబోతున్నట్టుకూడా చెప్పాడు. ఇంకేముంది? మి(త్రులందరూ శివకుమారిని చూపమని బలవంత పెట్టారు. సరే. మి(త్రుల కోరిక తీర్చటానికి వారందర్నీ వెంటేసుకొని శివకుమారి ఇంటి ముందుకు వెళ్ళాడు గేటు వేసివుంది సైకిలు బెల్లు మోగించాడు నిమిషం తర్వాత గేటు తెరుచుకుంది మి(త్రులందరూ ఒళ్ళంతా కళ్ళు చేసుకొని చూశారు గుండు చేయించుకున్న ఓ పదిహేడేళ్ల అమ్మాయి బయటకు వచ్చింది మొదట్లో ఆ అమ్మాయిని ఆంజనేయకుమార్ గుర్తించలేదు తర్వాత గుర్తించాడు ఇంతలో అతని మి(త్రుల్లో శివకుమారిని ఎరిగిన ఒకతను ''ఈ అమ్మాయే శివకుమారి'' అన్నాడు వెంటనే అందరూ ఘొల్లున నవ్వారు శివకుమారి పరిస్థితి (గహించి లోపలకు వెళ్లిపోయింది. రెం(డో జుల (క్రితం రామందరూ తిరుపతి వెడుతున్నట్టు, శివకుమారి చెప్పిన విషయం ఆంజనేయకుమార్‌కు గుర్తులేదు మి(త్రులందరి నవ్వులమధ్య అతను అవమానభారంతో (కుంగిపోయాడు అంతే ఆ తర్వాత అతను మళ్ళీ శివకుమారిని కలుసుకోలేదు ఎలా ఉంది ఈ కాజ్ మటుకు సిల్లీగా లేదూ'' అన్నాను షణ్ముఖమూర్తి చేతికి పొగలు కక్కుతున్న టీ కప్పును అందిస్తూ

''నిజమే మాస్టారూ'' అన్నాడతను కప్పును అందుకుంటూ కాని—అతనికి చెప్పిన సంఘటన నా జీవితంలో జరిగిందేననీ, ఆ ఆంజనేయ కుమార్‌ని నేనేనని షణ్ముఖమూర్తికి చెప్పలేకపోయాను



ఎన్నికైన, మన్నికైన, మృదువైన 100% పాలిష్టర్,
షర్టింగ్సు, సూటింగ్సు మరియు శారీస్, సంక్రాంతి
పండుగ సందర్భములో సరిక్రొత్త రకాలు.
ఫ్యాషన్ ప్రపంచంలో ముందడుగు వేసె
బోంబే డైయింగ్ వారి రకరకాల
రంగు, రంగుల చాయలకి, డిజైన్లుకి
దయ చేయండి.

శ్రీ లక్ష్మి

బోంబే డైయింగ్ షోరూం,
కొత్తగూడెం
(శ్రీ లక్ష్మి క్లాత్‌స్టోర్స్ బిల్డింగ్‌పైన)

BAP

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. 'దైవదర్శిని' :— ఇందు దైవాన్ని పొందిన వారు, జీవితం వృథా కాకుండా బాగుకి, బాధల విముక్తికి, వారి ప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్య దైవ రహస్యాలున్నాయి వెల రు 10 00
2 'రసికప్రియ కథలు' — చదివిన కొలదీ చదవాలనిపించే మధురమైన 70 శృంగార కథలు అవి గుర్తుకొచ్చినప్పుడల్లా ముసి ముసి నవ్వుల తెప్పిస్తాయి వెల రు 5—00
3 'అద్భుత హాస్య కథలు'.— ఈ పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వు పుట్టించే చిన్నకథలు కొన్ని వందలున్నాయి. నవ్వి, నవ్వించటానికి ఉపయోగం వెల రు 5—00
4 'చేతి పనులు'.— చిన్న పరిశ్రమలకు, సర్దాకి, సంపాదనకు మీ కిష్టమైన ఎన్నో రకాల సరుకులు సులభంగా ఇంట్లో తయారుచేసుకునే విధానాలు ఇందుగలవు వెల రు 5—00
5 'మంత్రశక్తి' — మీ కోర్కెలు నెరవేర్చుకోటానికి వివిధ మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు, సాధనమార్గాలు ఈ పుస్తకంలో పేర్కొనబడినవి వెల రు 5—00
6 'జీవిత రహస్యాలు' — మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవడానికి అనేక దివ్య కామసూత్రాలు ఇందు కలవు మీరు చదువదగినది వెల రు 5—00
7. 'యువతి' — స్త్రీలను గురించి యువతీ యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు గలవు అందరూ చదువదగినది వెల రు 5—00
8 'సంతానము' — కామసుఖాలు అనుభవించుచు కూడా అవసరంలేనప్పుడు గర్భం రాకుండా అవలంబించదగు 60 సులభ మార్గాలు పేర్కొనబడినవి వెల రు 5—00
9. 'మీ స్వప్న ఫలాలు' — 3 వేల స్వప్నఫలితాలు 12 వేల వివరాలతో డిక్షనరీలాగ ఇవ్వ ఒడ్డాయి గూడార్థాలతో ఉండే మీ స్వప్న ఫలాలను సులువుగా తెలుసుకోవచ్చు వెల రు 5 00
10 'మానసిక శక్తులు' — మీలోని ఆకర్షణశక్తి, ఆత్మశక్తి, దివ్యదృష్టి, మెస్మరిజం, హిప్నాటిజం, ఇంకా అనేక మహత్తరశక్తుల వివరాలు, వాటిసిద్ధికి సాధనరహస్యాలు ఉన్నాయి రు 5 00

వీటి రచన ఎ ఎస్ మూర్తి, ఎం ఏ ఒకే పుస్తకం కావలసిన వారికి పోస్టు ఖర్చు రు 2 00 అదనం ఏ రెండైనా లేక అంతకు మించి కొనేవారికి పోస్టు ఖర్చులు ఉచితం

దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2.

(ఆంధ్ర)కు వ్రాస్తే మీకు కావలసిన పుస్తకాలు వి పి పోస్టుద్వారా పంపబడును

మిణుగురులు

(10వ పేజీ తరువాయి)

ప్రకాశంగారూ గుడ్‌నైట్' అంటూ లేచిం ప్రభావతి!

'వస్తాం నాయనా. ఎప్పుడన్నా ఓ మాటు రా మా ఇంటికి' అంటూ ప్రభావతి దారి చూపిస్తోంటే మెల్లిగా అడుగులు ముందుకు వేసింది ముసలావిడ!

వాళ్ళటు వెళ్ళగానే ఒంటరిగా కూచునున్న ప్రకాశం దగ్గరికి మాసిన బట్టలతో పెరిగిన గడ్డంతో ఉన్న ఓ మానవాకారం తూలుతూ వచ్చి – 'వయస్సు మీరిపోయింది ఉద్యోగం దొరకలేదు ప్రొద్దుట్నుంచీ ఏం తినలేదు. ఓ పదిపైస లివ్వండి' అంటూ చేయి చాచింది దీనంగా!

ప్రకాశం ఆ ఆకారాన్ని పరీక్షగా చూసేడు. ఏదో గుర్తు తెచ్చుకోటానికి విశ్వప్రయత్నం చేశాడు ప్రకాశం జేబులోకి చెయ్యి వెళ్ళ కుండా ఉండటం చూసి ఆశాభంగంతో ఆ ఆకారం రెండడుగులు ముందుకు పోయింది.

'మూర్తిగారూ!' వెనకనుంచి గావుకేక పెట్టాడు ప్రకాశం!

'నే మూర్తిని కాదు' అని పిచ్చిగా అరుస్తూ టాంకుబండు దిగి చీకట్లో కలిసి పోయిం దా మానవాకారం!

12

శారద తలలో మల్లెపూలు తుళ్లిపడ తున్నాయి. హడావుడిగా వంట ముగిస్తోంది పద్మ సాయంతో శ్యామల, నీరజ మధ్య లో జడలు వేసుకుంటున్నారు రాజు, వేణు బైట వరండాలో ఏవో ఆటల్లో పడ్డారు

'అక్కా! బావతో నే వెళతానే. ఇప్పుడు స్కూలు కూడ లేదుకదా!' అంది గబగబా మధ్యగదిలోంచి వచ్చి నీరజ

'ఉన్నపళాన మనం కూడ వెళ్తే ఎలా? అక్కడికివెళ్లి ఇల్లు ఏర్పాటుచేశాక వెళ్లొచ్చు' అంది శారద, పూరీలు తయారుచేస్తున్న దల్లా తల ఎత్తి!

'పో అక్కయ్యా! ఎప్పుడేదడిగినా 'నో' అనే అంటావు నువ్వు' అంటూ బుంగమూతి పెట్టి తిరిగిపోయే నీరజ, ప్రభకరం ఎదు రుగా కనబడటంతో నాలుక కొరుక్కుంటూ ఏదో పొరపాటు చేసినదానిలా ఒకపక్క నిలబడి పోయింది.

'ఇక నుంచీ మీ అక్కయ్య అన్నిటికీ 'ఎస్' అనే రోజులొచ్చాయిలే దిగులుపడకు' అని

వంటఇంటి గుమ్మంలో నిలబడి, అటూ ఇటూ చూసి అత్తగారు ఆ ప్రాంతంల్లో లేదని రూఢి చేసుకున్నాక 'ఇంతకీ వంటెంతవరకూ వచ్చింది' అనడిగేడు! పూరీలు చేస్తున్న శారదని - అందంగా ముందుకు పడుతోన్న ఆమె జడనీ చిరుచెమటలు అలముకున్న ముఖాన్ని తదేకంగా చూస్తూ!

'అయిపోయింది బావా! ఫినిషింగ్ టచస్ ఇవంతా' అంది పద్మ పూరీలు వత్తుతున్న దల్లా తల పైకెత్తి ప్రభాకరం వేపు చూస్తూ!

'వెరీగుడ్! తొరగా కానీండిమరి' అంటూ శారదవేపు మరోసారి చూసి వెళ్ళిపోయాడు. అందాకా గుమ్మంపక్కనే నిలబడిఉన్న నీరజ వంటగదిలోకి వచ్చేసి 'అదేవిటే ఇంకా ఫినిషింగ్ టచస్ అంటావేమిటి కాళ్ళు కడుక్కుని భోజనానికి రమ్మనిచెప్పక, లే లేచి బావని భోజనానికి పిలు పో నేనీ రెండు పూరీలూ వత్తేస్తాను'' అంది పద్మని లేపి ఆ స్థానంలో తను కూచుని చకచకా పూరీలు వత్తేస్తూ

'అక్కనేవెళ్ళి చెప్పమనరాదూ' అంది పద్మ

'ఏవిటే అదీ' అంటూ ఇంతలో శ్యామల అక్కడికి వచ్చింది

'ఏంలేదు బావని భోజనానికి రమ్మని అక్కే వెళ్ళి ఆహ్వానించాలిట'పద్మ అంటోంది. అంది నీరజ

'ఏం అక్కకు భయం అనుకుందా ఏం' అంది శ్యామల నూరు మాటాడకుండా ఉన్న శారదని చూస్తూ

'అక్కకి భయమేమిటి! నిన్నసాయంకాలం ముందుగదిలో బావతో ఒకటే మంతనాలు' అంది నీరజ నవ్వుతూ

'నీరజా అంతవరకూ చాల్లే ఊరుకో! నీకీమధ్య మరీ ధైర్య సాహసాలెక్కువై పోతున్నాయి' అంది శారద నవ్వుతూనే


'కాదటే మరి! బావకి ఉద్యోగం కూడ వచ్చిందిగా హైదరాబాదులో' అంది పక పక నవ్వేస్తూ శ్యామల.


'ఇంతకీ బావని పిలవటానికి ఎవరైనా వెళతారా లేదా. ప్రైనుకు టైమవుతోంది' అంది నీరజ.

'నేనే వెళ్తాన్లేవే' అంటూ పద్మ బయల్దేరింది.

'బావని పిల్చివచ్చేటప్పుడు ఒక న్యూస్







పేపరు పట్టా. పూరీలు కట్టివ్వద్దూ' అంది శారద

పదినిమిషాల్లోవచ్చి హడావుడిగా భోజనానికి కూచున్నాడు ప్రభాకరం, హైదాబాద్‌లో ఉన్న మిత్రుడు ప్రకాశాన్ని తల్చుకుంటూ! తలలో పెట్టుకున్న మల్లెపూలు సువాసనలు వెదజల్లుతోంటే విస్తళ్లలో అందరికీ

మిణుగురులు

భోజనాలు వడ్డించింది శారద.

13

ఆరోజు ఆదివారం ప్రకాశం ఉదయం ఎనిమిదిగంటల ప్రాంతంలో బయల్దేరి ప్రభావతి ఇంటికి వచ్చేడు నారాయణగూడలో కొత్తైన భవనాల మధ్య లన ఉనికక ఎగ్గి పడుతున్నట్టుగా ఉందా పెంకుటిల్లు ముందున్న వసారాలో కుక్కిమంచంలో ఒక పాత దుప్పటి కప్పుకుని లేత ఎండలో ఛళికి వెచ్చగా కూచునుంది ప్రభావతి తల్లి.

ప్రకాశం గుమ్మంలోనే ఆగి 'బామ్మగారూ' ప్రభావతి ఉన్నారా ?' అని అడిగేరు

ఎడంచెయ్యి నుదుటిమీద కళ్లకడ్డంగా పెట్టుకుని 'ఎవరూ' అని వెంటనే ప్రకాశాన్ని గుర్తుపట్టి 'రా నాయన అమ్మాయి లోపల వంటపనిలో ఉంది వచ్చి ఇలా కూచో లోపలికివెళ్లి దాన్ని పంపిస్తా' అంటూ మెల్లిగా నడుస్తూ లోపలికి వెళ్లింది

ప్రకాశం లోపలికివచ్చి కుక్కిమంచం మీద ఒకపక్కగా కూచున్నాడు ఎదురుగా ఉన్న భవనంలో ఓ అల్సేషియన్ గేటులోపలే ఉండి దారేపోయేవాళ్లమీద ఉత్తిపుణ్యానికే మొరుగుతోంటే విచిత్రంగా చూస్తో

కొంచెంసేపట్లో — 'హల్లో! శుభోదయమండీ ప్రకాశంగారూ!' అంటూ తడిచేతులు చీరచెంగుకు తుడుచుకుంటూ వచ్చింది. ప్రభావతి!

'నిజంగా ఈ రోజునుంచీ శుభోదయాలేనండీ నాకు' అన్నాడు ప్రకాశం నవ్వుతూ!

'ఏమిటండోయ్ విశేషం' అంది ప్రభావతి గోడకు ఆనుకుని నిలుచుని!

ప్రకాశం షర్టు జేబులోంచి క్రితంరోజు తనకి వచ్చిన ఉత్తరం ప్రభావతికి అందించి— 'చూడండి మీకే తెలుస్తుంది' అన్నాడు.

'వెరీగుడ్! మై హార్టీ కంగ్రాచ్యులేషన్స్' అంది ప్రభావతి ఉత్తరం చదివి ప్రకాశంకి తిరిగిఇచ్చేస్తూ.


'థ్యాంక్స్' అనేసి ఆనందం ప్రతిఫలించే కళ్ళతో అలాగే కూచుండిపోయాడు ప్రకాశం!

క్షణకాలం నిశ్శబ్దంగా గడిచేక — 'మీ తెనాలికి దగ్గరగా విజయవాడలోనే వచ్చిందిఉద్యోగం యూఆర్ డాప్ లక్కీ!' అంది ప్రభావతి!

'ఇలా వస్తుందని కల్లోకూడ అనుకోలేదు. ఎక్కడ — ఐదారు నెలల క్రితం జరిగిన ఇంటర్వ్యూ ఫలితం ఇది ఆ విషయం నేను మర్చిపోయాను' అన్నాడు ప్రకాశం!

'అదృష్టం కల్సివస్తే అంతేనండీ మరి' అని ప్రభావతి నవ్వుతూ — 'మరి పార్టీ ఎప్పుడు ?' అనడిగింది

'దానికేముందండీ. రండి ఇప్పుడే



ఇస్సిస్తాను బజారు ఎంతో దూరం లేదు కదా! లన్నాడు ప్రకాశం!

ప్రభావతి కిలకిలా నవ్వి – 'అప్పే ఊర్కే అన్నానండీ! మీరు కష్టపడి ఉద్యోగం సంపాదించుకున్నారు మీకే ఇస్తాను పార్టీ ఉండండి' అంటూ మెరుపుతీగలా ఇంటోకి వెళ్ళి ఒక ప్లేట్లో బ్రెడ్ స్లయిసెస్, ఒక కప్పులో కాఫీ ట్రేలో పెట్టుకుని వస్తూ మధ్యగదిలో నిలబడి 'ఇలా లోపలికి వచ్చేయండి ప్రకాశంగారూ' అని పిలిచింది. ప్రకాశం లోపలికి నడిచేడు

ఒక టేబుల్, దానికి రెండువేపులా రెండు కుర్చీలు వేసిఉన్నాయి ప్రభావతి చేతిలో ఉన్న ట్రే టేబుల్‌మీద పెట్టి 'కూచోండి' అంటూ ఓ కుర్చీ చూపించింది లోపలికి వచ్చిన ప్రకాశంకి

'ఏమిటండోయ్! ట్రే, కప్పులూ చాలా ఏర్పాటు చేశారే మీరిమధ్య' అన్నాడు ప్రకాశం లోపలికివెళ్లి కుర్చీలో కూచుంటూ

'అవునండీ! మరి నేనూ ఉద్యోగస్తురాలి నయ్యేనుగదా! ఇంకా పాతకప్పులు, గ్లాసులు పెట్టుక్కూచుంటె నవ్వరూ! పరిస్థితులు మారుతోంటే మనమూ వాటితోపాటు ప్రగతి మార్గంలో పయనించాలి' అంది ప్రభావతి, తనూ ప్రకాశం ఎదురుగా ఉన్న కుర్చీలో కూచుంటూ

'ఒక్కొక్కసారి మీరు భలే మాటాడేస్తారు! అప్పుడప్పుడూ మీరు మాట్లాడే మాటల వల్లే నాలో నిరుత్సాహం చంపుకుని ధైర్యంగా ఉన్నానంటే నమ్మండి' అన్నాడు ప్రకాశం.

'నన్ను పొగడటం చాలుగాని, ముందా స్లయిసెస్ తీసుకుని కాఫీ పుచ్చుకోండి ఆలస్యమైతే చల్లారిపోతాయి' అంది ప్రభావతి

'మరి మీరు తీసుకోరూ' అన్నాడు ప్రకాశం.

'మీకు కంపెనీ కావాలి కదూ' అని నవ్వి 'సరే ఉండండి' అంటూ లోపలికివెళ్లి బ్రెడ్ ముక్క ఓటి తెచ్చుకుని తింటూ – 'ఆఁ. మీరు కానీండి' అంటూ తొందర పెట్టింది.

ప్రకాశం బ్రెడ్ స్లయిసెస్ తీసుకుని తింటూ ఏదో ఆలోచించసాగేడు ఏమిటో చెప్పాలని ఉన్నా పైకి ఎలా చెప్పటమా అని అతను మధనపడుతున్నట్లు గ్రహించింది ప్రభావతి!

'ఏమిటో ఆలోచనలో పడిపోయారే!' అని అడిగింది


'ఏం లేదు' అని ఏవిటో చెప్పబోతూండగా – 'విజయవాడలోనే ఉద్యోగం అయిందిటగా! లేదు లేదు అనుకున్నందుకు ఏదో ఇన్నాళ్ళకి వచ్చింది. వెంటనే వెళ్ళి చేరిపో నాయనా!' అంది ప్రభావతి తల్లి అటుగా వచ్చి

'ఇవాళే వెళుతున్నా బామ్మగారూ!' అన్నాడు ప్రకాశం ఖాళీకప్పు టేబుల్‌మీద

డా. పి.వి.కె. రావ్, BA, సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 700

గృహిణులకు శుభవార్త!
కరెంటు కవ్వం
5 నిముషములలో వెన్న తయారు
నెలకు 5 పైసలు కరెంటు ఖర్చు
ధర రు 250 మాత్రం
తయారీ దారులు
సోనో విజన్,
ఏలూరురోడ్, విజయవాడ-2.



పెట్టేస్తూ!

'మంచిది నాయనా! చాలా సంతోషం. ఉత్తరాలు రాస్తూ ఉండు' అంటూ ఆవిడ మళ్ళీ వంటింటోకి వెళ్ళింది!

'నిజమేనా. ఇవాళేనా ప్రయాణం' అనడిగింది ప్రభావతి ప్రకాశం కళ్ళలోకి అదోరకంగా చూస్తూ!

'మరి ఇనిక్కడుండి ఏం జేస్తానండీ ఇక మూట ముల్లే సర్దేశాను కూడ' అన్నాడు ప్రకాశం

'అదేంటండి ఒక్కపూట ఉండి మా ఇంటో భోంచేసి వెళ్ళరూ' అంది ప్రభావతి

'బయల్దేరాక -గటం మంచిది కాదు. వెళ్ళి జాయినయిపోయి తర్వాత లీవు పెట్టి వస్తాలెండి ప్రత్యేకంగా మీ ఇంట్లో భోజనానికి' అన్నాడు ప్రకాశం నవ్వుతూ లేచి వీధిగమ్మంలోకి వచ్చేస్తూ!

'వెళ్ళగానే.' అంటూ ప్రభావతి పూర్తి చేయకుండానే 'తప్పకుండా లెటర్ వ్రాస్తాను' అంటూ ప్రభావతివేపు చూసి తలపంకించి బరువుగా రోడ్డు మీద అడుగులు వేస్తూ నడకసాగించేడు ప్రకాశం!

ఆత్మబంధువు ఎవరో శాశ్వతంగా దూరమైపోతున్నట్లుగా విషణ్ణహృదయంతో రోడ్డుమీద జనాన్నీ, వాహనాలనూ తప్పుకుంటూ సాగిపోయే ప్రకాశంవంక చూస్తూ అలాగే స్థాణువులా నిలబడిపోయింది ప్రభావతి!

14

హైదరాబాద్
18-6 75.


డియర్ ప్రకాశం!

నువ్వు తెనాలికి వ్రాసిన ఉత్తరం రీడైరక్టయి నిన్న నాకు చేరింది ఇప్పుడు నాకెంత సంతోషంగా ఉందో చెప్పలేను ప్రకాశం!

'నాన్న అమ్మా ఇద్దరూ పోయారు. ఈ విశాల విశ్వంలో నేను ఏకాకిని. గంపెడాశతో ఏ ఉద్యోగంకై నేను తపించిపోయానో అది వచ్చేక కూడ ఏదో దిగులు. ఎవరి ఆనందం కోసం నే నింకా బ్రతకాలన్న నిస్పృహ కలుగుతున్నాయి' అంటూ వ్రాశేవు

ప్రకాశం! నువ్వెప్పుడూ ఏకాకివి కావు. ఆ అభిప్రాయం నీ కెలా కలిగింది. మేమంతా లేమూ? నిన్ను అభిమానించే ప్రభావతి లేదా? తెనాలిలో ఇంతో అంతో అద్దె వచ్చే ఇల్లు ఉంది. పైగా ఇప్పుడు ఉద్యోగం కూడ వచ్చింది. ఇప్పుడిక నువ్వు పెళ్లి చేసుకుని ఒక ఇంటివాడివి కావాలి. జీవితంలో ముందడుగు వేస్తూ ఎంతో అభివృద్ధి సాధించాలి నువ్వు. అంతేకాని నిరాశతో నిస్పృహతో జీవితం


మీరు బలహీనంగా ఉన్నప్పుడు
దగ్గు, జలుబు విడవకుండా
పీడిస్తూనే ఉంటాయి.



నియమానుసారంగా వాటర్ బరీస్ కాంపౌండ్ రెడ్ లేబుల్ తీసుకుంటే అది రోగనిరోధకశక్తిని పెంపొందిస్తూనే ఉపశమనాన్ని కూడా కలిగిస్తుంది.

- దీనిలో క్రియోసైట్, గైకాల్ ఉన్నందు వలన నిలిచే ఉపశమనం కలుగుతుంది.
- అంతేగాకుండా, చాలాకాలం రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు, దీనిలో అదనంగా ప్రత్యేకమైన టానిక్ పదార్థాలు ఎన్నో ఉన్నాయి.
- విడవకుండా పీడించే దగ్గు, తిరిగి తిరిగి వచ్చే జలుబును అరికడుతుంది
- ఆరోగ్యాన్ని, బలాన్ని తిరిగి కలిగిస్తుంది

దగ్గుకు. జలుబుకు అత్యంత నమ్మకమైన చికిత్స



వార్నర్ హిందుస్థాన్ వారి విశిష్ట ఉత్పాదన

వాటర్‌బరీస్ కాంపౌండ్
రెడ్ లేబుల్

WH.9028

లోంచి భక్తి గీతాలు వినిపిస్తున్నాయి. ప్రకాశం బడింది భక్తి తత్పరతతో ప్రకాశం కళ్ళు దృష్టి అప్రయత్నంగా గోడపై ఫొటోలో మూతలు పడ్డాయి వెన్నముద్దలు తింటోన్న బాల కృష్ణునిపై

[అయిపోయింది]


దీపావళి పోటీ
సీరియల్ కథ

గడపకూడదు ధైర్యంగా ముందుకు సాగాలి

మేమందరం ఇక్కడే కులాసాగా ఉన్నాం. మరదళ్ళు శ్యామల, నీరజ కాలేజి చదువు వద్దని టైప్ షార్ట్‌హాండ్ నేర్చుకుంటున్నారు పద్మ హిందీ పరీక్షలకు చదువుతోంది రాజు వేణు బడికి వెళుతున్నారు అత్తగారు, శ్రీమతి శారద క్షేమం. నీ ఉత్తరం కోసం ఎదురుచూస్తూ.

ఇట్లు
నీ మిత్రుడు
ప్రభాకరం'


ఆఫీసునుంచి వచ్చి రూమ్‌లో తీరిగ్గా కూచుని ఉత్తరం చదవటం ముగించిన ప్రకాశంలో ఆనందోత్సాహాలు చివురించేయి! దగ్గర లోనే ఉన్న భజన సమాజ మందిరం





కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంతక్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి ఎందుకంటే కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించె సూక్ష్మ క్రిములు పోతాయి ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!
శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెలగా మెరిసే పళ్ళకు ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్ట్ కంటె కాల్గేట్‌నే కొంటారు!



పళ్ళను తెల్లగా, చిగుళ్ళను ఆరోగ్యంగా, నోటిని తాజాగా ఉంచేందుకు
కాల్గేట్ టూత్ బ్రష్‌లనే వాడండి!
మీ కుటుంబంలోని ప్రతివారికీ అనువైన విధంగా 16 రకాలలో లభిస్తాయి!

DC G 49 TL (R)

గాను కళ దంతం అనే గ్రంథం, ఉగాదిసంచిక, భారతి, విజ్ఞాన సర్వస్వం మొదలైన వాటికిదాదాపు 40 ఉత్తమ కళా వ్యాసాలు రచించారు హైదరాబాద్‌లో మొదటిదైన ఈ ప్రదర్శనంలో 44 చిత్రాలు ఉం, తైలవర్ణాలవి పెత, కొత్త రీతులలోఉన్నవి ఎవాధిపద్దకరుణరసం ఒప్పించేస్తూ, ఒడ్డుకు చైతన్యం ఒలికిస్తూ, సిద్ధాల దృశ్యం ప్రకృతి రమణీయకాన్ని చూపుతూ, నిరీక్షణ


హైదరాబాద్ నోట్ బుక్

(18వ పేజీ తరువాయి)

ఆవేగం ఒలికిస్తూ, పూజకు భక్తి పారవశ్యం, ప్రదర్శిస్తూ, దంపుళ్ల గ్రామీణ జీవితం పుష్పలాలిక ప్రేక్షకులను ఊరిస్తూ ప్రతిబింబిస్తూ, వియోగవేదన కాళిదాసుకే శకుంతల వియోగం భరించరానిదిగా చేస్తూ ప్రతిదీ ఎలా వివరిం

40 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రే అండ్ క్రో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్ 42870, ఇంటిఫోన్ 38544

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట)లిమిటెడ్
మదరాసు 17.




రాజమండ్రి: ఫోన్–2454 & 887, విశాఖపట్నం. ఫోన్–2076

ఘను ఆనందం కలిగిస్తున్నాయి. మిత్రులు రాధాకృష్ణ కూడ ఇంకా యాభై ఏళ్ళు సమీపిస్తున్న వారు గనుక సాహిత్యంలోను, కళలోను ఇంకా ఎన్నో గొప్ప రచనలు చేస్తారు చేయాలివారు!

వనలో, ప్రయోగంలో అపూర్వ నాటకం

డిసెంబర్ చివరి వారంలో ఎస్.ఆర్.నగర్ సాంస్కృతిక సంఘం 17వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ప్రదర్శించిన 'సత్యంవధ, ధర్మం చెర' నాటకం రచనలోను, ప్రయోగంలోను అపూర్వం, అనిదం పూర్వం అని నేను గట్టిగా చెప్పగలను. నేటి ప్రధాన చర్య అయిన సత్యవధ ధర్మాన్ని చెరపట్టడం రచయిత శ్రీ ఊరంకిసీతారామయ్య ఎంత చక్కగా, నూతన ప్రక్రియలో రచించారో, అంత చక్కగా నాగభూషణంపాత్రను నిర్వహించారు. దీనిలో నటించిన ప్రతినటుడు అన్యానాతిరిక్తంగా నటించి నాటకరంగంలో విప్లవం తెచ్చారనే అనాలి. ఉత్తర భారతంలో విజయయాత్ర సాగించిన ఈ నాటక ప్రయోగబృంద ఇలాటివి ఎన్నో విజయయాత్రలు సాగించాలి. మిత్రులు ఊరంకి సీతారామయ్య మరెన్నో ఇలాటి అపూర్వ నాటకాలు వ్రాయాలి. కవిగా నటించడమే కాక, నాటకాన్ని అపూర్వంగా నిర్దేశించిన శ్రీ వి వి ఎస్ ఎస్ రాజను మనసారా అభినందిస్తున్నాను. ఈ వార్షికోత్సవానికి అందంతెచ్చిన మరొక అంశం మిత్రుడు పద్మశ్రీ కళాప్రపూర్ణ బోయి భీమన్నకుకేంద్ర సాహిత్య అకాడెమీఅవార్డు వచ్చిన సందర్భంగా తొట్టతొలుత సన్మానించడం. సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ ఉకలాల్ లక్ష్మణదాసు, వక్తలు శ్రీయుతులు ఎన్ వి ఎస్ ప్రసాదరావు, ఎ ఆర్ కృష్ణ, బి కృష్ణరాజు, జె బాపురెడ్డి తదితరులు భీమన్న కవితా వైభవాన్ని గానం చేసి జ్ఞానపీఠం అవార్డు రావాలన్నారు. నేనూ అదే ఆశిస్తున్నాను. "అమరుకకవే, ఏక శ్లోకం ప్రబంధ శతాయతే" అన్నారు ఎవరో రసజ్ఞులు. మిత్రుడు శ్రీ భీమన్న రచనలలో



రాలిన ముత్యాలు

........శ్రీ సోమసుందర్........

మనవాడు వీధిలో సంచ్కర్త,
రేపనలిస్తూ
ఇంట్లో వర్జ్యాలుంటే దొడ్డికికూడా
పోడు ..
నలుగురిలో గొప్ప వస్తుందంటే చాలు
రివల్యూషనిస్టు !
ముక్కు తుడుచుకుందుకు కొన్న
రుమాలు
వనువుబొట్టు పెట్టిందే పసేమిరా
వాడడు...

నా మట్టుకు నాకు గుడిసెలు కాలిపోతున్నాయి లోని 'మారనివాడు' అనే ఒక్క ఖండికైనాచాలు శ్రీమన్న మహాకవి అనడానికి అంటాను

డాక్టర్ నేలటూరికి డి లిట్.

ప్రపంచంలో కాకతాళీయంగా కొన్ని మంచి పనులు జరుగుతూ వుంటాయి అలాటి వాటిలో ఒకటి ఈ సారి ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ బిరుదు లిచ్చిన వారంతా సుప్రతిష్ఠులు కావడం వారిలో ఒకరు డి లిట్‌లో సన్మానితులైన డాక్టర్ నేలటూరి వేంకటరమణయ్య, తొంబయి ఏళ్ల సమీపిస్తున్న వేంకటరమణయ్యగారు రెండుతరాలుగా చరిత్ర, పరిశోధనలో తల మునకలై వున్న వారు ఇప్పటికీ నిరంతరం పరిశోధన వ్యాసంగ వ్యసనం వదులనివారు విజయనగర చరిత్ర తెలుగు చోళుల చరిత్ర,ఆంధ్ర దేశపు ప్రతిజిల్లాల చరిత్ర ఇంతెందుకు చరిత్ర చరిత్రే ఆయన జీవితంలో పెనవేసుకొన్నాయి. కన్నడ మహాకవి పంపడు తెలుగు గడ్డను దాటిపోలేదని, నిరూపించే శాశ్వతమైన శాసనం, పంపని తమ్ముడైన జినవల్లభుని దిగుర్తించి చరిత్ర, సాహిత్య రంగంలో నూతనాధ్యాయం సృష్టించిన మహోర్తి వేంకటరమణయ్య గారికి దగింది నా దృష్టిలో అదొకటిచాలు వెంకటరమణయ్యగారి జీవితం ధన్యం కావడానికి చరిత్ర రంగంలో దీపస్తంభంవంటి వేంకటరమణయ్యగారిని డి లిట్ గౌరవ బిరుదంతో సన్మానించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభినందిస్తున్నాను

ఉపశ్రుతి

"ఏమిటండీ! మీ రాష్ట్రంలోని రోడ్లు ఇట్లా ఉన్నాయేమిటి?" అన్నారు అఖిలభారత రోడ్డు కాంగ్రెస్‌కు వచ్చిన ఒక మైసూరు ప్రతినిధి నేను జవాబు చెప్పేలోగానే ఆంధ్రసోదరుడొకడు "మరెట్లా ఉంటాయి ! అశోకుడు కళింగపై దాడి చేయడానికి వేసిన బాటలు మరి ఇంకెట్లా ఉంటాయి?" అని ఎదురు ప్రశ్న వేశాడు. ●

లాజా వార్తలకు తప్పక చదవండి !
హైదరాబాద్ — సికింద్రాబాద్ —
మద్రాసు మహానగరాలుసహా మూరు
మూలలలో సైతం విస్తృతంగా
విక్రయించబడే పత్రిక

ఆంధ్రపత్రిక

దిన పత్రిక
హైదరాబాద్—విజయవాడలనుంచి
ఒకేసారి వెలువడే పత్రిక
తప్పక చదవండి !
పి. బి. నెం. 1028,
హైదరాబాద్ - 29.



దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !



హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారాకూడా వైద్యం చేయబడును వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ రండి.

డా.దేవర, ఫోన్ 551,మార్వాడిగుడివద్ద, తెనాలి
బ్రాంచి 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17



నిరుద్యోగులకు, పారిశ్రామికులకు
వ్యాపార సంస్థలకు అత్యంతఅవసరం

అంబడిపూడి
స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్

పెట్టుబడిలేకుండా కొద్దిపెట్టుబడితో
ఉద్యోగంకంటె ఎక్కువగాడబ్బు సంపాదించ
గల 200 పరిశ్రమలు సబ్బు పెయింట్లు వార్నిష్
లవంటి ప్రజలకవసరమైన అనేక వస్తువులు
ఇంటిలోనే స్వయంగా తయారు చేసే విధానాలు
వీటికై కావలసినముడిసరుకులు యంత్రాలు,
దొరికే చోట్లు రహస్యాలు తెలిపే తెలివిటీలు
మొత్తం దేశంలోని సంస్థల చిరునామాలున్న
పుస్తకం.
12 రూపాయలు పంపితేరిజిష్టర్డు పోష్టులో పంపుతాం
V P పద్ధతి వేరు

జలజ ప్రచురణలు విజయవాడ-2

కథకాని కథ

యు.వీరన్న



‘‘అమగారు !’’ దీనంగా పలకరించింది లచ్చి

‘‘ఏమిటే, ఈరోజు అంట్లు తోమటానికి రాలేదు ?’’ పుటలను తిప్పుతూనే ప్రశ్నించింది లోకేశ్వర్‌గారి రెండోభార్య సుబ్బమ్మ

సుబ్బమ్మ చదువుకున్నది కాదు కాని, అలా ఉండాలనే ఆత్రుత అందుకే అలంకారం ఆమె హక్కు. హోదాగా ప్రవర్తించాలనే అభిలాష పదిమంది మధ్య తిరగాలనే కాంక్ష, పేరు తెచ్చుకోవాలనే ఆకాంక్ష

‘‘నా మామకు సుస్తి జాస్తి అయిందమ్మగారు అందుకే రాలే ’’

‘‘మరి, ఇప్పుడెందుకొచ్చావ్ ?’’

‘‘మందులు కొనాలి. డబ్బులు కావాలమగారు ’’

‘‘నా దగ్గర దాచిపెట్టావా ?’’

‘‘అదికాదు అమగారు, మీ కాడ ...’’

‘‘నా దగ్గర ఏమిలేదు వెళ్ళు, వెళ్ళు ..’’ చీదరించుకుంది

‘‘అలా అనకండమ్మగారు నా మామకు బాగైయాక మీ డబ్బు పూట్లో పెట్టి ఇస్తాను నా మాట నమ్మండమ్మగారు ఓ పాతిక ’’ బ్రతిమాలింది

‘‘పాతికలేవు, పరకాలేవు వెళ్ళు ..’’ కోపగించుకుంది సుబ్బమ్మ.

‘‘అమగారు ’’

‘‘నమస్కారమండి సుబ్బమ్మగారు ! ’’ తలుపు దగ్గర నుండి పిలుపు

సుబ్బమ్మతోపాటు లచ్చి తలుపులు వేపు చూచింది ఆరు మంది అందమైన ఆడవారు ఆనందంతో నవ్వుతూ పూలమాలతో కనిపించారు వారు ఎవరో అర్థం కాకపోయినా సుబ్బమ్మ పెదాలపై చిరునవ్వు చిందిస్తూ లేచి నిల్చొని ‘‘రండి. రండి ’’ అంటూ ఆహ్వానించింది.

వారు గబగబ వచ్చి, ఆ పూలమాలను సుబ్బమ్మ మెళ్లోవేసి చప్పట్లు కొట్టారు. సుబ్బమ్మ ఉబ్బి, తబ్బిబ్బులైంది వాళ్లందరిని సోఫాలో కూర్చోబెట్టి టిఫెన్‌కు ఆర్డర్ ఇచ్చింది

‘‘ఇదేమిటండీ?’’ పూలమాలను బల్లపై నుంచి తాను సోఫాలో కూర్చుంది

‘‘ఎందుకేమిటి మీరు మా దారిద్ర్య నివారణ సంఘానికి అధ్యక్షులు అంది ఒకావిడ

‘‘అంటే ’’ అర్థంకాక ప్రశ్నించింది సుబ్బమ్మ

‘‘బీదవారికి ఉచితంగా సౌకర్యాలు కలిగించటం’’ వివరించింది మరో ఆవిడ

‘‘చాలా మంచిపని ’’

‘‘అందుకు విరాళంగా మీరు కొంత ఇస్తే బాగుంటుంది ’’ రాగం తీసింది ఓ శ్రీమతి

‘‘ముందు మీరిస్తే, మరొకరు యివ్వటానికి ఆస్కార ముంటుంది’’ కారణం చెప్పింది మరో ఆవిడ

‘‘ఓ అలాగే ’’ అంటూ లోపలికి వెళ్లి వేయి రూపాయలు తెచ్చి వాళ్లకిచ్చింది. ‘‘ఇప్పటికి ఈ వేయి తీసుకోండి మళ్ళీ ఇస్తాను’’ అంటూ సోఫాలో హుందాగా కూర్చుంది

వాళ్లందరు సంతోషంతో ‘‘అలాగే...’’ అన్నారు

అంతా చూస్తున్న లచ్చి ‘‘నేను పేద దాన్ని, నా మామకు సుస్తి మందులు కొనటానికి డబ్బు కావాలి మీరైనా డబ్బిచ్చి రచ్చించండి ’’ దీనంగా బ్రతిమాలింది

వాళ్ళు ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు

‘‘యే లచ్చి, ఏమిటాఏడుపు ? ... ఈ సంఘం బీదవారికి నీక్కాదు. వెళ్ళు, వెళ్ళు.. ’’ కోపంగా అంది సుబ్బమ్మ

‘‘నే. .’’

‘‘వెళ్తావా ? లేదా . ’’ గర్జించింది.

‘‘అమగారు ’’ ఏడ్చింది.

‘‘వెళ్ళు.. ’’

కన్నీళ్లతో వెనుతిరిగింది లచ్చి ఆపదలో ఆదుకుంటారని ఆశించింది. కాని, నిరాశ ఎదురైయింది

గేటుదాటి రోడ్డుపై నడక సాగించింది ‘ఇంత మనుసులు సందాలకు యేలకు, యేలు ఇస్తారు. అవసరానికి ఆదుకోరు పేరుకోసం

పాకులాట. మనసులేని మనుసులు. ఈ సంఘం బీదలకట! కట్నాల్లో ఉదుకుంటారట! తను పేదరాలిని కాదా? ఆరి సూప్పుల్లో పేదలు ఎలా ఉంటారో! ... సుబ్బమ్మ మేలను మరిసింది ఈవిడ బిడ్డలకు సుస్తీ సేస్తే రాత్రింపవళ్లు చాకిరి సేసింది నా బిడ్డను రచ్చించావు లచ్చి, నీ మేలు మరసిపోను అన్న ఆవిడ ఎపుడు నీకేం కావాలన్నా అడుగు ఇస్తా-అన్న ఆవిడ ... ఈయాల ...' ఆలోచించలేకపోయింది వేగంగా నడుస్తుంది

చెట్టుకింద కూర్చున్న రంగయ్య కనిపించాడు చీకటిలో మళ్లీ జ్యోతి వెలిగింది. చెప్పులుకుట్టే రంగయ్య తనకు బాగ తెలుసు చాలసార్లు అవసరానికి ఆదుకున్నాడు డబ్బు ఉంటే ఇవ్వకమానడు . . ఆశలో రంగయ్యను సమీపించింది

రంగయ్య వయసు, యాభై దాటింది ముడతలపడ్డ చర్మం, బట్టతల చినిగిన పంచె మాత్రం కట్టుకొని యున్నాడు అతనిచుట్టు, చెప్పుల జతలు-కొన్ని పాతవి, కొన్ని కొత్తవి ఉన్నాయి. రంగయ్య పాతచెప్పు కుట్టు చున్నాడు

"రంగయ్య తాత, రంగయ్య తాత !" ఆత్రుతగా పలకరించింది లచ్చి.

రంగయ్య తలెత్తి లచ్చిని చూచి "నీవా, లచ్చి... ఏంటి ఇలా వచ్చావ్?" ప్రశ్నించాడు

"మామకు సుస్తీ జాస్తి అయింది. నీ కాడ డబ్బులుంటే ఇవ్వు తాత..."

"ఏంటీ!... రాముడికి సుస్తా?... నాకు తెలవనే తెలవదు పొద్దునుండి బేరంలేదు ఈ అర్ధరూపాయి ఉంది ఇందా..." అంటూ పంచెన ముడివేసిన అర్ధరూపాయి లచ్చిచేతికిచ్చాడు

తిరిగిస్తే బాధపడతాడని తీసుకుంది చేసేదిలేక నిరాశలో వెనుతిరిగింది ఎక్కడికి వెళ్లాలో లచ్చికి తోచలేదు. అడుగులు తడబడ్డాయి.

రాజమ్మ... మళ్లీ ఆశ చిగురించింది 'అడిగితే ఇవ్వకపోదు ఆమెకి డబ్బు కావలసినంత ఉంది. యిలాసాలకు యేలకు, యేలు ఖర్చుచేసే రాజమ్మ ఓ పాతిక ఇవ్వకపోదు' సాటి స్త్రీని ఆదుకుంటారనే ఆశ. వేగంగా నడుస్తుంది

గేటు తెరుచుకొని లోపలికెళ్లింది. హాల్లో కెళ్లి... "అమగారు... అమగారు" అంటూ పిలిచింది.

" . ..."

"అమగారు.. అమగారు" మళీ పిలిచింది

"పైక రా..." ఓ కంఠం వినిపించింది ఎవరి కంఠమో సరిగా గుర్తించలేదు లచ్చి. ఆత్రుతతో పైకి నడిచింది. గదిలోకి అడుగిడింది తలుపులు మూసుకున్నాయి. భయంతో వెనుతిరిగింది. రంగనాథం తూలుతూ కనిపించాడు లచ్చి భయంతో కంపించిపోయింది

రంగనాథం రాజమ్మ, భర్త తండ్రి ఆస్తిని అనుభవిస్తున్న విలాస పురుషుడు. అతనికి లేని వ్యసనలు లేవు

లచ్చి భయంలో వెనక్కు అడుగువేస్తూ 'బాబుగారు నా మామకు సుస్తీసేసింది. మందులకు డబ్బు కావాలి ..'' అంది

"ఎంత కావాలంటే అంత ఇస్తాను .. నన్ను ఆనందపరుచు .." అంటూ అడుగ ముందుకు వేశాడు

"బాబుగారు ..." భయంలో వెనక్కు జరిగింది లచ్చి

"ఎవరు చూడరులే . రా' అంటూ మీదికి రాబోగాడు


లచ్చి అలాగే వెనక్కు జరిగింది కళ్లల్లో నీళ్లు నిండాయి చేతులెత్తి దండం పెట్టింది. రంగనాథం ఇవేమి గమనించే స్థితిలో లేడు లచ్చిని తన రెండు చేతులతోను బంధించాడు లచ్చి పెనుగులాడింది జాకెట్టు చిరిగింది ఆవేశంతో బలాన్నంత కూడగట్టుకొని రంగనాధాన్ని తోసింది అతను తూలుతూ కిందపడాడు అదే అదునుగా తలుపులు తెరుచుకొని బయటికి పరుగెత్తింది లచ్చి

రంగనాధం కిటికిలో నుండి చూస్తున్నాడు కొంగును వంటికి కప్పుకొని నడుస్తుంది

జీవితం!

నిరీక్షిస్తున్నా!
నిరీక్షిస్తున్నా!
ఎంతో ఓర్పులో
పరీక్షిస్తున్నా!
నా మనుగడ
మారిపోతుందని,
అలముకొన్న అశాంతి
పారిపోతుందని —
శిశిరం నిష్క్రమించి,
వసంతం ప్రవేశించి,
చిరునవ్వుల జల్లులు
కురిపిస్తుందని —
విషాదపు నీడలు
తొలగిస్తుందని —
నా నిరీక్షణ
ఫలిస్తుందో లేదో?
నా అన్వేషణ
గెలుస్తుందో లేదో?
అయినా నేను
నిరీక్షిస్తూనే ఉన్నా!!

— వి. వి. ఎస్. బి. కుటుంబరావు



లచ్చి. ఏమి ఆలోచించలేకపోయింధి మామను చేరుకోవాలి వేగంగా నడుస్తుంది

రంగయ్యకు ఏదో పేరం తగిలినటుంది. పనిలో ఉన్నాడు. సభ్యులను సాగనంపుతుంది సుబ్బమ్మ ... ఇవేమి గమనించలేదు లచ్చి మామను చేరుకోవాలి అంతే...

గూడెం సమీపించింది ... గుడిసెలోకి అడుగిడింది . మామ మంచం దగ్గరకు వెళ్లింది .."మామా !" దుఃఖంతో పూడక పోయిన కంఠంతో పలకరించింది.

"... ... .."

"మామా !.."

"... ... ..."

"మామా!..." కుప్పగా కూలిపోయింది లచ్చి. తన మామను చెరుకోవాలనే ఆత్రుతతో వచ్చింది .. చేరుకుంది......

"ఎలా ఉంది? " ప్యాడ్ టీపాయ్ మీద ఉంచి ప్రశ్నించింధి నీలమ్మ... ఇంతవరకు చదివి వినిపించిన కథ బాపతు రచయిత్రి.

"చాల బాగ వ్రాశారండి"– ఇంతవరకు

క థ కా ని క థ

ఆ కథ విన్న కమలమ్మ అంది.

"వాస్తవాన్ని ఎంత చక్కగా చెప్పారండి" వసంత కామెంట్.

"ఏంటే మి కథలే వినాలి..." లలితమ్మ పలుకులు.

"మరీ అంతగ పొగడేస్తున్నారు" చిన్నగా నవ్వింది రచయిత్రి.

"పొగడటం కాదండి, వాస్తవం" వివరించింది వసంత.

పనిమనిషి కాఫీలు తెచ్చి టీపాయ్‌పై నుంచింది. నీలమ్మ తలా ఒక కప్పు, అందించి తాను తీసుకుంది.

"అమగారు..." పలకరించింది పనిమనిషి

"ఏమిటే..." ఆమెవైపు చూసింది నీలమ్మ.

"మా చంటాడికి సుస్తి .. డాటర్ కాడి కెల్తానమ......"

"అయితే ఇప్పుడే వెళ్తావా?"

"అవునమగారు"

"ఇప్పుడెళ్తే ఎలాగే .. అందులోను ఈ వేళ గెస్ట్సు వస్తారాయె . పని అంత అయ్యాక వెళ్ళు,"

"అమగారు ... "

"ఊ- వెళు . ."కోపంగాఅంది నీలమ్మ.

పనిమనిషి ట్రే తీసుకొని వెళ్లిపోయింది. కమలమ్మ, వసంత, లలితమ్మ ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు

'రచయిత్రి ఈమేనా ?' ... కమలమ్మకు సందేహం.

'అందుకే కాబోలు వాస్తవానికి దగ్గరగా వ్రాయగలిగింది' వసంతకు అర్థం అయింది.

'చెప్పేవి శ్రీరంగనీతులు ... ' లలితమ్మ నిట్టూర్చింది

ముగ్గురూ ఎవరికివారు ఆలోచనలతో సతమతమౌతూ ఇళ్లు చేరుకున్నారు

ముగ్గురు పాఠకులను కోల్పోయిన నీలమ్మ ఈ కథతో మూడువందల మందికి అభిమాన రచయిత్రి అయింది.



నవభారత్ వారి నవలాప్రియదర్శిని

మొదటి సాహితీ బ్యాలెట్ పోటీ ఫలితాలు

పోలయిన ఓట్లలో బహుమతి గెల్చుకున్న

శ్రీ వి. రాజారామమోహనరావు

కొత్తచిగురు నవలకు 34 9% వెన్నెల మెట్లు 32 9%
లీలా మనోహరం 19 4% మరీచిక 12 4% ఓట్లు వచ్చాయి.

ఈ సాహితీ బాలెట్ పోటీలో పాల్గొన్న పాఠకులకు మా హృదయపూర్వక అభినందనలు

మొదటి పోటీలో ఓటుచేసి బహుమతులు పొందిన లక్కీ పాఠకులు

జె వి నారాయణ • నిట్టూరు, ఎ. ఆషారాణి : విజయవాడ, కె నిర్మల నంద్యాల, ఎం స్వరాజ్యలక్ష్మి సింగ్‌నగర్, ఎస్ గోవిందారెడ్డి ఎల్కలపల్లి, జి లక్ష్మీదేవి నంద్యాల, ఎస్. ప్రశాంతి శింగరాయకొండ, కె విజయ• తెనాలి, ఎస్. ప్రశాంతకుమార్ హైదరాబాద్ టి ప్రసూన రామన్నపాలెం.

బహుమతులు పొందిన సామాన్య పుస్తక విక్రేతలు

నవభారత్ న్యూస్ ఏజన్సీస్: గుంటూరు, సుదిత బుక్ సెంటర్: కాకినాడ

మేము నిర్వహించే మిగతా మూడు బ్యాలెట్ పోటీలను ప్రోత్సహించి పాఠకులు, రచయిత(తు)లు, పుస్తక విక్రేతలు బహుమతులు గెల్చుకొనండి

మీ గ్రంథాలయాలకు పుస్తకములను ఎన్నికచేసే సందర్భంలో మా నవభారత్ ప్రచురణలను మరవకండి

రెండవ సాహితీ బ్యాలెట్ పోటీలో మీరు ఎన్నిక చేయవలసిన 6 నవలలు

హాలాహలంలో అమృతం5–00, మృదుల5–00, మంచుపల్లకి 5–00, రేపటికొడుకు 6–00, పుత్రి 5–00, కాంతాకనకాలు5–00

కొత్తకాపురానికి వెళ్లే దంపతులకు మీరివ్వవలసిన బహుమతి 'సెక్స్‌సైన్స్' — *డా॥ సమరం — 7-50*

నవభారత్ బుక్ హౌస్ ఏలూరురోడ్డు విజయవాడ-2

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada 3. Editor. S. Radhakrishna.

సినిమా

(27వ పేజీ తరువాయి)

చలం, ప్రభ ప్రేమికుడు

చలం, ప్రభ ప్రేమించుకున్నారు క్రమ క్రమంగా వారి ప్రేమ ముదిరింది పక్వదశకు చేరుకుంది ప్రేమపాటలు పాడుకోవాలని కోవలం సముద్ర తీరానికి వెళ్లారు ఇద్దరూ

"వస్తావు హడావుడిగా
చూస్తావు అదేపనిగా
వస్తావు, చూస్తావు, ఊరించుతావు
నీతో బలేగొడవ" అంటూ ప్రభ పాడితే,

"నువ్వంటే అదో సరదా,
కలిగొస్తే ఇదే వరస
ముద్దొస్తువుంటావు, ముద్దివ్వనంటావు
నీతో బలేగొడవ" అంటూ చలం బదులు పలుకుతాడు

ఆరుద్ర వ్రాసిన పై ప్రేమగీతాన్ని సుశీల, బాలసుబ్రమణ్యం పాడారు ఈ ప్రేమగీతం జాగర్లమూడి జగదీష్‌గారు నిర్మిస్తున్న "అదృష్టవంతురాలు" చిత్రంలో చోటుచేసుకుంది జయవాణి ఆర్ట్స్ కంబైన్స్ పతాకంక్రింద వీరరాజుగారు సమర్పిస్తున్న ఈ చిత్రానికి చక్రవర్తి దర్శకుడు సత్యం సంగీతాన్ని, వీటూరి మాటలను సమకూరుస్తున్న ఈ చిత్రంలో షావుకారు జానకి, నాగభూషణం, సత్యనారాయణ, దేవదాస్, ఉదయచంద్రిక ముఖ్య తారాగణం

శీలానికి శిక్ష!

"ఓ సీత కథ" వంటి విలువయిన చిత్రాన్ని నిర్మించి, ప్రేక్షకులను, ప్రభుత్వాన్ని మెప్పించి, ఎన్నో అవార్డులను ఆర్జించిన శర్మ (సావరిన్ ఎంటర్‌ప్రైజస్ అధినేత) యీతూరి తలపెట్టిన చిత్రం కూడా అదే స్థాయిలో వుండగల కథాబలాన్ని బడసియున్నది


చిత్రం పేరు "శీలానికి శిక్ష." నీతిగా, నిజాయితీగా, పతియే ప్రత్యక్ష దైవంగా జీవితాన్ని గడిపే ఒక స్త్రీమూర్తి భర్త యొక్క అనవసర అపనిందకు గురి అయిన విచిత్ర పరిణామ రూపమే "శీలానికి శిక్ష" కథ.

మొదటి చిత్రం!

"ఊర్వశి"ది ఛాలెంజింగ్ రోల్ రామకృష్ణది రెబల్ రోల్ సత్యనారాయణది సింపతీ రోల్ రామకృష్ణతో శారద నటిస్తున్న మొదటి చిత్రం "శీలానికి శిక్ష" ఈ చిత్రానికి గొల్లపూడి రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, లక్ష్మణ్‌గోరే ఛాయను నిర్వహిస్తున్నారు వర్త వున్న డి ఎస్ ప్రకాశరావు దర్శకుడు నవయుగ పంపిణీదారులు ఇమ్మని శేషగిరిరావు సమర్పకుడు

— శ్రీనివాస్

లోకంపోకడ — ఊమెన్




జగపతి సిబ్బంది సంక్షేమార్థం నిర్మించబడిన చిత్రం
జగపతి స్టాఫ్ ఎంటర్ ప్రైజెస్
పిచ్చిమారాజు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకుడు
వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.,
నిర్మాతలు:
పి.ఎస్.రెడ్డి ఎస్.ఎస్.రామమూర్తి
సంగీతం: కె.వి.మహదేవన్ ఫొటోగ్రఫీ: ఎస్.వెంకటరత్నం WICA
మాటలు: సత్యానంద్ పాటలు: ఆచార్య ఆత్రేయ కళ: ఎస్.కృష్ణారావు
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
అన్నపూర్ణా పిక్చర్స్ అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
alpana
ANNAPURNA